RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDiA

## బోధనలో బెస్ట్... సాధనలో ఫస్ట్...

## అత్యుత్తమ ఫలితాలలో గీతాంజలి గ్రేటెస్ట్ !!



D.Bindhu Priya
HT.No.2531105627

# 590



**574**
P. Phaneendra
HT.No.2531105820



**570**
P. Ujwala
HT.No.2531105615



**566**
G. Veda Sri
HT.No.2531105967



**563**
N. Deepika
HT.No.2531105748



**557**
P.H.S. Manikanta
HT.No.2531105951



**556**
D.Namasahasra
HT.No.2531105696



**551**
Ch. Jyoshna
HT.No.2531105259



**550**
S. Joshith Sai Varma
HT.No.2531105547



**550**
Ch. Sowjanya
HT.No.2531105341

550 పైన మార్కులు సాధించినవారు : 10
500 పైన మార్కులు సాధించినవారు : 31

100% RESULTS

ఈ ఘన విజయానికి కారణమైన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు మా అభినందనలు
- మేనేజ్‌మెంట్

**2025-26**
అడ్మిషన్లు జరుగుచున్నవి

### సబ్జెక్టుల వారీగా అత్యధిక మార్కులు

| | | | | | |
|---|---|---|---|---|---|
| తెలుగు | 98 | ఇంగ్లీష్ | 100 | సైన్స్ | 98 |
| హిందీ | 98 | మ్యాథ్స్ | 100 | సోషల్ | 99 |

బస్ సౌకర్యం కలదు

కృషి ఎడ్యుకేషనల్ సొసైటి

# గీతాంజలి స్కూల్

శ్రీనివాస నగర్, ఖమ్మం. ✆ : 89775 11011.

## మే డే సందర్భంగా స్థానిక టీఎస్ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం నందు ఘనంగా మే డే వేడుకలు



రాథోడ్ ,(నేటి శుభోదయ): మధిర , మే 01 :- మే డే సందర్భంగా స్థానిక టీఎస్ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం నంద మే డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యక్షులు ఎస్కె ఇబ్రహీం ఉపాధ్యాయ ఉద్యమ పథకాన్ని ఆవిష్కరించారు. మండల అధ్యక్షులు బండారు నాగరాజు అధ్యక్షత జరిగిన సమావేశంలో మధిర ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఏ వినోద రావు మధిర మండల ప్రధాన కార్యదర్శి ఈ వీరయ్య టిఎపిఆర్పిఏ నాయకులు జిల్లా కార్యదర్శి మీరా ఖాన్ మాట్లాడుతూ ఆధునిక యుగంలో కూడా శ్రమ దోపిడీ జరుగుతుందని ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ దోపిడీ రూపం మారింది మినహా కార్మికులు సాధించవలసిన సమస్యలు చాలా ఉన్నాయి. వాటి కోసం నిరంతరం శ్రామికుల ఐకమత్యంగా పోరాడవలసిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. 8 గంటల పని దినం కోసం గతంలో శ్రామికులు పోరాడిన దానికి చిహ్నంగానే మనం ఈనాడు లిమే డే జరుపుకుంటున్నాము. ఇప్పటికీ కూడా అనేక రంగాలలో శ్రమ దోచుకుంటున్నారని బహుళ జాతీయ కంపెనీలు అనేక రకాలుగా కార్మికులను దోచుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లిఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మధిర మండల కోశాధికారి బి. చెన్నయ్య, , ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ మల్ల రాజు, మండల కార్యదర్శిలు ఊట్ల కొండలరావు ధని శెట్టి భాస్కరరావు లాల్ అహ్మద్, కూరపాటి రమేష్ ,సంగు కృష్ణాంజనేయులు, లంక నాగేశ్వరరావు, మహమ్మద్ రఫీ, బొబ్బిళ్ళ పాటి. రమేష్ బాబు, దారిశెట్టి మహేంద్ర కుమార్. జేర్పుల లక్ష్మణ్, ఇర్రి సుధాకర్, పటాన్ బాజీ ఖాన్, తదితర ఉపాధ్యాయులు మేడే ఉత్సవాలలో పాల్గొన్నారు.





## గా పోరాడి హక్కులను సాధించుకుందాం సిపిఐ నేతల పిలుపు

### శంషాబాద్ లేబర్ అడ్డాలో ఘనంగా మేడే వేడుకలు.



శంషాబాద్ ప్రతినిధి.మే1(నేటి శుభోదయ) ప్రపంచ కార్మిక దినోత్సవం(మే )డేను పురస్కరించుకొని శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో గల లేబర్ అడ్డాపై జెండాను ఎగురవేసి మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలకు జిల్లా ప్రధాన కార్యదర్శి రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యుడు రాచమల్ల యాదగిరి మరియు పార్టీ మండల కార్యదర్శి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు నర్రగిరి,ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు భవన నిర్మాణ కార్మిక సంగం రాష్ట్ర కమిటీ సభ్యుడు అన్నెపు ప్రభు,మండల అధ్యక్షుడు మండల కార్యదర్శి రాజు నరేష్ తదితరులు ముఖ్యతలుగా పాల్గొని మేడికే మేడే సంబరాల్లో పాల్గొన్నారు. సందర్భంగా కార్మికుల్లో కర్షకులకు మేడే శుభాకాంక్షలు తెలియపరిచారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర వైఫల్యాల వల్ల కార్మిక చట్టాలను అమలు చేసుకోలేకపోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారు తప్ప వారి హక్కులను అమలు చేయడం లేదన్నారు. దేనికి తోడు కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం హయాంలో ప్రధాని మోదీ కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు చట్టాలను అమలులోకి తెచ్చారని ఈ చట్టాలు కార్మికులకు వ్యతిరేకంగా ఉన్నాయని వారు మనిపడ్డారు. రోజుకు 12 గంటల పని దినాలు చేస్తున్న కార్మికులను ఆదుకోవాల్సింది పోయి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి జీవితాలతో ఆడుకుంటున్నారని పలువురు నేతలు మండిపడ్డారు. పోరాడితే పోయేదేమీ లేదని బానిస బానిస సంకెళ్లు తప్ప అన్న నిదానంతో ముక్తకంఠంతో కార్మికులంతా నిన్నదించారు. కార్మికులకు ఎలాంటి కష్టాలు వచ్చినా యాజమాన్యంతో పోరాడి న్యాయం జరిగేలా భవన నిర్మాణ కార్మిక సంఘం అలాగే సిపిఐ పార్టీ అండగా ఉంటుందని కార్మికులకు భరోసా కల్పించారు. మేడే సందర్భంగా కార్మికులంతా ఒకరికొకరు మీడియా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం ఏర్పాటుచేసిన భోజన పంక్తిలో అందరూ కలసి భోజనాలు చేసి మేడే ఉత్సవాలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి వర్ధిల్లాలి అంటూ కార్మికులంతా మేడే సందర్భంగా నినాదాలు చేశారు. సందర్భంగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగినది.



## ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో 139 వ మేడే కార్యక్రమం ఘనంగా నిర్వహించడం



(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో 139 వ మేడే కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. మైలార్ దేవుపల్లి చౌరస్తాలో రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం కార్మికుల నిర్దేశించి మాట్లాడడం జరిగింది. మున్సిపల్ కార్యాలయం దగ్గర శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ చందు జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. రాజేంద్రనగర్ చౌరస్తాలో ఏఐటియుసి మండల ప్రధాన కార్యదర్శి టి, ఆనంద్ జండా ఆవిష్కరించడం జరిగింది. బుద్వేల్ పార్టీ కార్యాలయం దగ్గర రాష్ట్ర నాయకులు కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం కార్మికులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. చింతల్ మెట్ లేబర్ అడ్డా దగ్గర రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ నెల మే 20వ తేది రోజున జరగబోయే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని అని రంగలో పనిచేసే కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. మే డే స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల నాయకులు ఎండి కాజాబాయ్, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఎంఏ రియాజ్, ఆఫీస్ సెక్రటరీ సత్యం, శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్స్ ప్రకాష్, జాషువ, శంకర్, సురేష్, రాజు,మహేందర్, సంగీత, జేగన్, పెంటయ్య, సంతోష, లక్ష్మి, శ్యామలమ్మ, మరియు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో కారు దగ్ధం

### ప్రయాణికులు సురక్షితం




రాజేంద్రనగర్ ప్రతినిధి.మే1(నేటి శుభోదయ): రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ , ఆరంగర్ చౌరస్తా వద్ద పీవీ నరసింహారావు ఎక్స్ప్రెస్ వే పిల్లర్ నెంబర్ 312 సమీపంలో బుధవారం జామున నడుస్తున్న రెనాల్ట్ ట్రైబర్ కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కారులో ఉన్న పాయల్ అనే మహిళ, మరో వ్యక్తి, ఆమె ఇద్దరు పిల్లలు మరియు ఒక పెంపుడు కుక్క అప్రమత్తంగా వ్యవహరించి వెంటనే కారు దిగడంతో పెను ప్రమాదం తప్పింది. మంటలు వేగంగా వ్యాపించడంతో కారు పూర్తిగా కాలిపోయింది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. అయితే అప్పటికే కారు పూర్తిగా దగ్ధమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ కారు చార్మినార్ నుండి శంషాబాద్ వైపు వెళ్తోంది. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు.



# కార్మికుల హక్కుల పోరాటానికి 163 వసంతాలు

రాజేంద్రనగర్ ప్రతినిధి. మే1(నేటి శుభోదయ): కార్మికుల హక్కులకై ప్రపంచదేశాలలో మనమే ముందువరసలో వున్నామంటే అది గొప్ప విషయమే. కార్మికుల కోసం తపన పడే దేశంలో మనం వున్నాం. లికార్మికులు అనందంగా వున్నప్పుడే దేశం సైతం అభివృద్ధి లో దూసుకుపోతుందనే ట్యాగ్ లైన్ మన దేశం సొంతం. అందుకే ఈ కార్మికుల హక్కులకై చికాగో ఉద్యమానికి ముందే మన దేశంలో ఉద్యమించారు. అయితే అది కార్యరూపం దాల్చలేదంతే. అయితేనేమి ఉద్యమ లక్షణాలు పోరాటపటిమ భారతదేశంలో 1862లోనే బహిర్గతం అయ్యింది. కార్మికుల మదిలో అప్పుడే హక్కులకై





పోరాడాలనే అంకురార్పణ చోటుచేసుకుంది. నాడు 1862 లో కలకత్తాలో కార్మికులు నిర్ణీత పనిగంటల కోసం హౌరా రైల్వేస్టేషన్ లో సమ్మె చేశారు. అప్పటివరకు ఆ రైల్వే కార్మికులు 10 గంటలు పని చేసేవారు. అప్పుడే బెంగాల్ పత్రికలలో పాలకవర్గానికి చెందిన వారు ఎన్ని గంటలు పని చేస్తారో మేము అన్ని గంటలే పని చేస్తామని డిమాండ్ చేశారు. అయితే అది విస్తృత స్థాయిలో ప్రజా పోరుగా మారలేదంతే. దానికి అనేక కారణాలు.... అప్పటి ఆంగ్లేయుల పాలన కారణంగా ఆ సంఘటన ఉద్యమ స్వరూపం అందుకోలేక పోయింది. కార్మికుల హక్కుల కోసం పోరాడే ఆలోచన బహిర్గతం అయ్యింది ముందు మన దేశంలోనే కావటం మనకు గర్వకారణమె. అందుకే చికాగో ఉద్యమం 1886లో వచ్చినా కార్మికుల హక్కుల ఆలోచనకు అంకురార్పణ 1862లోనే జరిగింది. అందుకే హక్కుల పోరాటానికి 163. సంవత్సరాలు అని చెప్పుకున్నాం. కాని చికాగో ఉద్యమం 1886లో ఉవ్వెత్తున ఎగిసి కొంతమంది రక్త తర్పణం తో ప్రపంచంలోని కార్మిక వర్గానికి వెలుగును అందించిందనడంలో సందేహం లేదు. యాంత్రికయుగం రాకముందు మనిషి గంటలకొద్దీ పనిచేసేవాడు. అదొక బానిస బతుకు. మనిషి తన విజ్ఞాన పరిశోధనల మూలంగా యంత్రాలను సృష్టించుకున్నాడు. యాంత్రిక యుగంలో క్యాపిటలిజం ఏవిధంగా పెరిగిందో అదే స్థాయిలో సామాజిక స్పృహ, చైతన్యం కూడా పెరిగాయి. అందువల్లనే పనిగంటల పోరాటం వచ్చింది. 1923లో మొదటిసారి భారతదేశంలో 'మే డే'ను పాటించడం జరిగింది. 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడటం మూలంగా అప్పటినుంచే కార్మికవర్గంలో చైతన్యం పెరగడం మొదలైంది. అప్పటినుండి 'మే డే'ను పాటించడం జరుగుతుంది. అయితే మళ్ళీ 1985 తర్వాత చోటుచేసుకున్న ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ పరిణామాల వల్ల అసంఘటిత కార్మికవర్గాల కార్మిక చట్టాలు అమలుకు నోచుకోలేకపోయాయి. ఈనాడు మార్కెట్ శక్తులు ఎక్కడ శ్రమను దోచుకునే అవకాశం వుంటే అక్కడ కంపెనీలు పెడుతున్నారు. అమెరికాలో వున్న కంపెనీలు అక్కడ ప్రజాచైతన్యం అధికం కావటంతో కార్మిక చట్టాలు అమలుకు నోచుకోని ఇండియాలో కంపెనీలు పెడుతూ 10, 12 గంటలు పనిచేయిస్తున్నారు. నాడు నిరక్ష్యరాస్యత కారణంగా కార్మిక దోపిడి జరిగితే నేడు విద్యావంతులైన యువత శ్రమ దోపిడీకి బలవుతున్నది. పెట్టుబడిదారీ వ్యవస్థ వున్నంతవరకుశ్రమదోపిడీ, ఎక్కువ పనిచేయించుకోవడం సర్వసాధారణం. కార్మిక చట్టాలను ఐ.టి. రంగంలో కూడా అమలుకై పోరాటం ఈనాడు అత్యంత అవసరం. కార్మిక చట్టాలు అమలు చేయబోమని పాలకవర్గాలు



బహుళజాతి కంపెనీలకు హామీలిస్తూ దేశంలోకి స్వాగతిస్తున్నాయి. అసంఘటి తరంగంలో అయితే సరేసరి. ఇటీవల ప్రభుత్వం కాంట్రాక్టు, పార్ట్ టైం ఉద్యోగుల పేరుతో ప్రవేశపెట్టిన ఔట్ సోర్సింగ్ లోను కార్మిక చట్టాల నియమాలు అమలులో లేవు. ప్రపంచీకరణ వలన వంద సంవత్సరాల క్రితం సాధించిన కనీస డిమాండ్లు కూడా ఈనాడు అమలుకు నోచుకోవడంలేదు. పాలకులు ప్రతి సంవత్సరం మేడే ను గొప్పగా నిర్వహించుకోవటం కాదు, ప్రపంచీకరణ పేరుతో శ్రమ దోపిడికి గురవుతున్నవిధానాన్ని అరికట్టాలి. అప్పుడే మేడే కు అర్థం పరమార్థం.

# అనుమతులు లేకుండా నిర్మించిన హెూటల్ పై అధికారుల చర్యలు

## పోలీసుల బందోబస్తు నడుమ హెూటల్ కూల్చివేత పనులు.



శంషాబాద్ ప్రతినిధి.మార్చ్1(నేటి శుభోదయ): శంషాబాద్ మున్సిపాలిటీ రూపాంతరం చెందినాటి నుంచి అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది. కొన్ని అధికారిక నిర్మాణాలు జరిగితే మరికొన్ని అనధికారిక నిర్మాణాలు ఏడతెరిపి లేకుండా నిర్మాణాలు కొనసాగుతూనే ఉన్నాయి. నిన్న మొన్నటివరకు అక్రమ నిర్మాణాలపై కేవలం నోటీసులు తోనే సరిపెట్టిన మార్నింగ్ అధికారులు తాజాగా గురువారం ఓ భారీ హెూటల్ నిర్మాణాన్ని కూల్చివేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఆంటీ అనుమతులు లేకుండా అనుమతులు తీసుకోవాలని అధికారులు పలుమార్లు హెచ్చరించిన నిర్వాహకులు ప్రతిరోజు హెూటల్ నిర్మాణం పనులను కొనసాగిస్తూనే ఉన్నారు. ప్రస్తుతం ప్రజాప్రతినిధుల పాలనకు తెర పడడంతో ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. మున్సిపల్ కమిషనర్ తో పాటు ప్రత్యేక అధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో పకడ్బందీ చర్యలకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. బెంగళూరు జాతీయ రహదారిని అను కొని సుమారు 700 గజాలలో ఓ వ్యాపారి 44నాలుగోవ రహదారిని అనుకోని దర్జాగా మున్సిపాలిటీ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా సుమారు 6 అంతస్తుల హెూటల్ నిర్మాణాన్ని పూర్తి చేశాడు. ప్రస్తుతం హెూటల్ పూర్తవడానికి అవసరమైన పనులను నిర్వహిస్తున్నాడు. దీనికి తోడు హెూటల్ ఎంత భాగంలో గల 800 గజాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా ఆరంతస్తుల భవనాన్ని నిర్మించాడు. ఈ విషయం టౌన్ ప్లానింగ్ కమిషనర్ ప్రత్యేక అధికారుల దృష్టికి ప్రజలు తీసుకెళ్లినప్పటికీ హెూటల్ నిర్వాహకునికి టౌన్ ప్లానింగ్ అధికారులు పలుమార్లు నోటీసులు జారీ చేసిన బేకతాలు చేస్తూ హెూటల్ నిర్మాణాన్ని నిలిపివేయకుండా కొనసాగిస్తూ వస్తున్నాడు. హెూటల్ రాంబో పేరుతో నిర్మాణం జరుగుతున్న ఈ భవనానికి ఎలాంటి అనుమతులు లేవని అధికారులు పేర్కొంటున్నారు. అందుకుగాను గురువారం టౌన్ ప్లానింగ్ మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక అధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో ముఖ్యంగా పోలీసుల ప్రొటెక్షన్ నడుమ హెూటల్ రాంబో హెూటల్ వెంట గల 6 అంతస్తులు భవనాన్ని నిర్మాణం చేపట్టారు ఈ భవనానికి పలుమార్లు నోటీసులు ఇచ్చిన ఈ భవనం మైనారిటీ ఎమ్మెల్యే అండదండలతో ఉండడంతో కూల్చివేతలకు టౌన్ ప్లానింగ్ అధికారులు వెనుకన్య వేశారు. జల నుంచి ఒత్తిడి రావడంతో కూల్చివేతలను చేపట్టారు. లక్షలు వెచ్చించిన బిల్డింగును కూల్చవద్దని యజమా ని అధికారుల కాళ్ళ వేల పట్టుకున్న అధికారులు కనికరించలేదు. హెూటల్ రాంబో నిర్మించిన యజమాని స్థానికుడైన అయనదని సమాచారం అందింది. కొంతమంది పార్టీ నేతల అండదండలతో అనుమతులు లేకుండా టోటల్ నిర్మాణాన్ని కొనసాగించినట్లు సమాచారం. జెసిబి లతో భవనాన్ని కూల్చడం అసాధ్యం కావడంతో కంప్రెసర్ల ద్వారా కూలుస్తున్న హెూటల్ భవనం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ కమిషనర్ ఇతర అధికారులు అనుమతులు లేకుండా హెూటల్ భవనాన్ని నిర్మిస్తే ఉపేక్షించే ప్రసక్తి లేదంటూ పలుమార్లు నోటీసులు ఇచ్చినప్పటికీ హెూటల్ యజమాని తన నిర్మాణాలను మాత్రం ఆపకుండా కొనసాగిస్తూనే ఉన్నారు. దీంతో యాక్షన్ ప్లాన్ లోకి దిగిన మున్సిపల్ అధికారులు జెసిబిల సహాయంతో భవనాన్ని కూల్చడం అసాధ్యమని భావించి రెండు కంప్రెషర్లను వినియోగించి భవనాన్ని కూల్చివేతల చేపట్టారు. భవనాన్ని కూల్చే సమయంలో రోడ్డుకు ఆనుకొని ఉన్న హెూటల్ రాంబో కూల్చివేతలకు రోడ్డుపై ప్రయాణించే వాహనదారులకు ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన ఏర్పాట్లు చేపట్టిన అనంతరం కూల్చివేతలు అధికారులు ప్రారంభించారు. సంఘటన స్థలంలో టౌన్ ప్లానింగ్ ఏసిపి సెక్షన్ ఆఫీసర్ కమిషనర్ ప్రత్యేక అధికారి పోలీస్ బలగాల నడుమ సంఘటన స్థలంలో ఉన్నప్పటికీ కేవలం మొదటి అంతస్తులో కంప్రెసర్ల సహాయంతో స్లాప్ ను కూల్చివేశారు . మిగతా ఆర్లు ఫోర్ లతోపాటు టెంట్ హౌస్ సైతం నిర్మించిన వ్యాపారి హెూటల్ నిర్మాణం కూల్చివేతలు జరుగుతుండగా పత్తా లేకుండా పోయారు. అధికారులపై పైనుంచి వత్తురులు రావడంతో శంషాబాద్ మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి శ్రీధర్ లు ఫోన్లో అందుబాటులోకి రాలేదు. ఈ సందర్భంగా శంషాబాద్ ఆర్జేఏ పోలీస్ ఎస్ఐలు సిబ్బంది సమక్షంలో బిల్డింగ్ లాప్ ల కూల్చివేతను అధికారులు ప్రారంభించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన హెూటల్ బిల్డింగును పూర్తిగా కూల్చి వేస్తారా లేదా పైనుంచి ఒత్తిళ్లతో మున్సిపల్ అధికారులు అలాగే పోలీసులు వదిలివేస్తారా అనేది ప్రశ్నార్థకంగా మారింది. రాంబో హెూటల్ కూల్చివేతతో శంషాబాద్ మున్సిపాలిటీలో ట్రిబుల్ వన్ జీవో ప్రకారం మిగతా బిల్డింగ్లను కూల్చివేస్తారా లేక మామూళ్ల మత్తులో అధికారులు జోగుతారా అనేది ప్రశ్నార్థకంగా మారింది. నిజాయితీగల ఆఫీసర్లు ఎవరైనా ఉన్నారంటే శంషాబాద్ లో నిబంధన విరుద్ధంగా జరిగిన ప్రతి ఇంటిని భవనాన్ని కూల్చివేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం కూల్చివేతలు చేపట్టిన హెూటల్ భవనాన్ని అర్ధాంతరంగా అధికారులు పోలీసులు కుమ్మకై నిలిపివేస్తారా లేక బిల్డింగ్ మొత్తాన్ని కూల్చివేస్తారా అన్నది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. పవన్ నిర్మాణ సమయంలో టౌన్ ప్లానింగ్ అలాగే కమిషనర్ ఇతర అధికారులు పెద్ద ఎత్తున మామూలు తీసుకున్నట్లు తెలుస్తుంది. అధికారులకు చిత్తశుద్ధి ఏమాత్రం ఉన్న శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 11 జీవో కు విరుద్ధంగా ఎక్కడ అక్రమ నిర్మాణాలు జరిగిన వాటన్నిటిని కూల్చివేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.







# తై బజార్ కథ మణికొండలో ముగిసిన ముచ్చట

మణికొండ ప్రతినిధి. (నేటి శుభోదయ): 2014 వీధి వ్యాపారుల చట్టంతో తై బజార్ పేరిట అక్రమార్జనకు చెక్. వీధి వ్యాపారుల పేరిట రోడ్లపై డబ్బాలు పెట్టి అద్దెకు ఇవ్వడం నేరం. అక్రమంగా డబ్బాలకు అనుమతి ఇచ్చి వారి దగ్గర డబ్బులు వసూలు చేయడం అంతకన్నా పెద్ద నేరం. వీధి వ్యాపారుల చట్టంతో వీధి వ్యాపారులకు ఊరట - బలవంతపు వసూళ్లకు బంద్. ఏప్రిల్ 3 రోజున మణికొండ మున్సిపల్ కమిషనర్ తై బజార్ కి టెండర్ జారీ చేయడాన్ని పేపర్ ప్రకటన గావించిన వెను వెంటనే 4 ఏప్రియల్ రోజున తై బజార్ కి ముగింపు పలికి వీధి వ్యాపారుల చట్టం అమలు చేయాలని ది సిటిజన్స్ కౌన్సిల్ సంస్థ మణికొండ మున్సిపల్ కమిషనర్ ను, సి.డి.ఎం.ఏ మరియు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ని కలిసి వినతి పత్రాలు సమర్పించడం జరిగింది. అట్టి వినతి పత్రాన్ని తుంగలో త్రొక్కి పట్టించు కోనందున మున్సిపల్ కమిషనర్, సి.డి.ఎం.ఏ మరియు జిల్లా కలెక్టర్ లకి అడ్వకేట్ ద్వారా నోటీసులు జారీ చేయడం అట్టి లీగల్ నోటీస్ లకి కూడా స్పందించని కారణంగా ది సిటిజన్స్ కౌన్సిల్ తరపున గౌరవ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయడం జరిగింది. 2014 లో కేంద్ర ప్రభుత్వం వీధి వ్యాపారులకు చట్ట బద్ధత మరియు భద్రత కల్పించాలన్న సదుద్దేశంతో పార్లమెంట్లో చట్టం చేసి అన్ని రాష్ట్రాలకు చట్టాన్ని అమలు చేయాలని సూచించిన నేపథ్యంలో అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2016 లో వీధి వ్యాపారులకు చట్ట బద్ధత స్కీమ్ ను విడుదల చేసి దాన్ని అమలు చేయాలని తగు సూచనలు చేస్తూ 2020 లో జీవో కూడా జారీ చేయడం జరిగింది. చట్టాన్ని అమలు పరచాల్సిన అధికారులు, అనధికారులతో కుమ్మక్కై చట్టానికి తూట్లు పొడిచి చట్టబద్ధత లేని తాయి బజార్ పేరిట ఇష్టం వచ్చిన రీతిలో జవాబు దారీ తనం లేకుండా గత కొన్ని సంవత్సరాలుగా అక్రమ వసూళ్లకు పాల్పడ్డారు. గౌరవ హైకోర్టులో దాకలు చేసిన రిట్ పిటిషన్ కి రాష్ట్ర ప్రభుత్వ మునిసిపల్ శాఖ అధికారుల తరపున కౌంటర్ దాఖలు చేయాల్సి ఉండగా కావాలని సమయ పాలన గావిస్తూ మూడు వారాలుగా నాన్చుతూ గౌరవ హైకోర్టు వారికి జవాబు చెప్పవలసిన అవసరాన్ని అనుసరించి గత్యంతరం లేని పరిస్థితిలో వీధి వ్యాపార చట్టాన్ని అమలు చేయాలని మార్గదర్శకాలను సూచిస్తూ 26 ఏప్రియల్ రోజున సర్క్యులర్ జారీ చేయడం జరిగింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెను వెంటనే వీధి వ్యాపారుల చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని ది సిటిజన్స్ కౌన్సిల్ కోరుతున్నది. అంతేకాదు రానున్న రోజులలో కేంద్ర ప్రభుత్వ చట్టాన్ని అమలు చేయకుండా తై బజార్ పేరిట అక్రమార్జన పాల్పడినందుకు సి.బి.ఐ ని కూడా విచారించమని కోరడ మవుతుందనీ ది సిటిజన్స్ కౌన్సిల్ కమిటీ సభ్యులు సీతారాం ధూళిపాళ, అందె లక్ష్మణ్ రావు, షేక్ ఆరీఫ్ మొహమ్మద్, ఉపేందర్నాథ్ రెడ్డి, దిలీప్ కక్కడ్, రామసుబ్బా రెడ్డి, సాగర్, బొడ్డు శ్రీధర్ లు తెలియ జేసినారు.

# గుడ్ మార్నింగ్ మణికొండలో సమస్యలు బోలేదు

మంణికొండ ప్రతినిధి.మే1(నేటి శుభోదయ) మార్నింగ్ మణికొండ పేరిట భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ మునిసిపాలిటీ నాయకులు పుప్పాలగూడ లోని తిరుమల హిల్స్ పరిసర ప్రాంతం ప్రజలను కలుసుకొని స్థానిక సమస్యల సేకరణలో భాగంగా: రోడ్డు నంబర్ 14 పందెం వాగు వరకూ విస్తరించి ఉండగా బఫర్ జోన్ రహదారి స్థలాన్ని రాజకీయ పరపతితో రిజిస్టర్ చేయించుకొని అడ్డుగా గోడ కట్టడం వలన, ఆ ప్రక్కనే మట్టి దిబ్బల మూలంగా వర్షాకాలంలో పై నుండి వచ్చే వరద నీరు సాఫీగా వాగులోకి వెళ్ళడానికి అవకాశం లేనందువలన అట్టి వరద నీటికి కొన్ని అపార్ట్మెంట్లు ముంపుకు గురవుతున్నావని వాపోయారు. రహదారికి అడ్డుగా కట్టిన స్థలంలో 4 ఇంచిల నీటి సరఫరా పైప్ లైన్ ఉందన్న విషయం కూడా వెల్లడించారు.మంచినీటి సరఫరా సరిగా లేకపోవడంతో, బోరింగులలో నీటిమట్టం లేనందువలన ప్రైవేట్ ట్యాంకర్లపై ఆధార పడుతున్నామని ఇదే సాకుగా వారు నిలువు దోపిడీ చేస్తున్నారని అల్లాడి పోతున్నారు. రోడ్డు నంబర్ 14 చివరలో విద్యుత్




సరఫరా సరిగా లేదని పై పెచ్చు వీధి దీపాలు వెలగడం లేవని చిమ్మ చీకటిలో బయటకు రావడానికి స్థానికులు జంకుతున్నారని తెలిపినారు. సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనులు సక్రమముగా సరి చేయాలని బి.ఆర్.ఎస్ నాయకులు కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, ఉపేంద్రనాథ్ రెడ్డి, బుద్ధోలు బాబు, బండమీది మల్లేష్, రాజేంద్ర ప్రసాద్, భాను చందర్, సుమనళిని, యాలాల కిరణ్ డిమాండ్ చేస్తున్నారు.



RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDIA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 27, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -10, శుక్రవారం - 02 - మే - 2025 , వెల రూ.5/-

## హొటల్లో అగ్ని ప్రమాదం.. బిడ్డను కిందకు విసిరేసిన తల్లి




రాజస్థాన్ అజ్మీర్‌లోని నాజ్ హొటల్‌లో భారీ అగ్నిప్రమాదం

ఘటనలో నలుగురు మృతి, పలువురికి గాయాలు

మూడో అంతస్తు నుంచి బిడ్డను కిందకు విసిరి కాపాడిన తల్లి

కిందకు దూకే క్రమంలో తల్లి చిక్కుకుపోయిన వైనం

## జీఎస్టీ వసూళ్లలో సరికొత్త రికార్డు..
## ఏప్రిల్‌లో రూ.2.37 లక్షల కోట్ల వసూళ్లు




**గతేడాది ఏప్రిల్‌తో పోలిస్తే 12.6 శాతం వృద్ధి నమోదు**

**దేశీయ లావాదేవీల ద్వారా రూ. 1.9 లక్షల కోట్లు వసూలు**

**దిగుమతుల ద్వారా రూ. 46,913 కోట్ల ఆదాయం**

**జీఎస్టీ అమల్లోకి వచ్చాక ఇదే అత్యధిక నెలవారీ వసూలు**

న్యూఢిల్లీ : దేశంలో జీఎస్టీ వసూళ్లు సరికొత్త రికార్డును నెలకొల్పాయి. 2025 ఏప్రిల్ నెలకు గాను రికార్డు స్థాయిలో రూ. 2.37 లక్షల

4లో

## పాక్ హ్యాకర్ల పంజా
## : నకిలీ పీడీఎఫ్‌లతో భారతీయులే టార్గెట్!




భారత ఇంటర్నెట్ వినియోగదారులపై పాకిస్థాన్ నుంచి సైబర్ దాడులు ఉధృతం

అధికారిక పత్రాల్లా నకిలీ పీడీఎఫ్ ఫైల్స్ పంపి హ్యాకింగ్‌కు యత్నం

భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలే దాడుల పెరుగుదలకు కారణమని నిపుణుల అంచనా

కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, మొబైల్స్ లక్ష్యంగా మాల్‌వేర్ వ్యాప్తి

## మెరుగైన ఎన్నికల ప్రక్రియ కోసం 3 కీలక చర్యలు... ఎన్నికల సంఘం ప్రకటన




- **మరణించిన ఓటర్ల వివరాలు సేకరించి, జాబితా నుంచి తొలగింపు వేగవంతం**
- **ఓటర్లకు సులభంగా అర్థమయ్యేలా ఓటర్ సమాచార స్లిప్ పునఃరూపకల్పన**
- **బూత్ లెవల్ అధికారులకు ప్రామాణిక ఫోటో గుర్తింపు కార్డుల జారీ**

# ఆ డబ్బులన్నీ ఎక్కడకు పోయాయో తెలియడం లేదు!

## కేసీఆర్‌ను 'కపట నాటక సూత్రధారి'గా అభివర్ణించిన సీఎం

మాజీ సీఎం కేసీఆర్ రూ.8.15 లక్షల కోట్ల అప్పు చేసి వెళ్లారన్న రేవంత్ రెడ్డి

వడ్డీలకే కొత్తగా రూ.1.58 లక్షల కోట్ల రుణం తీసుకోవాల్సి వచ్చిందని వ్యాఖ్య

లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలిపోయిందన్న ముఖ్యమంత్రి

ప్రభుత్వ ఆదాయం రూ.18 వేల కోట్లు, అప్పుల కిస్తీలు, జీతాలకే అధిక వ్యయమని వెల్లడి

కేసీఆర్ శాపనార్థాలకు భయపడమన్న ముఖ్యమంత్రి



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.8.15 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని, ఆ డబ్బంతా ఎక్కడకి పోయిందో కూడా తెలియడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన మే డే వేడుకల్లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించడానికే మిగతా.. 4లో

## ఆర్టీసీని కాపాడుకునే బాధ్యత మీదే: రేవంత్ రెడ్డి



- సమ్మె విరమించుకోవాలని ఆర్టీసీ కార్మికులకు రేవంత్ విన్నపం
- ఆర్టీసీ క్రమంగా లాభాల బాట పడుతోందన్న సీఎం
- సమ్మె వల్ల రాష్ట్రానికి నష్టం వాటిల్లుతుందని వ్యాఖ్య

హైదరాబాద్ : మే డే ఉత్సవాల వేదికగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీఎస్‌ఆర్టీసీ కార్మికులకు కీలక విజ్ఞప్తి చేశారు. సంస్థ ఇప్పుడిప్పుడే ఆర్థికంగా కోలుకుంటున్న తరుణంలో, సమ్మె ఆలోచనను విరమించుకోవాలని ఆయన కార్మికులను కోరారు. మిగతా.. 4లో




## కేటీఆర్ కు మరో అంతర్జాతీయ ఆహ్వానం

- ప్రతిష్ఠాత్మక ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్‌కు బీఆర్ఎస్ నేత కేటీఆర్‌కు ఆహ్వానం
- జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్‌లో సదస్సు
- ముఖ్యవక్తగా పాల్గొనాలని నిర్వాహకుల విజ్ఞప్తి

## వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర తగ్గింపు




## సైనిక శక్తి కోసం అత్యధికంగా ఖర్చు చేసే టాప్-10 దేశాలు ఇవే!.. భారత్ ఏ స్థానంలో ఉందంటే...!

- 2024 ప్రపంచ సైనిక వ్యయంలో అమెరికా, చైనా అగ్రస్థానం
- భారత్ 86.1 బిలియన్ డాలర్లతో 5వ అతిపెద్ద రక్షణ వ్యయ దేశం
- రష్యా, జర్మనీ, జపాన్ సైనిక ఖర్చుల్లో గణనీయ పెరుగుదల
- ఉక్రెయిన్‌పై అత్యధిక సైనిక వ్యయ భారం (జీడీపీలో 34%)
- స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిప్రి) నివేదికలో వెల్లడి



## ఇదీ ఓ గెలుపేనా?: చంద్రబాబుపై జగన్ ఫైర్

- టీడీపీ ప్రభుత్వంపై మాజీ సీఎం జగన్ తీవ్రస్థాయిలో ధ్వజం
- రాష్ట్రంలో 'రాక్షస పాలన' సాగుతోందని వ్యాఖ్య
- స్థానిక ఎన్నికల్లో బెదిరింపులు, ప్రలోభాలకు పాల్పడ్డారని ఆరోపణ
- కుప్పం, పిఠాపురం, మార్కాపురం, గాండ్లపెంట ఘటనల ప్రస్తావన
- కార్యకర్తలకు 'జగన్ 2.0'లో పెద్దపీట వేస్తానని భరోసా



అమరావతి : రాష్ట్రంలో ప్రస్తుతం సాగుతున్నది రాక్షస పాలన అని, ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేస్తూ తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ప్రభుత్వం అరాచకాలకు పాల్పడుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పిఠాపురం, మార్కాపురం, మిగతా.. 4లో




## ఇది నరేంద్రమోదీ ప్రభుత్వం.. ఎవరినీ వదిలిపెట్టదు: అమిత్ షా హెచ్చరిక

ఉగ్రవాదంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా కఠిన హెచ్చరిక

పిరికిపంద దాడులతో గెలిచామని భ్రమ పడవద్దని వ్యాఖ్య

ఇది నరేంద్ర మోదీ ప్రభుత్వమని, ఎవరినీ ఉపేక్షించబోమని స్పష్టీకరణ

దేశం నుంచి ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని దృఢ సంకల్పం

ఉగ్రవాదానికి పాల్పడిన వారికి తగిన శిక్ష తప్పదని పునరుద్ఘాటన

# అమరావతి రైతులను కోటీశ్వరులను చేస్తున్నాం

**ఆరోగ్య అవసరాల కోసం కర్నూలు, గుంటూరులలో వంద పడకల సామర్థ్యంతో ప్రత్యేక ఆసుపత్రులను నిర్మిస్తున్నాం**

ఆత్మకూరు నుంచి 11 ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభించిన సీఎం

కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వ్యాఖ్య

అమరావతిలో భూముల విలువ పెరిగిందన్న చంద్రబాబు



అమరావతి : మేడే సందర్భంగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన 11 ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభించి, రాష్ట్రంలోని కార్మికులు, అభివృద్ధి ప్రణాళికలపై మిగతా.. 4లో

## మోదీ గారూ... ఈసారైనా అమరావతి కట్టేనా? లేక మళ్ళీ మట్టేనా?: షర్మిల




అమరావతిపై ప్రధాని మోదీకి ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల ప్రశ్నలు

గత హామీల గుర్తుగా అమరావతి మట్టిని ప్రధానికి పంపుతున్నట్లు వెల్లడి

రాజధాని నిర్మాణానికి రూ.1.5 లక్షల కోట్లు బేషరతుగా ఇవ్వాలని డిమాండ్

ఢిల్లీని మించిన రాజధాని కడతామని లిఖిత హామీ కోరిన షర్మిల

విభజన హామీల అమలుపై స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి

## శ్రామికులందరికీ రూ. 3 లక్షల నుంచి రూ. 30 లక్షల వరకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యం




- **మేడే సందర్భంగా శ్రామికులతో పవన్ ముఖాముఖి**
- **కూలీలను ఇకపై 'ఉపాధి శ్రామికులు'గా పిలవాలని సూచన**
- **పని ప్రదేశంలో మరణిస్తే పరిహారం రూ. 50 వేల నుంచి రూ. 2 లక్షలకు పెంచుతున్నామని ప్రకటన**

అమరావతి : దేశ నిర్మాణంలో శ్రామికుల పాత్ర అత్యంత కీలకమని, వారు లేకపోతే అభివృద్ధి సాధ్యం కాదని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. కార్మిక దినోత్సవం (మేడే) పురస్కరించుకుని ఆయన శ్రామికులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

## హెూటల్లో అగ్ని ప్రమాదం.. బిడ్డను కిందకు విసిరేసిన తల్లి

న్యూఢిల్లీ : రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. నగరంలోని నాజ్ హెూటల్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించడంతో నలుగురు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు పురుషులు, ఒక మహిళ, ఒక చిన్నారి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ప్రమాదంలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. హెూటల్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో దట్టమైన పొగ వ్యాపించి, లోపల ఉన్నవారు భయాందోళనకు గురయ్యారు. ప్రమాదానికి గల కారణాలపై భిన్న కథనాలు వినిపిస్తున్నాయి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు అంటుకున్నాయని కొందరు చెబుతుండగా, హెూటల్‌లోని ఏసీ పేలడమే ప్రమాదానికి కారణమని ఒక ప్రత్యక్ష సాక్షి తెలిపారు. ఈ విపత్కర పరిస్థితుల్లో ఓ హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. మూడో అంతస్తులో మంటలు, పొగలో చిక్కుకున్న ఒక తల్లి తన బిడ్డను కాపాడుకునేందుకు సాహసం చేసింది. తన చిన్నారిని కిందకు విసిరేయగా, అప్రమత్తంగా ఉన్న స్థానికులు ఆ బిడ్డను సురక్షితంగా పట్టుకున్నారు. ఈ ఘటనలో చిన్నారికి స్వల్ప గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు. ఆ తరువాత, ఆ తల్లి కూడా కిందకు దూకేందుకు ప్రయత్నించినప్పటికీ, ప్రతికూల పరిస్థితుల్లో కారణంగా అక్కడే చిక్కుకుపోయింది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. క్షతగాత్రులను సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జీఎస్టీ వసూళ్లలో సరికొత్త రికార్డు.. ఏప్రిల్‌లో రూ.2.37 లక్షల కోట్ల వసూళ్లు

మొదటి పేజీ తరువాయి

కోట్ల వసూళ్లు నమోదైనట్లు కేంద్ర ప్రభుత్వం గురువారం ప్రకటించింది. జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత ఒక నెలలో ఇంత భారీ మొత్తం వసూలు కావడం ఇదే తొలిసారి. 2024 ఏప్రిల్ నెలలో నమోదైన రూ. 2.10 లక్షల కోట్ల వసూళ్లే ఇప్పటివరకు అత్యధికం కాగా, తాజా గణాంకాలు ఆ రికార్డును అధిగమించాయి. గత ఏడాది ఏప్రిల్‌తో పోలిస్తే ఈసారి వసూళ్లలో 12.6 శాతం వృద్ధి నమోదైనట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అంతకుముందు నెల, అంటే 2025 మార్చిలో జీఎస్టీ వసూళ్లు రూ. 1.96 లక్షల కోట్లుగా ఉన్నాయి.ఏప్రిల్ నెల మొత్తం వసూళ్లలో దేశీయ లావాదేవీల ద్వారా సమకూరిన పన్ను మొత్తం రూ. 1.9 లక్షల కోట్లుగా ఉంది. గత ఏడాదితో పోలిస్తే ఇది 10.7 శాతం అధికం. దిగుమతి చేసుకున్న వస్తువులపై విధించిన జీఎస్టీ ద్వారా వచ్చిన ఆదాయం రూ. 46,913 కోట్లుగా నమోదైంది. ఈ విభాగంలో వృద్ధి 20.8 శాతంగా ఉంది. ఇక రూ. 27,341 కోట్ల రిఫండ్లను జారీ చేసిన అనంతరం, నికర జీఎస్టీ వసూళ్లు రూ. 2.09 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. నికర వసూళ్లలో వృద్ధి 9.1 శాతంగా ఉందని కేంద్రం తెలిపింది.దేశంలో వివిధ పరోక్ష పన్నుల స్థానంలో 2017 జూలై 1 నుంచి జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. తొలి నెలలో వసూళ్లు సుమారు రూ. 92 వేల కోట్లుగా నమోదయ్యాయి. ఆరంభంలో కొన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ, 2018 ఏప్రిల్‌లో తొలిసారిగా జీఎస్టీ వసూళ్లు లక్ష కోట్ల రూపాయల మార్కును దాటాయి. కోవిడ్ మహమ్మారి సమయంలో వసూళ్ల వేగం కొంత తగ్గినా, 2022 ఏప్రిల్ నుంచి తిరిగి పుంజుకున్నాయి. అప్పటి నుంచి దాదాపు ప్రతినెలా రూ. 1.50 లక్షల కోట్ల పైనే వసూళ్లు నమోదవుతున్నాయి. గత ఏడాది ఏప్రిల్‌లో తొలిసారి జీఎస్టీ వసూళ్లు రూ. 2 లక్షల కోట్ల మార్కును (రూ. 2.10 లక్షల కోట్లు) దాటగా, సరిగ్గా ఏడాది తర్వాత ఈ ఏప్రిల్ లో ఆ రికార్డును అధిగమించి రూ. 2.37 లక్షల కోట్లతో సరికొత్త గరిష్ఠాన్ని నమోదు చేయడం విశేషం.

## పాక్ హ్యాకర్ల పంజా : నకిలీ పీడీఎఫ్‌లతో భారతీయులే టార్గెట్!

న్యూఢిల్లీ : భారత ఇంటర్నెట్ వినియోగదారులే లక్ష్యంగా పాకిస్థాన్ నుంచి సైబర్ దాడులు తీవ్రమవుతున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇరు దేశాల మధ్య నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలే ఈ దాడుల పెరుగుదలకు కారణమని భావిస్తున్నారు. ముఖ్యంగా, అధికారిక పత్రాల రూపంలో నకిలీ పీడీఎఫ్ ఫైళ్లను పంపి, వాటి ద్వారా హానికరమైన మాల్‌వేర్‌ను చొప్పించి భారతీయుల కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లను హ్యాక్ చేసేందుకు పాక్ హ్యాకర్లు ప్రయత్నిస్తున్నారు. 'పహల్గామ్ ఉగ్రదాడికి సంబంధించిన నివేదిక మరియు అప్‌డేట్' వంటి పేర్లతో నకిలీ పీడీఎఫ్‌లను పంపిస్తున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇవి ప్రభుత్వ పత్రాల్లా కనిపించినా, వినియోగదారుల సమాచారాన్ని తస్కరించే ఫిషింగ్ డొమైన్‌లకు దారితీస్తాయి. వీటిని తెరిస్తే పరికరాలు హ్యాకర్ల నియంత్రణలోకి వెళ్లే ప్రమాదం ఉంది. ఏపీటీ36 (ట్రాన్స్‌పరెంట్ ట్రైబ్), సైడ్‌కాపీ వంటి పాకిస్థాన్ హ్యాకర్ గ్రూపులు క్రిమ్సన్‌రాట్, కర్లీబ్యాక్ రాట్ వంటి మాల్‌వేర్‌లను ఉపయోగించి రక్షణ, ప్రభుత్వ, కీలక మౌలిక సదుపాయాల రంగాలను లక్ష్యంగా చేసుకుంటున్నాయని క్విక్ హీల్ టెక్నాలజీస్, సీక్రైట్ ఇండియా వంటి సంస్థల నిపుణులు తెలిపారు. ఈ దాడులు కేవలం సాంకేతిక అంతరాయాలే కాదని, వ్యూహాత్మక భౌగోళిక రాజకీయ ఎత్తుగడలని వారు విశ్లేషిస్తున్నారు. ఇవి భారత హ్యాకింగ్ గ్రూపు దాడులకు ప్రతీకార చర్యలుగా కూడా జరుగుతున్నాయని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో, వినియోగదారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. తెలియని వారి నుంచి వచ్చే ఈమెయిళ్లు, అనుమానాస్పద పీడీఎఫ్ అటాచ్‌మెంట్లు, లింకుల పట్ల జాగ్రత్త వహించాలి... ఫైళ్లు తెరిచే ముందు వాటి ప్రామాణికతను ధృవీకరించుకోవాలి... ఆపరేటింగ్ సిస్టమ్, యాంటీవైరస్ సాఫ్ట్‌వేర్‌లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం తప్పనిసరి... అనుమానాస్పద వెబ్‌సైట్లు, ప్రకటనలపై క్లిక్ చేయవద్దు... అని సైబర్ నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

## మెరుగైన ఎన్నికల ప్రక్రియ కోసం 3 కీలక చర్యలు... ఎన్నికల సంఘం ప్రకటన

న్యూఢిల్లీ : దేశంలో ఎన్నికల ప్రక్రియను మరింత పటిష్టం చేసే దిశగా భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) కీలక అడుగులు వేసింది. ఓటర్ల జాబితా కచ్చితత్వాన్ని పెంచడం, ఓటర్లకు అందించే సేవలను సులభతరం చేయడమే లక్ష్యంగా మూడు ప్రధాన సంస్కరణలను ప్రకటించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్, ఎన్నికల కమిషనర్లు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషి నేతృత్వంలో మార్చిలో జరిగిన చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ల సమావేశం అనంతరం ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు ఈసీఐ గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో వెల్లడించింది.

మరణించిన ఓటర్ల పేర్ల తొలగింపునకు నూతన విధానం

ఓటర్ల జాబితాలో తరచూ తలెత్తే సమస్యల్లో ఒకటైన మరణించిన వారి పేర్లను సమర్థవంతంగా తొలగించేందుకు ఈసీఐ కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. దీని ప్రకారం, రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా వద్ద నమోదైన మరణాల వివరాలను ఎలక్ట్రానిక్ పద్ధతిలో నేరుగా సేకరిస్తారు. ఈ సమాచారం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లకు (%జు=వా%) అందుతుంది. అనంతరం బూత్ లెవల్ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, ఆ వివరాలను ధృవీకరించుకుంటారు. దీనివల్ల, ఫారం 7 ద్వారా అధికారికంగా దరఖాస్తు అందే వరకు వేచి చూడకుండానే, మరణించిన వారి పేర్లను జాబితా నుంచి సత్వరమే తొలగించడానికి వీలవుతుంది. 1960 నాటి ఓటర్ల నమోదు నిబంధనల్లోని రూల్ 9, జనన మరణాల నమోదు చట్టం-1969 (2023 సవరణ) లోని సెక్షన్ 3(5) లకు అనుగుణంగా ఈ మార్పు చేసినట్లు ఈసీఐ తెలిపింది. ఈ చర్యతో ఓటర్ల జాబితా మరింత కచ్చితంగా మారుతుందని భావిస్తున్నారు.

సులభంగా అర్థమయ్యేలా ఓటర్ సమాచార స్లిప్

ఓటర్లకు పోలింగ్ కేంద్రం, ఇతర వివరాలను సులభంగా గుర్తించేందుకు వీలుగా ఓటర్ సమాచార స్లిప్ (%ఎ×వా%) ను ఈసీఐ పునఃరూపకల్పన చేసింది. కొత్త స్లిప్పులో ఓటరు సీరియల్ నంబర్, పార్ట్ నంబర్ వంటి వివరాలను పెద్ద అక్షరాలతో ముద్రిస్తారు. దీనివల్ల ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్‌ను తేలికగా గుర్తించడంతో పాటు, పోలింగ్ అధికారులు కూడా ఓటర్ల జాబితాలో వారి పేరును వేగంగా కనుగొనడానికి వీలవుతుందని ఈసీఐ పేర్కొంది.

బీఎల్వోలకు ప్రామాణిక ఫోటో గుర్తింపు కార్డులు

ఓటర్లకు, ఎన్నికల సంఘానికి మధ్య వారధిగా పనిచేసే బూత్ లెవల్ అధికారుల (%దీూా%) పనితీరును మరింత మెరుగుపరిచేందుకు, వారికి ప్రజల్లో గుర్తింపు పెంచేందుకు ఈసీఐ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజా ప్రాతినిధ్య చట్టం-1950లోని సెక్షన్ 13%దీ%(2) కింద నియమితులైన బీఎల్వోలందరికీ ఇకపై ప్రామాణిక ఫోటో గుర్తింపు కార్డులను జారీ చేయాలని ఆదేశించింది. ఇంటింటి సర్వే, ఓటరు నమోదు, పరిశీలన వంటి కార్యక్రమాల సమయంలో బీఎల్వోలను ప్రజలు సులభంగా గుర్తించేందుకు ఈ కార్డులు ఉపయోగపడతాయని, తద్వారా వారి మధ్య విశ్వాసం పెరిగి, ఎన్నికల ప్రక్రియ మరింత సజావుగా సాగుతుందని ఈసీఐ విశ్వాసం వ్యక్తం చేసింది.

## కేటీఆర్ కు మరో అంతర్జాతీయ ఆహ్వానం




హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరో ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ వేదికపై ప్రసంగించనున్నారు. జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్‌లో జరిగే ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ వార్షిక సదస్సులో ముఖ్య వక్తగా పాల్గొనాలని నిర్వాహకులు ఆయన్ను ప్రత్యేకంగా ఆహ్వానించారు. 'భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు' అనే అంశంపై ఈ సదస్సు జరగనుంది. ఈ సమావేశంలో ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయ పూర్వ, ప్రస్తుత విద్యార్థులు, ఆచార్యులతో పాటు వివిధ దేశాల నిపుణులు పాల్గొంటారు. భారతదేశ ప్రగతి ప్రస్థానం, తెలంగాణలో అమలు చేసిన వినూత్న విధానాలు, సాంకేతికత ఆధారిత అభివృద్ధి నమూనాపై కేటీఆర్ తన అనుభవాలను, ఆలోచనలను పంచుకోనున్నారు. యూరప్‌లో భారత్‌కు సంబంధించిన అతిపెద్ద కార్యక్రమాల్లో ఒకటైన ఈ ఫోరమ్, భారతదేశ పురోగతిని ప్రపంచానికి చాటే వేదికగా నిలుస్తుంది. కేటీఆర్ అనుభవాలు అంతర్జాతీయ నిపుణులకు, విద్యార్థులకు స్ఫూర్తినిస్తాయని ఫోరమ్ వ్యవస్థాపకులు సిద్ధార్థ్ సేథి ఆశాభావం వ్యక్తం చేశారు.

# అమరావతి రైతులను కోటీశ్వరులను చేస్తున్నాం

మూడవ పేజీ తరువాయి



కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో అత్యధికంగా అసంఘటిత కార్మికులే ఉన్నారని, గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో వారు అనేక కష్టనష్టాలకు గురయ్యారని అన్నారు. ఇసుక ద్వారా ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయల ఆదాయం సమకూరే అవకాశం ఉన్నప్పటికీ, నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఆ ఆదాయాన్ని వదులుకుని ఉచితంగా ఇసుకను సరఫరా చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీనికి తోడుగా నాలా చట్టాన్ని కూడా రద్దు చేసినట్లు ఆయన వెల్లడించారు. కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి ఆరోగ్య అవసరాల కోసం కర్నూలు, గుంటూరులలో వంద పడకల సామర్థ్యంతో ప్రత్యేక ఆసుపత్రులను నిర్మిస్తున్నామని వివరించారు. రాజధాని అమరావతి నిర్మాణం ద్వారా ఆంధ్ర యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని చంద్రబాబు పేర్కొన్నారు. రాజధాని నిర్మాణం కోసం రైతులు స్వచ్ఛందంగా తమ భూములను ప్రభుత్వానికి అప్పగించారని గుర్తుచేశారు. ఆ భూములను అభివృద్ధి చేసి, కొంత భాగాన్ని తిరిగి రైతులకే ఇవ్వడం ద్వారా వారిని కోటీశ్వరులను చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం రాజధాని ప్రాంతంలో భూముల విలువ గణనీయంగా పెరిగిందని ఆయన అన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో భాగంగా ప్రతి నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఉన్నామని, మొత్తం 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులను నెలకొల్పుతామని చంద్రబాబు ప్రకటించారు. అయితే, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి కొందరు ఓర్వలేకపోతున్నారని ఆయన పరోక్షంగా వైసీపీని విమర్శించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు.

# ఆ డబ్బులన్నీ ఎక్కడకు పోయాయో తెలియడం లేదు!

మూడవ పేజీ తరువాయి



తమ ప్రభుత్వం కొత్తగా రూ.1.58 లక్షల కోట్లు రుణం తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ పాటించకుండా విచ్చలవిడిగా అప్పులు చేసిందని ఆరోపించారు.సుమారు లక్ష కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయిందని, ఇది గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గ్యాస్ సిలిండర్‌ను రూ.500కే అందిస్తున్నామని, తొలి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.రాష్ట్రం ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణ, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.8.15 లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా ఎలా మారిందని ప్రశ్నించారు. రాష్ట్ర ఖజానా దివాలా తీస్తే, కేసీఆర్ కుటుంబానికి మాత్రం ఫామ్‌హౌస్‌లు, మీడియా సంస్థలు ఎలా సమకూరాయని ఆయన నిలదీశారు. నిరసన తెలిపే ప్రజాస్వామిక హక్కు కూడా లేకుండా ధర్నా చౌక్‌ను మూసివేయడాన్ని ఆయన తప్పుపట్టారు.ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉందని వివరించారు. ప్రభుత్వానికి ప్రతినెలా సుమారు రూ.18 వేల కోట్ల ఆదాయం వస్తుంటే, అందులో రూ.6 వేల కోట్లు గత ప్రభుత్వ అప్పుల కిస్తీలకు, మరో రూ.6 వేల కోట్లు ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాలకే సరిపోతోందని తెలిపారు. రాష్ట్ర కనీస అవసరాలు తీరాలంటే నెలకు రూ.22 వేల కోట్లు అవసరమని, ఇలాంటి పరిస్థితుల్లో కొత్త డిమాండ్లు రావడం సరికాదని అన్నారు.సర్పంచ్‌లకు చెల్లించాల్సిన బకాయిలు కూడా గత ప్రభుత్వమే మిగిల్చిందని, ఆర్థిక వనరులు లేకున్నా అడ్డగోలుగా అప్పులు తెచ్చారని ఆరోపించారు. యువతకు ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు తగిన నైపుణ్యాలు అందించేందుకు స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు.తమ ప్రభుత్వం కూలిపోవాలని మాజీ సీఎం కేసీఆర్ రోజూ శాపనార్థాలు పెడుతున్నారని, అయితే పిల్లి శాపాలకు ఉట్టి తెగిపడదన్న విషయాన్ని ఆయన గుర్తుంచుకోవాలని రేవంత్ రెడ్డి హితవు పలికారు. కేసీఆర్‌ను 'కపట నాటక సూత్రధారి'గా అభివర్ణించిన సీఎం, ప్రజలు ఆయన మాటలు నమ్మి మళ్లీ మోసపోవద్దని హెచ్చరించారు. ఏమైనా సమస్యలుంటే కూర్చొని మాట్లాడుకుని పరిష్కరించుకుందామని ఆయన పేర్కొన్నారు.

## వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర తగ్గింపు

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు వినియోగదారులకు కొంత ఊరటనిచ్చాయి. హెూటళ్లు, రెస్టారెంట్లు వంటి వ్యాపారాల్లో వినియోగించే 19 కిలోల వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించాయి. అదే సమయంలో విమాన ఇంధనం (ఏటీఎఫ్) ధరలను కూడా సవరించాయి. అయితే, ఇళ్లలో వాడే గృహ వినియోగ సిలిండర్ల ధరల్లో ఎటువంటి మార్పు చేయలేదు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల్లో కదలికలకు అనుగుణంగా చమురు సంస్థలు ఈ నిర్ణయం తీసుకున్నాయి. తాజా సవరణ ప్రకారం, వాణిజ్య అవసరాలకు ఉపయోగించే ఒక్కో ఎల్‌పీజీ సిలిండర్‌పై రూ. 14.50 మేర ధర తగ్గింది. ఈ తగ్గింపుతో హెూటళ్లు, రెస్టారెంట్లు, ఇతర వాణిజ్య సంస్థల నిర్వహణ వ్యయం స్వల్పంగా తగ్గనుంది. కాగా, సాధారణ ప్రజలు ఇళ్లలో వినియోగించే 14.2 కిలోల డొమెస్టిక్ సిలిండర్ ధర యథాతథంగా కొనసాగుతుందని కంపెనీలు స్పష్టం చేశాయి. విమానయాన రంగానికి కూడా చమురు కంపెనీలు సానుకూల వార్తను అందించాయి. విమానాల్లో ఉపయోగించే ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఏటీఎఫ్) ధరలను కూడా తగ్గించాయి. దేశ రాజధాని ఢిల్లీలో కిలోలీటర్ ఏటీఎఫ్ ధరపై 4.4 శాతం కోత విధించాయి. దీనివల్ల కిలోలీటర్‌కు రూ. 3,954 మేర ధర తగ్గింది. తాజా తగ్గింపుతో ఢిల్లీలో కిలోలీటర్ ఏటీఎఫ్ ధర రూ. 85,486.80కి చేరింది.ఏటీఎఫ్ ధరలు తగ్గడం ఇది వరుసగా రెండో నెల కావడం గమనార్హం. గత నెలలో, అంటే ఏప్రిల్ 1న కూడా చమురు కంపెనీలు ఏటీఎఫ్ ధరలను కిలోలీటర్‌పై 6.15 శాతం (రూ. 5,870) మేర తగ్గించాయి. వరుసగా రెండు నెలల పాటు ధరలు తగ్గడంతో విమానయాన సంస్థలకు కొంతమేర నిర్వహణ ఖర్చులు తగ్గే అవకాశం ఉంది. ర

## సైనిక శక్తి కోసం అత్యధికంగా ఖర్చు చేసే టాప్-10 దేశాలు ఇవే!.. భారత్ ఏ స్థానంలో ఉందంటే...!

న్యూఢిల్లీ : ప్రపంచవ్యాప్తంగా దేశాలు తమ రక్షణ సామర్థ్యాన్ని పెంచుకోవడంపై భారీగా దృష్టి సారిస్తున్నాయి. 2024 సంవత్సరానికి గాను స్టాక్‌హెూమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిప్రి) విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం, ప్రపంచ సైనిక వ్యయం రికార్డు స్థాయిలో 2.44 ట్రిలియన్ డాలర్లకు చేరింది. ఇది గత ఏడాదితో పోలిస్తే 6.8% అధికం కాగా, 2009 తర్వాత నమోదైన అత్యధిక వార్షిక పెరుగుదల ఇదే. ఈ జాబితాలో అగ్రరాజ్యం అమెరికా, డ్రాగన్ కంట్రీ చైనా తొలి రెండు స్థానాల్లో నిలిచాయి. అమెరికా 997 బిలియన్ డాలర్ల వ్యయంతో (ప్రపంచ వాటాలో 37%) అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. ఇది ఆ దేశ జీడీపీలో 3.4 శాతానికి సమానం. 2023తో పోలిస్తే అమెరికా రక్షణ వ్యయం 5.7% పెరిగింది. చైనా 314 బిలియన్ డాలర్ల అంచనా వ్యయంతో (ప్రపంచ వాటాలో 12%) రెండో స్థానంలో ఉంది. గత 30 ఏళ్లుగా చైనా సైనిక వ్యయం నిరంతరాయంగా పెరుగుతూనే ఉంది. ఉక్రెయిన్‌తో యుద్ధం కారణంగా రష్యా తన సైనిక వ్యయాన్ని గణనీయంగా పెంచింది. 149 బిలియన్ డాలర్ల (ప్రపంచ వాటాలో 5.5%) వ్యయంతో మూడో స్థానంలో నిలిచింది. ఇది రష్యా జీడీపీలో 7.1 శాతానికి సమానం. జర్మనీ 88.5 బిలియన్ డాలర్ల వ్యయంతో నాలుగో స్థానంలో ఉంది. భారత్ 86.1 బిలియన్ డాలర్ల (ప్రపంచ వాటాలో 3.2%) రక్షణ వ్యయంతో ప్రపంచంలో ఐదో స్థానంలో నిలిచింది. ఇది 2023తో పోలిస్తే 1.6% అధికం. గత దశాబ్ద కాలంలో (2015 నుంచి) భారత్ సైనిక వ్యయం 42% పెరిగినట్లు సిప్రి నివేదిక తెలిపింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆయుధ దిగుమతిదారుల్లో ఒకటైన భారత్, రక్షణ రంగంలో స్వదేశీకరణకు అధిక ప్రాధాన్యత ఇస్తోంది. కొత్త ఆయుధాల కొనుగోలు బడ్జెట్‌లో 75 శాతం 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులకే కేటాయించడం ఇందుకు నిదర్శనమని సిప్రి పేర్కొంది. తర్వాతి స్థానాల్లో యునైటెడ్ కింగ్‌డమ్ (81.8 బిలియన్ డాలర్లు), సౌదీ అరేబియా (80.3 బిలియన్ డాలర్లు), ఉక్రెయిన్ (64.7 బిలియన్ డాలర్లు), ఫ్రాన్స్ (64.7 బిలియన్ డాలర్లు), జపాన్ (55.3 బిలియన్ డాలర్లు) నిలిచాయి. ఉక్రెయిన్ తన జీడీపీలో ఏకంగా 34% సైనిక వ్యయానికి కేటాయించడం గమనార్హం. జపాన్ సైనిక వ్యయంలో 21% పెరుగుదల నమోదు కావడం, 1952 తర్వాత ఇదే అత్యధిక వార్షిక పెరుగుదల అని నివేదిక తెలిపింది. పెరుగుతున్న ప్రపంచ ఉద్రిక్తతలు, యుద్ధాలు, భద్రతాపరమైన ఆందోళనలే ఈ భారీ సైనిక వ్యయానికి కారణమని సిప్రి విశ్లేషించింది.

## శ్రామికులందరికీ రూ. 3 లక్షల నుంచి రూ. 30 లక్షల వరకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యం

మూడవ పేజీ తరువాయి



ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ప్రసంగిస్తూ, శ్రామికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. ఇకపై కార్మికులను 'కూలీలు' అని కాకుండా 'ఉపాధి శ్రామికులు' అని గౌరవంగా సంబోధించాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. కష్టపడి పనిచేసే వారికే అత్యధిక గౌరవం దక్కాలని అన్నారు. 'డిగ్నిటీ ఆఫ్ లేబర్' అనేది చాలా ముఖ్యమని, కండలు కరిగించి పనిచేసే శ్రామికులు లేకపోతే దేశంలో ఎలాంటి ప్రగతి ఉండదని చెప్పారు. తాము ఓట్ల కోసం కాకుండా సేవా దృక్పథంతో పనిచేస్తున్నామని, మూగజీవాల దాహార్తిని తీర్చడానికి కూడా పంచాయతీరాజ్ శాఖ చర్యలు చేపట్టిందని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద పనిచేసే శ్రామికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని పవన్ కల్యాణ్ అన్నారు. ఇందులో భాగంగా, పని ప్రదేశంలో ప్రమాదవశాత్తూ మరణించిన ఉపాధి శ్రామికుడి కుటుంబానికి అందించే పరిహారాన్ని రూ. 50 వేల నుంచి రూ. 2 లక్షలకు పెంచుతున్నట్లు కీలక ప్రకటన చేశారు. అంతేకాకుండా, ఉపాధి శ్రామికులందరికీ రూ. 3 లక్షల నుంచి రూ. 30 లక్షల వరకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కల్పించేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు వెల్లడించారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ పనుల వేళల్లో మార్పులు సూచించారు. పనులను ఉదయం 11 గంటలలోపే ముగించాలని, అవసరమైతే సాయంత్రం 4 గంటల తర్వాత తిరిగి ప్రారంభించాలని తెలిపారు. గ్రామాల్లో ఉపాధి శ్రామికుల కోసం ఏఎన్ఎంల సేవలు, ప్రాథమిక వైద్య సదుపాయాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. గ్రామీణాభివృద్ధికి పంచాయతీరాజ్ నిధులు కీలకమని పేర్కొంటూ, గత ఆర్థిక సంవత్సరంలో రూ. 10,669 కోట్లు ఖర్చు చేసినట్లు పవన్ వివరించారు. ఇందులో వేతనాలకే రూ. 6,190 కోట్లు కేటాయించామని, మిగిలిన నిధులతో 'పల్లె పండుగ'లో భాగంగా 21,564 గోకులాలు, 13,500 పశువుల తాగునీటి తొట్టెలు, ఎస్సీ, ఎస్టీ కాలనీలలో 36 వేల కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం వంటి పనులు చేపట్టామని తెలిపారు. ఈ అభివృద్ధి పనులన్నీ శ్రామికుల శ్రమ వల్లే సాధ్యమయ్యాయని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని తమ ప్రభుత్వానికి ఉపాధి శ్రామికుల సంక్షేమమే ప్రధాన లక్ష్యమని, పనిచేసే వారికి అండగా నిలుస్తామని పవన్ కల్యాణ్ పునరుద్ఘాటించారు.

## మోదీ గారూ... ఈసారైనా అమరావతి కట్టేనా? లేక మళ్ళీ మట్టేనా?: షర్మిల

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం, విభజన హామీల అమలు విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఏపీ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైయస్ షర్మిల తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. గతంలో ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ, అమరావతి మట్టిని ప్రధానికి బహుమతిగా పంపుతున్నట్లు ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. "ప్రధాని నరేంద్ర మోదీ గారూ, ఈసారైనా అమరావతి నిర్మాణం జరుగుతుందా? లేక మళ్లీ మట్టి మాత్రమేనా?" అంటూ షర్మిల సూటిగా ప్రశ్నించారు. పదేళ్ల క్రితం శంకుస్థాపన పేరుతో మట్టి తెచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రజల నోట్లో కొట్టారని, ఆశలపై నీళ్లు చల్లి వెళ్లారని ఆమె ఆరోపించారు. ఇప్పుడు రాజధాని పునఃశంకుస్థాపన పేరుతో వస్తున్న మోదీకి, గత హామీలను గుర్తు చేయడానికే ఈ అమరావతి మట్టిని బహుమతిగా పంపిస్తున్నామని షర్మిల తెలిపారు. ఈ మట్టిని చూసిన ప్రతిసారీ 2015 నాటి శంకుస్థాపనలో ఇచ్చిన హామీలను గుర్తు చేసుకోవాలని, పదేళ్లుగా జరిగిన జాప్యంపై ఆత్మవిమర్శ చేసుకోవాలని ఆమె హితవు పలికారు. ప్రధాని మోదీ అమరావతి గడ్డపై అడుగుపెట్టే ముందు, ఇక్కడి మట్టి సాక్షిగా ప్రమాణం చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. మరోసారి ఆంధ్రులను మోసం చేయబోనని ఆయన స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. విభజన చట్టం ప్రకారం రాజధాని నిర్మాణం పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని గుర్తు చేసిన షర్మిల, ఆ బాధ్యతకు కట్టుబడి ఉంటానని, ఢిల్లీని మించిన రాజధానిని నిర్మిస్తానని ప్రధాని లిఖితపూర్వకంగా సంతకం చేసి ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర ప్రజలకు అప్పుల భారం వద్దని, రాజధాని నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం బేషరతుగా రూ. 1.50 లక్షల కోట్లను మూడేళ్ల కాలంలో విడుదల చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. దీనిపై ప్రధాని మోదీ స్వయంగా ప్రకటన చేయాలని కోరారు. అదేవిధంగా, అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించాల్సిన అవసరాన్ని ఆమె నొక్కి చెప్పారు. గడిచిన పదేళ్లుగా అమలుకు నోచుకోని ఇతర విభజన హామీల అమలుపై కూడా ప్రధాని మోదీ స్పష్టత ఇవ్వాలని షర్మిల డిమాండ్ చేశారు.

## ఇదీ ఓ గెలుపేనా?: చంద్రబాబుపై జగన్ ఫైర్

మూడవ పేజీ తరువాయి

కదిరి (గాండ్లపెంట), కుప్పం (రామకుప్పం) నియోజకవర్గాల నేతలతో జరిగిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతంపై ఆయన చర్చించారు.

స్థానిక ఎన్నికల్లో అక్రమాలే తార్కాణం

ఇటీవల జరిగిన కొన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ వ్యవహరించిన తీరు అప్రజాస్వామికంగా ఉందని జగన్ ఆరోపించారు. మెజారిటీ స్థానాలు వైఎస్సార్సీపీ గెలుచుకున్నా, అధికార దుర్వినియోగం, బెదిరింపులు, డబ్బు ప్రలోభాలతో టీడీపీ పదవులను కైవసం చేసుకుందని విమర్శించారు. "సత్యసాయి జిల్లా గాండ్లపెంటలో ఏడు ఎంపీటీసీలకు ఆరు వైసీపీ గెలిస్తే, బెదిరించి ఎంపీపీ పదవి లాక్కున్నారు. మార్కాపురంలో 15కు 15 మనమే గెలిచినా, సూట్‌కేసు రాజకీయాలతో ప్రలోభపెట్టారు. పిఠాపురం మున్సిపాలిటీలో 30 మందికి 26 మంది మన కౌన్సిలర్లే అయినా, వారిని భయభ్రాంతులకు గురిచేశారు" అని జగన్ ఉదహరించారు.ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గమైన కుప్పంలోనూ ఇదే దుస్థితి నెలకొందని ఆయన అన్నారు. "కుప్పం మున్సిపాలిటీలో 25 వార్డులకు 19 వైసీపీ గెలిస్తే, మా కౌన్సిలర్లను బెదిరించి, రూ. 50 లక్షలిచ్చి లాక్కుని ఛైర్మన్ పదవిని దక్కించుకున్నారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన వారే ఇలా చేస్తే ఎలా? బెదిరింపులు, ప్రలోభాలతో గెలిచారు... ఇది గెలుపా?" అని ప్రశ్నించారు. పోలీసు వ్యవస్థను సైతం టీడీపీ తమ రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటోందని, ఇంతటి ప్రతికూలతలోనూ నిలిచిన కార్యకర్తల ధైర్యాన్ని అభినందిస్తున్నానని తెలిపారు. గతంలో కొన్ని కారణాల వల్ల కార్యకర్తలకు పూర్తిస్థాయిలో న్యాయం చేయలేకపోయామని అంగీకరించిన జగన్, రాబోయే 'జగన్ 2.0'లో కార్యకర్తలకు పెద్దపీట వేస్తామని భరోసా ఇచ్చారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, ఈ దుర్మార్గపు పాలనకు త్వరలోనే చరమగీతం పాడతారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ర

## ఇది నరేంద్రమోదీ ప్రభుత్వం.. ఎవరినీ వదిలిపెట్టదు: అమిత్ షా హెచ్చరిక

న్యూఢిల్లీ : "పిరికితనంతో చాటుగా వచ్చి దాడి చేసి ఇది తమ గొప్ప విజయమని ఎవరైనా భావిస్తే ఒక విషయం గుర్తుంచుకోవాలి. ఇది నరేంద్ర మోదీ ప్రభుత్వం. ఎవరినీ విడిచిపెట్టదు" అని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా హెచ్చరించారు.ఉగ్రవాదంపై పోరాటంలో కేవలం 140 కోట్ల మంది భారతీయులే కాకుండా యావత్ ప్రపంచం భారత్‌కు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. "ప్రపంచంలోని అన్ని దేశాలు సంఘటితంగా ఈ పోరాటంలో భారత ప్రజలతో నిలబడుతున్నాయి" అని ఆయన వ్యాఖ్యానించారు. ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించే వరకు తమ పోరాటం ఆగదని అమిత్ షా పునరుద్ఘాటించారు. "ఈ దుశ్చర్యలకు పాల్పడిన వారికి కచ్చితంగా తగిన శిక్ష లభిస్తుంది" అని ఆయన హెచ్చరించారు.

# ఆర్టీసీని కాపాడుకునే బాధ్యత మీదే: రేవంత్ రెడ్డి

మూడవ పేజీ తరువాయి

"ఆర్టీసీ సంస్థ క్రమంగా లాభాల బాట పడుతోంది. ఇది మీ అందరి సంస్థ. దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత మీపైనే ఉంది" అని ఆయన అన్నారు. కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకుండా సంయమనం పాటించాలని హితవు పలికారు.ఏవైనా సమస్యలు ఉంటే, వాటిని సంబంధిత మంత్రి దృష్టికి తీసుకువచ్చి, చర్చల ద్వారా సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. సంస్థకు లభించే ఆదాయం విషయంలో పూర్తి పారదర్శకత పాటిస్తామని స్పష్టం చేశారు. "వచ్చే ఆదాయమంతా మీ చేతిలోనే పెడతాం. దానిని ఎలా ఖర్చు చేయాలో మీరే సూచించండి. అణా పైసా కూడా నేను ఇంటికి తీసుకెళ్లను. అంతా మీ కోసమే ఖర్చు చేస్తాం" అని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.అదే సమయంలో, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రస్తుతం ఆశాజనకంగా లేదని సీఎం గుర్తుచేశారు. "గత పదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసం, ఆర్థిక దోపిడీ జరిగాయి. ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే గాడిన పడుతోంది. మరో ఏడాదిలో కొంత మెరుగవుతుంది. ఈ తరుణంలో సమ్మెకు దిగడం వల్ల రాష్ట్రానికి నష్టం వాటిల్లుతుంది. దయచేసి ఆలోచించండి" అని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో ఏమీ చేయని వారు ఇప్పుడు తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేయవచ్చని, వారి మాటలు నమ్మవద్దని కార్మికులను హెచ్చరించారు."కష్టమైనా, నిష్ఠూరమైనా ఉన్నది ఉన్నట్టు చెప్పాల్సిన బాధ్యత నాపై ఉంది. ఆర్టీసీ కార్మికులు నన్ను నమ్మండి. నమ్ముకున్న మీకు నేను అండగా ఉంటాను" అని రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు.

## పశ్య కన్నమ్మ మృతి కి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నేతల నివాళులు



ఖమ్మం,(నేటి శుభోదయ): గురువారం నల్గొండ జిల్లా, హుజూర్ నగర్ లో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ మాతృమూర్తి సిపిఐ సీనియర్ నాయకురాలు, స్వాతంత్ర్య సమరయోధురాలు పశ్య కన్నమ్మ మరణ వార్త తెలిసిన వెంటనే అఖిల భారత రైతు సంఘం జాతీయ సమితి సభ్యులు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు హుజూర్ నగర్ లో గల పశ్య కన్నమ్మ మృతి దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. త్యాగాల కుటుంబాలలో జన్మించిన కన్నమ్మ తెలంగాణ సాయుధ పోరాటానికి ఎంతో తోడ్పాటును అంది ఇచ్చిన గొప్ప నిబద్ధత కలిగిన ధైర్యశాలి కన్నమ్మ అని వారు కొనియాడారు. కన్నమ్మ మరణం పార్టీకి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని వారు



శ్లాఘించారు. కన్నమ్మ జీవితం ఒక ఉద్యమ పోరాట పుస్తకమని వారు తెలిపారు. వారితో పాటు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు, మాజీ జడ్ పి టి సి కొణిజర్ల దొండపాటి రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దొడ్డ వెంకటయ్య, తెలంగాణ రాష్ట్ర కౌలు రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి కోప్పోజు సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, సీనియర్ జర్నలిస్ట్ మాధవరావు యెగినాటి పాల్గొని కన్నమ్మ కి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కన్నమ్మ మృతి పట్ల సంతాపం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం నేతలు కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## ఎర్రవరం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ నిర్మాణానికి దేవభక్తుని విరాళం

### రూ. లక్ష అందించిన కిషోర్ బాబు కుటుంబ సభ్యులు



ఖమ్మం,(నేటి శుభోదయ): సూర్యపేట జిల్లాలోని ఎర్రవరం లో వెలసిన బాల ఉగ్ర లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణానికి బీఆర్ఎస్ ఖమ్మం నగర యువజన విభాగం అధ్యక్షులు , సుడా మాజీ డైరెక్టర్ దేవభక్తుని కిషోర్ బాబు విరాళం అందించారు. ఆలయ



నిర్మాణం కోసం రూ. లక్షను కిషోర్ బాబు తన భార్య దేవభక్తుని విజయతో కలిసి ఆలయ కమిటీ సభ్యులు పోలెబోయిన అబ్బురాములు, సుల్తాని వెంకటేశ్వర్లు, సుల్తాని వీరబాబులకు గురువారం అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ కిషోర్ బాబు దంపతులను పట్టు వస్త్రాలతో సత్కరించి, దేవుని తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పెర్ల సృజనా పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ప్రభుత్వ పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ మే 1 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ) :పేదల ముఖంలో నవ్వు చూడాలని, వారి ఆర్థిక ఇబ్బందులు తొలగించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నారని గుడివాడ శాసన సభ్యుడు వెనిగండ్ల రాము అన్నారు. గురువారం పట్టణంలోని 23,24 వార్డుల్లో పింఛన్లు పంపిణీ చేసిన అనంతరం వార్డుల్లోని లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి ఆయన భార్య సుఖదతో కలిసి పింఛన్ మొత్తాన్ని అందించారు. అదేవిధంగా వారి సంక్షేమాన్ని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు. వితంతు, వృద్ధాప్య, దివ్యాంగులకు ఆర్థిక భరోసా ఉండేలా పింఛన్లను పెంచినట్లు, ఆ మొత్తాన్ని సకాలంలో వారికి అందించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన మాట నిలబెట్టుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య,పొట్లూరికృష్ణారావు,సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ నగర్ లో మామిడి పండ్ల రైతు బజార్



ఖమ్మం, (నేటి శుభోదయ): ఖమ్మం జిల్లా, నగర వాసులకు కార్బైడ్ రహిత మామిడి పండ్లను అందుబాటులో ఉంచడానికి ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాల మేరకు ఉద్యాన శాఖ, మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో రోటరీ నగర్ నందు



మామిడి రైతు బజార్ ను ఏర్పాటు చేయడం జరిగింది అని ఖమ్మం జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి ఎం వి మధుసూదన్ పేర్కొన్నారు. మామిడి రైతు బజార్లో ఉత్సాహవంతులైన ఆదర్శ రైతులు అందరికీ ఆరోగ్యాన్ని ఇచ్చే కార్బైడ్ రహిత మామిడి , సహజ సిద్దంగా రైపనింగ్ చాంబర్లో మాగించిన



పండ్లను విక్రయించ డానికి అందుబాటులో ఉంచారు. గురువారం మామిడి మార్కెట్ లో బంగినపల్లి, హిమాయత్, చిన్న రసాలు, పంచదార రసాలు, ముంత మామిడి రకాలు, పచ్చడి కాయలు అందుబాటులో ఉన్నవి. ప్రతి రోజు ఉద్యాన అధికారుల పర్యవేక్షణ లో నిర్వహించ బడుతుంది అని తెలిపారు. కనుక ప్రజలు వీధి వ్యాపారుల ప్రాంగణం, రోటరీ నగర్ నందు ఏర్పాటు చేసిన మామిడి రైతు బజార్లో కార్బైడ్ రహిత మామిడి పండ్లు కొనుగోలు చేయగలరని జిల్లా ఉద్యాన అధికారి ఎం.వి.మధుసూదన్ తెలిపారు.

## చాతకొండ 6 వ బెటాలియన్ క్యాంపును సందర్శించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మే 01, (నేటి శుభోదయ ): కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని చాతకొండ 6 వ బెటాలియన్ ను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. ఈ సందర్శన లో భాగంగా కలెక్టర్ నూతనంగా శిక్షణ పొందిన ఎస్ డి ఆర్ ఎఫ్ ( స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ) 100 మంది సభ్యుల



తో కూడిన బృందంతో ముచ్చటించి ఆపదల సమయంలో వారు చేపట్టే చర్యలను మరియు వారి వద్ద ఉన్న పరికరాలను పరిశీలించి వాటిని ఏ విధంగా ఉపయోగించాలో అడిగి తెలుసుకున్నారు. అనంతరం బెటాలియన్ లో నూతనంగా నిర్మించిన ఓపెన్ జిమ్ ను పరిశీలించి తగు సూచనలు చేశారు. బెటాలియన్లు నూతనంగా ఏర్పాటు చేసిన మట్టితో ఇటుకల తయారు (సీ ఎస్ ఈ బి) యంత్రములు పరిశీలించి, ప్రయోగాత్మకంగా మట్టి ఇటుకలతో రోడ్డు తయారీ చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. బెటాలియన్ అభివృద్ధి పనుల గురించి బెటాలియన్ అసిస్టెంట్ కమాండర్ అబ్దుల్ రషీద్ మరియు బెటాలియన్ ఉన్నత అధికారులతో కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు.

## బోనకల్ గ్రామంలో ఘనంగా మే డే మరియు పుచ్చలపల్లి సుందరయ్య జయంతి ఉత్సవాలు

రాథోడ్,(నేటి శుభోదయ): బోనకల్, మే 01 :- 139వ ప్రపంచ కార్మికుల దినోత్సవం "మే డే" కార్యక్రమాలను వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బోనకల్ మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. అలాగే అత్యంత నిరాడంబరుడు, త్యాగధనుడు, సిపిఎం పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మేధావి పుచ్చలపల్లి సుందరయ్య 112వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత బోనకల్ మండల కేంద్రంలోని సిఐటియు ఆఫీస్ వద్ద బోనకల్ మండల సిఐటియు కన్వీనర్ బోయినపల్లి వీరబాబు సిఐటియు జెండాని ఎగరవేశారు, తరువాత బోనకల్ మండల భవన నిర్మాణ రంగం కార్యదర్శి ఎస్కె బుజ్జి మేస్త్రి భవన నిర్మాణ రంగ యూనియన్ జండాను ఎగరవేశారు, జగ్గయ్యపేట ఆటో వర్కర్ స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటో యూనియన్ అధ్యక్షులు ప్రభాకర్ జెండా ఎగరవేశారు అనంతరం వివిధ రంగాల కార్మికులు ర్యాలీగా బోనకల్ గ్రామంలోని సిపిఎం పార్టీ దిమ్మె పై బోనకల్ గ్రామ భవన నిర్మాణ నాయకులు గంగుల శివ మేడే జెండాను ఎగరవేశారు. అనంతరం కార్మికులు ర్యాలీగా





వెళ్లి గ్రామంలోని బొడ్డురాయి సెంటర్ లో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ దిమ్మెపై పార్టీ కార్యదర్శి ఉప్పర శ్రీను జెండాను ఎగరవేశారు అక్కడ పుచ్చలపల్లి సుందరయ్య 112 జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. సుందరయ్య గారి ఫోటోకు సిపిఎం సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు పూలమాలవేసి జోహార్లు అర్పించారు. అనంతరం ఎస్టి కాలనీలో





బోనకల్ గ్రామ మాజీ సర్పంచ్ భూక్యాజాలు మేడే జెండాను ఎగరవేశారు. బోనకల్ మండల కేంద్రంలోని సిపిఎం ఆఫీసు నందు





సుందరయ్య గారి ఫోటోకు చింతలచెరువు కోటేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు గుగులోతు పంతు పూలమాల వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. సిపిఎం ఆఫీస్ పై ఏర్పాటు చేసిన మేడే జెండాను పార్టీ బోనకల్ మండలం కార్యదర్శి కిలారు సురేష్ ఎగురవేశారు. బోనకల్ స్టేషన్ సెంటర్లో పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు పారేపల్లి కొండలు గారి ఇంటి వద్ద ఏర్పాటుచేసిన దిమ్మెపై మేడే జెండాను గుగులోతు పంతు ఎగురవేశారు. ఈ మేడే కార్యక్రమంలో దొండపాటి నాగేశ్వరరావు,గుగులోతు నరేష్, తెల్లాకుల శ్రీనివాసరావు, బిళ్ళ విశ్వనాథం, గద్దె రామారావు, నారపోగు జాన్ సైమన్, చెన్న లక్ష్మాద్రి, గుగులోతు శ్రీను, బొబ్బిళ్ళ పాటి రాజు, భూక్య శ్రీను, గుంటి శ్రీను, మచ్చ గురవయ్య, అంబటి సంపత్, పెయింటర్ రంగా కార్మికులు కన్నకంటి నాగరాజు, ఎరుకల శ్రీను, గ్రామపంచాయతీ కార్మికులు మంద నాగరాజు, అంతోటి రమేష్, తాళ్లూరి వెంకటేశ్వర్లు, గుగులోతు వెంకటేశ్వర్లు, అంతోటి నాగేశ్వరరావు, చింతల వెంకటేశ్వర్లు,మరీదు పుల్లయ్య, ఆటో కార్మికులు భూక్య జ్వాల, భూక్య సైదులు, వెలుగుల సతీష్ మరియు వివిధ రంగాలకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.

## సామ్రాజ్యవాద శక్తుల చేతిలో మగ్గుతున్న శ్రామికవర్గాన్ని రక్షించేది 'ఎర్ర జెండానే'

- ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ 'మేడే'.
- చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మిక, కర్షకులు రాజ్యాధికారంకోసం పోరాడాలి.
- కమ్యూనిస్టులు బలపడితేనే పేదవర్గాలకు న్యాయం.
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.
- కొత్తగూడెంలో రెపరెపలాడిన 'అరుణ పతాక'.
- సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు.
- అరుణమయమైన కొత్తగూడెం పురవీధుల.
- 283 కేంద్రాల్లో ఎగిరిన ఎర్రజెండా.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మే 01,( నేటి శుభోదయ): కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని కార్మిక క్షేత్రాలు, కార్మిక వాడలు, ఉద్యోగ క్షేత్రాలు, బస్తీలు, గ్రామాల్లో ఎర్రజెండా రెపరెపలాడింది. సిపిఐ, అనుబంధ ప్రజాసంఘాలు, ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం నియోజకవర్గ వ్యాప్తంగా 283 కేంద్రాల్లో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయాలు, విద్యానగర్ బైపాస్ రోడ్డు, గ్రామ పంచాయతి కార్యాలయం, ఆటో, హమాలీ, సింగరేణి ప్రధాన కార్యాలయం, రైతుబజార్, భవన నిర్మాణ కార్మికుల అడ్డా తదితర ప్రధాన సెంటర్లలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు మేడే జెండాను ఆవిష్కరించారు, చికాగో అమరవీరులకు నివాలులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ మేడే అని అన్నారు. 1886లో అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పనివిధానంకోసం జరిగిన సమ్మె సందర్భంగా పాలకులు, యాజమాన్యం జరిపిన కాల్పుల్లో మరణించిన కార్మికుల రక్తంతో తడిసిందే ఈ ఎర్రజెండాఅని పేర్కొన్నారు. వారి అమరత్వంతోనే ఎనిమిది గంటల పనివిధానంతోపాటు అనేక కార్మిక చట్టాలు, హక్కులు ఏర్పడ్డాయని, చికాగో అమరుల స్ఫూర్తితో భారతదేశంతోపాటు ప్రపంచ వ్యాప్తంగా జరిగిన ఉద్యమాలకు ఏలికలు దిగిరాక తప్పలేదన్నారు. బ్రిటీష్



రాజ్యంలో, ఆ తర్వాత స్వతంత్ర భారతంలో పోరాడి, త్యాగాలు చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను ఏకమొత్తంగా బిజెపి ప్రభుత్వం రద్దు చేసే కుట్రలకు పాల్పడుతోందని విమర్శించారు. చట్టసభల్లో ఉన్న మందబలంతో కార్మిక, ఉద్యోగ, ప్రజా, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందని, లాభాల్లో నడుస్తున్న సింగరేణి గనులు, రవాణా, టెలికాం, రైల్వే, బ్యాంకులు, ఎలసి, రక్షణ రంగం, ఇస్రో లాంటి తదితర ప్రభుత్వరంగ సంస్థలను కూడా ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడిదారులకు అప్పణంగా కట్టబెట్టిందని విమర్శించారు. ప్రజల కోసం కాకుండా ఆర్థిక బకాసురులకు, ఆర్థిక నేరగాళ్ళగా మోడీ ప్రభుత్వం కొమ్ముకాస్తోందని ఆరోపించారు. కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బంగడుకుంటుందేతప్ప దేశ ప్రజలకు మోడీ ప్రభుత్వం చేసింది శూన్యమని అన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అంతం చేసేలా బిజెపి వ్యవహరిస్తోందని, దీన్ని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని, సామ్రాజ్యవాద శక్తుల చేతిలో మగ్గుతున్న శ్రమకవర్గాన్ని రక్షించేది ఎర్ర జెండానేని అన్నారు. 139వ మేడే స్ఫూర్తితో ప్రజాస్వామ్య రక్షణ, కార్మిక హక్కులు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం కమ్యూనిస్టు పార్టీ నిర్వహించే పోరాటాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, జి నగేష్, కందుల భాస్కర్, భూక్యా శ్రీనివాస్, రత్నకుమారి, పొలమూరి శ్రీనివాస్, దీటి లక్ష్మీపతి, బానోత్ గోవిందు, వంగ వెంకట్, అహీమ్, రమణమూర్తి, నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, మాచర్ల శ్రీనివాస్, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, ధర్మరాజు, యూసుఫ్, నేరెళ్ల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, లక్ష్మి, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి, షాహీన్, బత్తుల సత్యనారాయణ, నేరెళ్ల రమేష్, ఆరెల్లి కృష్ణ, అబ్బులు, జహీర్, విజయలక్ష్మి, సప్పిడి కోటేశ్వరరావు, షమీమ్ తదితరులు పాల్గొన్నారు.

## మే డే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడుదాం

### సామ్రాజ్యవాదం, మతోన్మాదం, కార్పొరేట్ సంస్థలను వేతిరేకించండి. సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం.



రాథోడ్, (నేటి శుభోదయ): చికాగో నగరంలో పెట్టుబడి దారుల తుపాకులకు ప్రాణాలను బలిదానం చేసిన కార్మికుల పోరాట చరిత్రను, త్యాగాలను స్మరించుకుంటూ మే డే పోరాట స్ఫూర్తితో శ్రమ దోపిడీ, అసమానతలు, సామ్రాజ్యవాదం, మతోన్మాదం, కార్పొరేట్ సంస్థలకు వ్యతిరేకంగా కార్మికులు నిరంతరం పోరాడాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పిలుపునిచ్చారు. సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మే డే ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం బోడేపూడీ వెంకటేశ్వరరావు భవనం వద్ద డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, రింగ్ రోడ్డు సెంటర్ వద్ద పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు పార్టీ జెండాలను ఎగురవేశారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని గండగలపాడు, సోమవారం, లాలాపురం, పల్లిపాడు, దిద్దుపుడి, బ్రాహ్మణపల్లి, హనుమాన్ బజార్, సుందరయ్య నగర్, లిలా సుందరయ్య నగర్ లలో సీనియర్ నాయకులు పార్టీ జెండాలను ఎగురవేశారు. అనంతరం డప్పు దళంతో వందల సంఖ్యలో పార్టీ శ్రేణులు సిఐటియూ, పార్టీ జెండాలను ఎత్తుకుని మే డే వర్ధిల్లాలి, ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి నినదిస్తూ వైరా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో భూక్యా వీరభద్రం రిక్షా తోక్కి కార్యకర్తలను ఉత్తేజ పరిచారు. బైకులు, ఆటోలు కూడా భారీగా పాల్గొన్నాయి. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన జరిగిన సభలో భూక్యా వీరభద్రం మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి



కార్మికులను యజమానులకు కట్టు బానిసలుగా మారుస్తున్నారని, పెట్టుబడిదారులు, కార్పొరేట్ సంస్థల లాభాల కోసం 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం ఉగ్ర వాదులు దాడులతో రాజకీయం చేస్తూ మతోన్మాదాన్ని రెచ్చగొట్టి మతాల మధ్య గొడవలను సృష్టించి ప్రజల మధ్య ఐక్యతను దెబ్బ తీస్తుందని విమర్శించారు. లౌకిక తత్వాన్ని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తూ దేశంలో అలజడిని సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను కార్మికులందరూ ఐక్యంగా తిప్పి కొట్టాలని కోరారు. మే డే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై ఐక్యంగా పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, డివిజన్ కమిటీ సభ్యులు దోడ్డపనేని కృష్ణార్జునరావు, తూము సుధాకర్, నాయకులు, హరి వెంకటేశ్వరరావు, గుడిమెట్ల రజిత, బొంతు సమత, గుమ్మా నరసింహారావు, గుడిమెట్ల మోహన్ రావు, అనుమోలు రామారావు, కొంగర సుధాకర్, కామినేని రవి, ఎస్.కె నాగుల్ పాషా, తోట కృష్ణవేణి, షేక్.జమాల్ సాహెబ్, బాజోజు రమణ, బోడేపూడి వీరభద్రం, మల్లెంపాటి వీరభద్రరావు, మల్లేంపాటి రామారావు, మల్లెంపాటి ప్రసాదరావు, పారుపల్లి చంద్రశేఖర్ బాబు, కంసాని మల్లికాంబ, సంక్రాంతి పురుషోత్తమరావు, బెజవాడ వీరభద్రం, పాపగంటి రాంబాబు, యనమద్ది రామకృష్ణ, ఓర్పు సీతారాములు, చింతనిప్పు సులోచన, మాడపాటి మల్లికార్జున్ రావు, మాడపాటి వెంకటి, నూకల వెంకటేశ్వరరావు,అమరనేని కృష్ణ , మాడపాటి రామారావు, భూక్యా విజయ, బత్తుల ప్రమీల, చావా కళావతి, తాటి కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం భీమ్రావు మాల సంఘం కొత్వాల్ గూడ నూతన అధ్యక్షులు నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది







శంషాబాద్ ప్రతినిధి.మే1(నేటి శుభోదయ): శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్తవారు గ్రామానికి చెందిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం భీమ్రావు మాల సంఘం నూతన కమిటీని గురువారం ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీని గ్రామ ప్రజల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. కమిటీ అధ్యక్షునిగా చేవెళ్ల గిరి ఎన్నిక కాగా ప్రధాన కార్యదర్శిగా: చేవెళ్ల రాకేష్.ఎన్నికయ్యారు. కోశాధికారిగా : పిల్లి రాహుల్ కుమార్.ఉపాధ్యక్షులుగా: పత్యారా రాములు , సిద్ధం విజయ్,లను ఎన్నుకున్నారు.చెరుకుల శ్రీనివాస్ ను సంయుక్త కార్యదర్శిగా ఎన్నుకొగా రతి నర్సింహా, చేవెళ్ల రాజేష్, పత్తి నర్సింగ్ రావు, పత్యారా శ్రీనివాస్, పంబాల చంద్రయ్య, పత్యారా శేఖర్, ఆవుల బెంజమేన్,చేవెళ్ల రమేష్, పిల్లి ప్రేమ్ రాజు. పత్యారా ఎలీషా, నవీన్ కుమార్, ఆవుల క్యాలెబ్ పంభాల రాజు,చేరుకుల నర్సింహా, చేరుకుల అంజయ్య, తదితరులు పాల్గొని పెద్దల సమక్షంలో నూతన అధ్యక్షులు ఎన్నుకోవడం జరిగింది.

## మేడే స్ఫూర్తితో భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై పోరాడుదాం

### భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి



(నేటి శుభోదయ) పెద్దపల్లి జిల్లా ప్రతినిధి-02: రామగిరి మండల భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం కార్యాలయము నందు మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..భవన నిర్మాణ కార్మికులు సాధించవలసిన సమస్యలు చాలా ఉన్నాయని, వాటి కోసం నిరంతరం కార్మికులందరం ఐకమత్యంగా పోరాడవలసిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.ఎనిమిది గంటల పని దినం కోసం గతంలో శ్రామికులు పోరాడిన దానికి చిహ్నంగానే మనం మే డే జరుపుకుంటున్నామన్నారు. మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కులకై కలిసికట్టుగా పోరాడుదాం అన్నారు.ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు ఎస్కే షరీఫ్, కుసుమ సురేష్, కొయ్యడ సంపత్, వెంగళ రాములు, జంగిలి తిరుపతి, తన్నీరు విష్ణువర్ధన్, ప్రభాకర్, తదితర కార్మికులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షా ఫలితాలలో రేవతి హై స్కూల్ విద్యార్థులు విజయభేరి






శంకర్పల్లి **(నేటి శుభోదయ):** శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని రేవతి హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు నిన్న విడుదలైన 10 వ తరగతి పరీక్ష ఫలితాలలో ఎం అనూష 593 మార్కులు సాధించి తమ పాఠశాల పేరును మండలంలోనే మొదటి స్థానంలో నిలిపింది. నిన్న విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో రేవతి హై స్కూల్ విద్యార్థులు విజయభేరి మోగించారు. ఎ కోమల్ 572 మార్కులు సాధించింది. జి రామ్ చరణ్ గౌడ్ 567, బి కార్తీక 566, ఎండి మునా వరుణ్ 559, ఎస్ శ్రీవల్లి 559 మార్కులు సాధించారు. మొత్తం 133 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 34మంది విద్యార్థులు 500 పైగా, 64 మంది విద్యార్థులు 415 పైగా మార్కులు సాధించినట్లు కరెస్పాండెంట్ శ్రీనివాస్ తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కరస్పాండెంట్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు అభినందించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, సహకరించిన ఉపాధ్యాయ బృందానికి, తల్లిదండ్రులకు కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ రవికాంత్, అకాడమిక్ డైరెక్టర్ పావని, జోష్ణశ్రీ, ఇన్చార్జి అర్చన, సాంబశివరావు, చంద్రశేఖర్, విప్లవ్, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

## మేడే అమరుల స్ఫూర్తితో ఐక్య పోరాటాలు చేద్దాం

### 8గంటల పని విధానాన్ని కాపాడుకుందాం



ఇబ్రహీంపట్నం మే 1( నేటి శుభోదయ): మేడే సందర్భంగా యాచారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఎర్రజెండాలు ఎగరవేసిన కామ్రేడ్స్ మేడిపల్లి , కొత్తపల్లి, చౌదర్పల్లి, గుంగల్, చింతపట్ల, చింతుల్ల ,నల్లవెల్లి ,మాల్ , తమ్మలోని గూడ, నంది వనపర్తి, మిషన్ భగీరథ కేంద్రం దగ్గర, క్రీడ వ్యవసాయ కేంద్రం దగ్గర, ఆటో ట్రాన్స్పోర్ట్ యూనియన్, గ్రామపంచాయతీ యూనియన్, భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ మరియు సిఐటియు జెండా ఆవిష్కరించడం జరిగింది.అనంతరం యాచారం మండల కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించి సిపిఎం పార్టీ సిఐటియు జెండాలను ఆవిష్కరించి సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పగడాల యాదయ్య గారు హాజరై జెండా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ అమెరికా దేశం చికాగో నగరంలో 1886 సంవత్సరం మే 1న పని గంటల కోసం కార్మికులు చేపట్టిన సమ్మె సందర్భంగా ఆనాటి పాలకుల ఆదేశాలతో చికాగో నగరంలోని జరిగిన పోరాట ఫలితంగానే ఈరోజు కార్మికులు హక్కులను సాధించుకుంటున్నారు అని అన్నారు

# శంషాబాద్ లో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా సైడబ్ల్యూసి విస్తృత సాయి సమావేశం

శంషాబాద్ ప్రతినిధి.మే1(నేటి శుభోదయ): కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా విస్తృత స్థాయి సి డబ్ల్యూ సి సమావేశం శంషాబాద్ లో గురువారం నిర్వహించారు. ఈ సమావేశం రాజ మల్ల సిద్దేశ్వర తో పాటు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కిచెన్నా గారి లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లని నరసింహారెడ్డి, మధు యాష్కి గౌడ్, ఎమ్మెల్యే మల్లారెడ్డి రంగారెడ్డి, ఇన్చార్జి కార్పొరేషన్ చైర్మన్ ల తో కలిసి పాల్గొనడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు జిల్లా సి డబ్ల్యూ సి సమావేశాన్ని నిర్వహించినట్లు నేతలు పేర్కొన్నారు. సమావేశంలో పార్టీ





అనుసరించాల్సిన తీరు అలాగే భవిష్యత్తు కార్యశరణ పై నేతల సమక్షంలో కులం కుశంగా చర్చించారు. రంగారెడ్డి జిల్లాలో పార్టీ ప్రతిష్ట ఎక్కడ దెబ్బ తినకుండా ఎదిగే విధంగా తీసుకోవాల్సిన చర్చలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. ఈ ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అనుసరించిన వ్యూహాలను భవిష్యత్తు కార్యచరణ పై నాయకులు చర్చించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను దశరవారీగా అమలు చేస్తున్న విషయాన్ని ప్రజల్లోకి లోతుగా తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకుడు కార్యకర్తపై ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. టిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్పై బురదజల్లే ప్రయత్నాలను తిప్పికొట్టాలని ఈ సందర్భంగా సమావేశం సందర్భంగా తీర్మానించారు. ఉచిత సన్న బియ్యం,ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల విద్యుత్తును వాడిన వారికి ఎలాంటి బిల్లు లేకుండా ఉచితంగా విద్యుత్ సరఫరాను అందజేయడం. కాంగ్రెస్ ఐ కమాండ్ సూచనలు మేరకు తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ సన్న బియ్యం తో పాటు ఇంటికి అవసరమైన సరుకులను సరఫరా చేయడం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. రంగారెడ్డి జిల్లాలో టిఆర్ఎస్ పార్టీని అనగదొక్కి కాంగ్రెస్ ఏ విధంగా ఇంకా అనుకున్న దానికంటే మంచి ఫలితాలు సాధించే విధంగా ఈ విధంగా ముందుకు వెళ్లాలన్న అంశంపై పలువురు పలు సూచనలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్ల పరిపాలన తర్వాత కూడా తిరిగి కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారులకు వస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఉన్న యుద్ధ సన్నద్ధులై ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని నేతలంతా ముక్తకంఠంతో పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లాలో వచ్చే ఎన్నికల్లో ఎవరికి టికెట్లు ఇచ్చిన టిక్కెట్లు అందుకున్న వారిని అత్యధిక మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త నాయకుడు ప్రజలు పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి, నా రాష్ట్ర డైరీ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, శంషాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ పిల్లన గ్రోవి సంజయ్ కుమార్ యాదవ్, సీనియర్ నాయకురాలు సులోచన, గుంటి ప్రవీణ్ (మీట్టు )అశోక్ కుమార్, ధనరాజ్ గౌడ్, పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా మేడే కార్యక్రమం

## పల్నాడు జిల్లా మాచర్ల నియోజక వర్గం మాచర్ల పట్టణంలోని ఏపీ స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ భవనం నందు దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో

పల్నాడు జిల్లా మాచర్ల **(నేటి శుభోదయ):** ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తూ జోహార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మేడే





వర్ధిల్లాలి ,కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దళిత బహుజనసంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ కార్మికులు 8 గంటల పని దినాల కొరకు పోరాడి ప్రాణాలర్పించిన రోజును గుర్తు చేసుకుంటూ వారు కార్మికుల విజయాన్ని, ఐక్యతను చాటుచూ ప్రపంచ కార్మికులందరూ మే 1 తేదీన ప్రపంచ కార్మిక దినోత్సవం జరుపుకుంటారని అన్నారు. ఈదేశంలో కార్మిక హక్కులు చట్టాలను చేసింది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని రాజ్యాంగం కార్మికులకు కల్పించిన హక్కులను చట్టాలను సక్రమంగా అమలు చేయాలన్నారు దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన కార్మిక ఉద్యమం నేటి ప్రపంచవ్యాప్తంగా సాధించిన విజయాలను గుర్తు చేసుకుంటూ మేడే కార్యక్రమం జరుపుకుంటారని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఆర్టికల్ 32 ప్రకారం. స్త్రీ,పురుష భేదం లేకుండా అందరికీ సమానమైన హక్కులు కల్పించి, ఈ దేశంలో కార్మిక శాఖ మంత్రిగా ఆయన అందించిన సేవలు కొనియాడారు. సీనియర్ దళిత నాయకుడు యజ్రయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం కార్మికులను వాళ్ళ చట్టాలను కాల రాశారని కార్మిక శాఖ సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేశారని రాష్ట్రంలో ఉన్న కార్మికులు వలసల వెళ్ళటం జరిగిందని,అందుగ్గాను కార్మికులంతా ఐక్యంగా ఉండి గత ప్రభుత్వాన్ని ఓడించారని అన్నారు ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కార్మికుల యొక్క చట్టాలను హక్కులను అమలు చేయాలని సంక్షేమ బోర్డును కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. మాచర్ల నియోజకవర్గం బిసిమహిళా నాయకురాలు కొరదల జ్యోతి మాట్లాడుతూ కార్మికులంతా ఐక్యంగా మేడే కార్యక్రమం జరుపుకోవడం సంతోషంగా ఉందని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు మహిళా కార్మికుల కోసం వారి హక్కుల కోసం ఎంతో కృషి చేశారని అన్నారు .శ్రీవీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు గురజాల అప్పారావు మాట్లాడుతూ మే 1న కార్మికులంతా ఘనంగా మేడే కార్యక్రమాలు జరుపుకుంటారని చికాగో నగరంలోకార్మికులకు మరణించిన కార్మికులకు గుర్తు చేసుకుంటూ కార్మిక వర్గ పోరాట ప్రథమకు గుర్తుగా ఈ మే డే కార్యక్రమాన్ని కార్మికులంతా జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జమ్మలమడక మాజీ ఎంపీటీసీ పరిమళ రాజారావు,గోపవరపు నలిని తదితరులు పాల్గొన్నారు....

## కారంపూడి లో ఘనంగా జరిగిన మేడే ఉత్సవాలు




పల్నాడు జిల్లా కారంపూడి **(నేటి శుభోదయ):** పాల్గొన్నవారు మాచర్ల నియోజకవర్గం కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి కారంపూడి మండల



కార్యదర్శి షేక్ సైదా పట్టణ కార్యదర్శి సూరె హనుమంతరావు



మండల సహాయ కార్యదర్శి మేకపోతు చిన్న కోటిరెడ్డి మహిళా సమైక్య పల్నాడు జిల్లా కార్యదర్శి ఏకే నాగమణి ఏఐవైఎఫ్ నాయకులు ఏఐవైఎఫ్ నాయకులు జింకల కోటేశ్వరరావు లింగేశ్వరరావు నూర్ హర్షద్ సిపిఐ నాయకులు నూనె వెంకటేశ్వర్లు చల్లా చెన్నయ్య జింకల వెంకటరమణ సైదాబీ గాలం శ్రీనివాసరావు మొదలగువారు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని

### పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుంది



**(నేటి శుభోదయ): 1 మే పల్నాడు జిల్లా వినుకొండ : ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు శ్రీ జీవి ఆంజనేయులు అన్నారు. వినుకొండ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద %ఐచీఖఙ% కార్యాలయంలో కార్మికుల హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ ,మక్కెన మల్లికార్జునరావు మరియు వినుకొండ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీ కొంజేటి నాగశ్రీను రాయల్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు**

## ఇటివల దారుణ హత్యకు గురైన నాగులుప్పలపాడు మండల మాజీ ఎంపీపీ





**(నేటి శుభోదయ):** 1 మే ఉమ్మడి గుంటూరు జిల్లా బాపట్ల : బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ముప్పవరపు వీరయ్య చౌదరి గారి నివాసానికి వెళ్ళి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బాపట్ల పార్లమెంట్ సభ్యులు, లోక్ సభ ప్యానెల్ స్పీకర్ శ్రీ తెన్నేటి కృష్ణప్రసాద్

## కార్మిక హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వం

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి స్వప్న

### సిఐటియుఆధ్వర్యంలో139వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం



ఇబ్రహీంపట్నం మే 1( నేటి శుభోదయ): మేడే సందర్భంగా ఇబ్రహీంపట్నంలో పలుచోట్ల కార్మికులంతా కలిసి ఎర్రజెండాలు ఎగరవేశారు భవిష్యత్తులో కార్మికులందరినీ ప్రయత్నం చేస్తామన్నారు సందర్భంగా సాగర్



రహదారిపై ర్యాలీ చేసి పాషా, నరహరి స్మారక కేంద్రంలో సభ నిర్వహించారు. ఈ మే డే కు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి స్వప్న, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. అమెరికాలోని చికాగో



నగరంలో 1886 మే 1న జరిగిన సమ్మె ఆనాటి పాలకుల కుట్రలు, కుతంత్రాలతో హింసాత్మక ఘటనలో అనేక మంది కార్మికులు మరణించిన వారిని స్మరిస్తూ మే 1వ తేదీని అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. మేడే పోరాట స్ఫూర్తితో 8గంటల పని దినం చట్టం చేయబడిందన్నారు. 139 సంవత్సరాల క్రితం 10 నుంచి 16 గంటల పని దినం ఉంటే దాని తగ్గించేందుకు జరిగిన పోరాటంలో ప్రాణాలను సైతం త్యాగం చేశారు. బీజేపీ ప్రభుత్వం నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన ఎనిమిది గంటల పని విధానాన్ని ఏదో విధంగా వ్యతిరేకిస్తూనే బిజెపి ప్రభుత్వం కార్మికులను మోసం చేస్తుంది అన్నారు భవిష్యత్తులో ఐక్యంగా కార్మికులంతా పోరాడాలని ఉన్నారు

# ఘనంగా మేడే వేడుకలు




దమ్మపేట ప్రతినిధి **(నేటి శుభోదయ):** దమ్మపేట






మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించి ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ యార్లగడ్డ భాస్కరరావు విగ్రహానికి నివాళు లర్పించారు అనంతరం సిపిఐ, ఏఐటియుసి మండల కార్యదర్శి లు మాట్లాడుతూ కార్మికులకు 18 గంటల పని దినాన్ని 8 గంటలకు తగ్గించాలని కార్మికులకు ఎనిమిది గంటల 8 కావాలని 1886లో మే 1న చాలా మంది కార్మికులు పోరాటం తలపెట్టారని వారికి మద్దతుగా నాలుగు రోజుల తర్వాత చికాగో నగరంలో ఏం మార్కెట్లో చాలామంది కార్మికులు పాల్గొని ప్రదర్శన నిర్వహించారని మీ ప్రదర్శనలో పోలీస్ వాళ్ళు కాల్పులు జరిపారని ఈ కాలంలో కొంతమంది కార్మికులు చనిపోవడం జరిగిందని చనిపోయిన కార్మికులకు గుర్తుగా మే 1న కార్మిక దినోత్సవం జరుపుకోవాలని ప్రపంచ దేశాలు ఒప్పందం చేశాయని అందుకే మే ఒకటిన కార్మిక సెలవు దినంగా ప్రకటించారు అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు తంగిలమూడి శివకృష్ణ మండల సహాయ కార్యదర్శి యార్లగడ్డ మణికంఠ బత్తుల సాయి తదితరులు పాల్గొన్నారు

## గ్రామాభివృద్ధి చేసే వ్యక్తే చిరస్థాయిగా ఉంటారు



అవనిగడ్డ, మే 1 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ) గ్రామంలో చేసిన మంచి పనులే స్థిరస్థాయిగా నిలిపోతాయాని, అటువంటి అభివృద్ధి పనులు చేపట్టే వ్యక్తే పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ అని పలువురు పెద్దలు కొనియాడారు.సోషల్ సర్వీస్ విభాగంలో ఈనెల 26వ తేదీన తమిళనాడు హొసూర్ లో క్లారిస్టా ఫార్చ్యూన్ హోటల్ లో ముఖ్య అతిధులు డాక్టర్ హరిదాస్ రిటైర్డ్ జడ్జి డాక్టర్ ఆకుమల్ల నాని, ఉభయ రాష్ట్రాల ఎంబీసీ చైర్మన్ డాక్టర్ కరాటే ఏపీ శ్రీకాంత్ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది. గౌరవ డాక్టరేట్ అందుకున్న సందర్భంగా అవనిగడ్డ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ను అవనిగడ్డ రెవెన్యూ భవనంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు భోగాది సుబ్రహ్మణ్యం, మాజీ రెడ్ క్రాస్ చైర్మన్ వంగల శేషగిరి రావు, ఎస్విఎల్ కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు, మత్తి శ్రీనివాసరావు, నవజీవన్ ఈశ్వర్ రావు, డిప్యూటీ తహసిల్దార్ మండలి కేసవి, రాజనాల వీరబాబు,పంచాయతీ కార్యదర్శి బి.అనిత,ఉపసర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, రెడ్ క్రాస్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధిగా ఎన్నికైన నాటినుంచి గ్రామాభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నానని అన్ని గ్రామాలకంటే పులిగడ్డ గ్రామాన్ని ముందంజలో ఉంచే విధంగా కృషిచేస్తున్నానని అన్నారు. గ్రామప్రజల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు తాను శక్తీవంచన లేకుండా పనిచేస్తున్నానని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి గ్రామప్రజలు ముందుండి కలిసికట్టుగా పనిచేసుకుందామని అన్నారు. అభివృద్ధి పనుల్లో ప్రజల సహకారం ఉండబట్టే తాను డాక్టరేట్ అందుకోగలిగానని అన్నారు. ఈ డాక్టరేట్ తో మరింత బాధ్యత పెరిగిందని, నిత్యం గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించటమే తన కర్తవ్యమన్నారు. గ్రామప్రజల సహ కారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తానని పేర్కొన్నారు.

## ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే అబ్దుల్లాపూర్ మెట్టులోఘనంగా నిర్వహించారు

### అబ్దుల్లాపూర్ మండల్ లో పలు ప్రాంతాల్లో రెపరెపలాడిన ఎర్రజెండా



ఇబ్రహీంపట్నం మే 1 (నేటి శుభోదయ): అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని సిఐటి యు మరియు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో మేడే ఉత్సవాలను నిర్వహించడం జరిగింది. పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీలో మున్సిపాలిటీ కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించి కార్యాలయం ముందు సిఐటియు జెండా, సంఘం అధ్యక్షులు మైసయ్య గారు ఆవిష్కరించడం జరిగింది. ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా నాయకులు కార్మికుల నిర్దేశించి మాట్లాడుతూ కేంద్రాల్లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల హక్కులను కాలరాస్తూ నిర్బంధాలను సృష్టిస్తుందని అన్నారు. అబ్దుల్లాపూర్ మెట్టు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ జెండాను మండల కార్యదర్శి ఏర్పుల నరసింహ ఎగరవేయడం జరిగింది , అదేవిధంగా అనాజ్ పూర్ గ్రామంలో అక్కడి శాఖ సిపిఎం పార్టీ జెండా ముత్యాలు ఎగరవేయడం జరిగింది. అదే గ్రామంలో ట్రాన్స్పోర్ట్ డ్రైవర్ల యూనియన్ అధ్యక్షులు సిఐటియు జెండా ఎగురవేశారు. అదేవిధంగా బాటసింగారం గ్రామపంచాయతీ నందు సిఐటియు జెండా, జాఫర్ కూడా గ్రామపంచాయతీ ముందు, సిఐటియు జిల్లాలు నిర్వహించడం జరిగింది. కవాడిపల్లిలో సిపిఎం జెండాను రంగ వెంకటేశు ఎగురవేశారు.

## ఎమ్మెల్సీ, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గౌరవనీయులు కొణిదెల నాగబాబు మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు, మంగళగిరి మున్సిపల్ మాజీ చైర్మన్



(నేటి శుభోదయ): ఎమ్మెల్సీ, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గౌరవనీయులు శ్రీ కొణిదెల నాగబాబు మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు, మంగళగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ - ఆప్కో మాజీ చైర్మన్ గంజి చిరంజీవి . నాగబాబు గారిని విజయవాడ లో కలిసి తమ సొంత మగ్గాలపై నేసినట్లువంటి పట్టు శాలువాతో చిరంజీవి ఘనంగా సత్కరించారు. పార్టీ బలోపేతం, వ్యవహరించాల్సిన తీరు, చేయవలసిన కార్యక్రమాల గురించి నాగబాబు తో చర్చించారు... అమరావతి ప్రతినిధి

## ప్రపంచ కార్మికులారా ఏకంకండి

### ప్రపంచమంతటా 8:0 గంటల పని విధానాన్ని సాధించిన రోజుగా గుర్తు చేసుకున్నారు



ఇబ్రహీంపట్నం మే 1 (నేటి శుభోదయ): యాచారం మండల పరిధిలోని కురుమిద్ద గ్రామంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించడం జరిగింది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విఫలం అయ్యాయి కేంద్ర ప్రభుత్వం4 లేబర్ కోడ్ల ను వెంటనే విరమించుకోవాలని 8 గంటల పని విధానాన్ని కాపాడుకోవాలి అలాగే కార్మికులకు కనీసమ్ శ్రమకు తగ్గ వేతనాలు ఇవ్వాలని కార్మికులంతా భవిష్యత్తులో ఐక్యంగా పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని మాట్లాడారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య ఎం సురేష్ గోవర్ధన్ సంజీవ మహేష్ విజయ్ కుమార్ శ్రీనివాస్ రమేష్ జగన ఎస్ఎఫ్ఐ శ్రీశైలం వ్యవసాయ కార్మికులు మహిళలు రైతులు పాల్గొన్నారు

## 90% పైగా పెన్షన్లు పంపిణీ చేయడం హర్షణీయం

### 4000 పెన్షన్ తీసుకుంటున్న వృద్ధుల కళ్ళలో ఆనందం కనిపిస్తుంది

### షేక్ హాజీ గౌస్ (ముస్లిం సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు)



మే 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు రాష్ట్రవ్యాప్తంగా 90 శాతానికి పైగా పంపిణీ చేయడం హర్షణీయమని ముస్లిం సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, టిడిపి నాయకులు షేక్ హాజీ గౌస్ అన్నారు. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో పామూరు పట్టణంలోని 268 బూత్ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని పలువురు లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో షేక్ కాజా రహమతుల్లా, ముబీనా మౌలాలి, పత్తు మస్తాన్, ఖాజా మొద్దీన్, బుడంగుంట ప్రభావతి, వాణి, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు

# "పది "లో సత్తా చాటిన భూక్యా మేఘన

### మేఘన చదువుల్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరాలి

### బోనకల్ మాజీ జడ్పీటిసి బానోత్ కొండ



రాథోడ్, (నేటి శుభోదయ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో బోనకల్ మండల కేంద్రానికి చెందిన గిరిజన బిడ్డ భూక్యా మేఘన సత్తా చాటింది. మండల పరిధిలోని చిరునోమల సెంట్ మేరీస్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నది. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 600 పార్కులకు గాను 546 మార్కులు సాధించి సత్తా చాటింది. నిరుపేద కుటుంబంలో పుట్టిన మేఘన తల్లితండ్రులు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. తమ కూతురికి ఇచ్చిన ప్రోత్సాహంతో చదువుపై మక్కువ చూపుతూ సత్తా చాటి ప్రభంజనం సృష్టించింది. తన కలల సాధన విషయంలో మేఘన విజయం సాధించిది. చదువులో రాత్రింబవళ్లు పడిన కష్టానికి ఆశించిన ఫలితం దక్కింది. జీవితంలో ఏ స్థాయిలో నిలవాలనుకుంటుందో అక్కడికి చేరుకునేందుకు ఈ మార్కులు బలమైన పునాది కానున్నాయి.

### ప్రతిభ చాటిన మేఘన మనోగతం ఆమె మాటల్లో చూద్దాం...

అమ్మానాన్న కూలి పనులు చేసుకుంటూ నాకు మంచి ప్రోత్సాహం అందించారని, తల్లి తండ్రి చెప్పిన మాటలను ఏకాగ్రతతో విన్నానని, ఏ రోజు పాటలను ఆ రోజే చదివానని, వాటిని మననం చేసుకోవడంలో బాగా గుర్తుండేవని, నాకు వచ్చిన ఈ మార్కులు ఇంకా తక్కువేనని అయినా సరే తల్లిదండ్రుల ప్రోత్సాహంతో చదివిన ఈ మార్కులు నాకు ముందు ముందు విజయానికి తొలిమెట్టని తెలిపింది. సందేహాలను ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవడంతో నేను మంచి మార్కులు సాధించగలిగానని, నేను ఇంకా మంచిగా చదివి నా తల్లిదండ్రుల కోరికను నెరవేర్చడమే నా లక్ష్యం అని తెలిపింది. ఇంతటి ఉత్తమ ప్రతిభ కనబరిచిన భూక్యా మేఘనను బోనకల్ మాజీ జడ్పీటిసి బానోత్ కొండ శాలువాతో సత్కరించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బానోతు కొండ మాట్లాడుతూ... మేఘన ముందు ముందు ఇంకా చదువుల్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరాలని, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, బోనకల్ గిరిజన కాలనీకి, బోనకల్ గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని అన్నారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో విజయం సాధించిన విద్యార్థులకు మాజీ జడ్పీటిసి బానోతు కొండ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తీర్ణత సాధించని విద్యార్థులను కూడా ఎలాంటి కలత చెందవద్దని ముందు ముందు మీరు ఇంకా విజయాలు సాధిస్తారని తెలిపారు. మేఘనను సన్మానించిన వారిలో గుగులోతు శ్రీను, భూక్యా సైదా (గూరా?), బోడ కృష్ణ, బానోత్ సాయి తరుణ్, మూడవ పవన్ సాయి, విద్యార్థి మేఘనా తల్లిదండ్రులు ఉన్నారు.

## ఎండాకాలం.. ఆరోగ్యం పైలం

### డాక్టర్ ఎస్ వికాస్ మండల కేంద్రమైన రేగోడు



మెదక్,జిల్లా: రేగోడ్: మే 01,(నేటి శుభోదయ ప్రతినిధి శ్రీనాథ్ చారి): ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని రేగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ ఎస్ వికాస్ చెప్పారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని వేసవి ఉష్ణోగ్రతలు అమాంతం పెరిగాయి. రేగోడ్ మండలంలో 41 డిగ్రీలు దాటి నమోదవుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచే ఎండకు బయటకు రావాలంటే జనం జంకుతున్నారు. తేమ శాతం తగ్గిపోవడంతో ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. వేడి తీవ్రత వడదెబ్బకు దారి తీసే ప్రమాదముంది. చాలామంది జాగ్రత్త లు పాటించాలని కోరారు

### దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు ఇలా చేయాలి

వేసవిలో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు ఆహారం, జీవన శైలిలో మార్పులు చేసుకోవాలి. పండ్లు, కూరగాయలు, తేలికపాటి ఆహారం తీసుకోవాలి. నిత్యం తగినంత నీరు తాగాలి. పొగ, మద్యం తాగడం వల్ల ఆరోగ్యంపై ప్రభావం ఉంటుంది. రక్తపోటు, మధుమేహం, గుండె, ఊపిరితిత్తుల సంబంధిత ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ నివారణ చర్యలు తీసుకోవాలి. ఒత్తిడిని తగ్గించుకునేందుకు ధ్యానం, యోగా అభ్యాసం చేయాలి. నిద్ర సరిపోయేలా చూసుకోవాలి. శ్వాస సంబంధిత బాధితుల్లో ధూళి, పొగ, రసాయనాల కారణంగా ఊపిరితిత్తులు బలహీనపడే ప్రమాదం ఉంది. బహిరంగ ప్రదేశాల్లో ఎక్కువ సమయం గడపకుండా జాగ్రత్తపడాలి. తప్పనిసరైతే మాస్క్ లు ధరించాలి. వేడి, పొడి వాతావరణం ఉన్న ప్రాంతాల్లో ఎక్కువ ఉండకూడదు. ప్రాణాయామాలు వంటివి చేయడం ద్వారా ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచుకోవాలి.తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

## పైలేరియా వ్యాధి గ్రాస్తులకు చికిత్సా మరియు ఉపశమన చర్యల అవగాహనా శిబిరం



విస్సన్నపేట:నేటిశుభోదయ (ప్రతినిధి కమలాకర్): కృష్ణాజిల్లా వైద్యాధికారిని డాక్టర్ సుహాసిని మరియు జిల్లా మలేరియా అధికారి వారి ఆదేశాలు అనుసరించి తెల్లదేవరపల్లి పిహెచ్ సి పరిధిలో గల విస్సన్నపేట మరియు చుట్టుపక్కల గ్రామాలకు పైలేరియా శానిటేషన్ కి కిట్లు పంపిణీలో యంయండిపి డాక్టర్ శ్రీనివాసరావు మరియు విస్సన్నపేట సర్పంచ్ నాగ మల్లేశ్వరి సబ్ యూనిట్ అధికారి ఎస్ కె బాబావలి,మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దండే సురేష్ ఇక లేడు..

### సురేష్ మృతి పార్టీకి తీరనిలోటు..

### సురేష్ పార్థీవ దేహానికి బీఆర్ఎస్ నాయకులు వై. రవీందర్ యాదవ్ ఘన నివాళులు



కేశంపేట(నేటి శుభోదయ): షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం కొత్తపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త దండే సురేష్ బుధవారం రోజున జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు వై. రవీందర్ యాదవ్ వారి స్వగృహానికి వెళ్ళి, పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశి, వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సురేష్ మృతి పార్టీకి తీరనిలోటు అని విచారం వ్యక్తం చేశారు. వారి వెంట మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్, నాయకులు జమాల్ ఖాన్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు గణేష్ గౌడ్, సాజిద్, నరేష్, పర్వేజ్ తదితరులు ఉన్నారు.

## ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్బంగా పండ్ల పంపిణి



నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా పట్టణ రిటైల్ బట్టల గుమస్తా ల సంగం అధ్యక్షులు జడే సంతోష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జెనరల్ దవాఖాన లో రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో సెక్రటరీ యంజలా రాజు, ఉప అధ్యక్షులు మూఢ రవి, గౌరవ అధ్యక్షులు గంగాధర్. క్యాషియర్ న్యాల్కల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## మే డే స్ఫూర్తితో కార్మికుల హక్కులకై ఉద్యమించాలి. - సయ్యద్ హనీఫ్



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి పామూరు): మే డే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో



జెండా ఆవిష్కరణలు నిర్వహించారు. గురువారం ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా కార్మికులు పండుగ దినాన్ని నిర్వహించుకున్నారు.అనుబంధ సంఘాల జెండా ఆవిష్కరణలు, ర్యాలీ డప్పులతో, కార్మికులు ఆనందోత్సవాలతో జరిపారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే ను నెల్లూరు రోడ్డులోని ఆటో స్టాండ్ కార్మికులు కేకును స్టాండ్ నాయకులు సయ్యద్ హనీఫ్, ఖాదర్బాషా కట్ చేసి మిఠాయిలు పంచారు.సివిల్ సప్లై కార్మికులు జండా ఆవిష్కరణ బి శ్రీను ఎం శ్రీను ఆవిష్కరించారు.కార్మికులకు స్వీట్లు,మజ్జిగ పంపిణీ చేశారు. ఆర్టీసీ పోస్టర్స్ యూనియన్ కార్మికుల జెండాను ఎస్ పిచ్చి రెడ్డి ఆవిష్కరించారు. మంచినీరు ప్యాకెట్లు అందజేశారు మేడే కార్మికులను ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకులు సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ.. చికాగో నగరంలో అమరుల స్ఫూర్తితో కార్మికులు ఐక్య ఉద్యమాలతో కార్మిక హక్కులు చట్టాలు కాపాడుకోవాలని మే డే సందర్భంగా పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కుల, కాలరాస్తుందని పారిశ్రామికులకు పెట్టుబడిదారులకు కార్మికులు ఎట్టి బానిసలుగా మార్చే కార్మిక కోడ్స్ తెస్తుందని




కార్మికులకు ఐక్యమై విటిని వెనక్కు నెట్టాలని పని గంటలు దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతుందని 12 గంటలు పని విధానాన్ని అమలు చేయాలని పాలకులు, కార్పొరేట్లు ప్రయత్నాలు జరుగుతున్నాయని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు పామూరు పట్టణంలో సిఐటియు అనుబంధ సంఘాల మేడే భారీ ర్యాలీ నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కొమ్మలపాటి మాల్యాద్రి మాట్లాడుతూ.. మే నెల20వ తేదీన జరగబోయే సార్వ త్రిక సమ్మెను మేడే స్ఫూర్తితో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఆటో యూనియన్ నాయకులు నారాయణ ప్రతాప్, మురళి, రాజ్యం, రజియా, రాజ్యలక్ష్మి, ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి సతీమణి అమ్మలాంటి గుణం



ఖమ్మం,**(నేటి శుభోదయ):** వేడి వేడి అన్నంలో కాస్తంత ఆవకాయ పచ్చడి, నెయ్యి వేసుకొని తినడం తెలుగు రాష్ట్రాల ప్రజలకు అలవాటు. అందుకే వేసవి కాలం వచ్చిందంటే చాలు చాలామంది తమ అమ్మగారింటి నుంచి వచ్చే ఆవకాయ పచ్చడి కోసం ఎదురు చూస్తుంటారు. ఇదంతా ఎందుకంటారా..? అమ్మగారింటి నుంచి ఆవకాయ పచ్చడి రావడం సహజం, కానీ అదే ఆవకాయ పచ్చడి మంత్రి పొంగులేటి



శ్రీనివాసరెడ్డి సతీమణి చేతుల మీదుగా తయారై మనం తినే పల్లెంలోకి వస్తే ఆ సంతోషమే వేరు కదా! ఈ విషయంలో తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీసుకు వచ్చే అభిమానులు, ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు అదృష్టవంతులనే చెప్పాలి. ఇంతకీ విషయమేమిటంటే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి మాధురికి అమ్మలాంటి మనసు ఉందని ఆయన ఆఫీసుల్లో పనిచేసే సిబ్బంది చెబుతుంటారు. ఏటా వేసవి కాలం వచ్చిందంటే చాలు స్వయంగా మాధురి క్వింటాళ్ల కొద్దీ మామిడికాయ పచ్చళ్లు తయారు చేయిస్తారు. ఈ పచ్చళ్ల తయారీలో ఆమె కూడా స్వయంగా పాల్గొంటారు. మామిడి తురుము పచ్చడి, సన్న ముక్కల పచ్చడి, లావు ముక్కల పచ్చడి, అల్లం మామిడి పచ్చడి వంటి రకరకాలుగా మొత్తం పది రకాల మామిడి కాయ పచ్చళ్లు తయారు చేయిస్తుంటారు. ఇలా తయారైన పచ్చళ్లను ఏం చేస్తారో తెలుసా?



మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయానికి వివిధ పనుల కోసం వచ్చే ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు, నాయకులకు మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేస్తుంటారు. ఆ సందర్భంగా మంత్రి సతీమణి మాధురి చేతుల మీదుగా తయారైన మామిడి కాయ పచ్చడిని కూడా వడ్డిస్తుంటారు. అంతేకాదు పొంగులేటి కుటుంబానికి చెందిన రాఘవ కన్ స్ట్రక్షన్స్, క్యాంపు ఆఫీసు, హైదరాబాద్ లోని తమ ఆఫీసుల సిబ్బందికీ జాడీల కొద్దీ పచ్చళ్లు పంపిస్తుంటారు. మరికొన్ని జాడీల పచ్చళ్లను తమ వియ్యంకుల కుటుంబాలకు, సమీప బంధువులకు కూడా పంపిస్తుంటారు. ఇలా ఏటా పచ్చళ్ల తయారీ ప్రక్రియను మంత్రి సతీమణి మాధురి ఎన్నో ఏళ్లుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు.

## జర్నలిస్టుల సేవలు అభినందనీయం.... ట్రాఫిక్ ఏసిపి నారాయణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** జర్నలిస్టులు చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని నిజామాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నారాయణ అన్నారు.ప్రతి యేటా వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలి వేంద్రాలు ఏర్పాటు చేయడం ఆదర్శనీయమన్నారు నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఏసీపీ నారాయణ ప్రారంభించారు.జిల్లాలో ఎండలు మండుతున్నాయని వివిధ పనుల కోసం నగరానికి వచ్చే ప్రజలు మంచి నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు.వేసవి దప్పిక తీర్చేందుకు జర్నలిస్టుల తరహాలో స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావాలని పిలువునిచ్చారు.. మైనర్ డ్రైవింగ్ పై నిరంతరం స్పెషల్ డ్రైవ్ లు ఉంటాయని పేరెంట్స్ తమ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు.మైనర్ లకు వాహనాలు ఇస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు.....

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



(నేటి శుభోదయ)పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,మే 02: ప్రభుత్వ ఇటీవల విడుదల చేసిన పదవ తరగతి, ఇంటర్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక అభినందనలు తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇటీవల ఫలితాలు పొందిన మంథని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల/కళాశాల, మైనారిటీ బాలికల గురుకుల కళాశాల 10వ తరగతి , ఇంటర్ విద్యార్థులు కలిసారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.మంథని లోని సాంఘిక సంక్షేమ గురుకుల



పాఠశాల 10వ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించిందని, అత్యుత్తమ మార్కులు సాధించిన ఎం అజయ్ కుమార్ 573, ఆర్ అభినవ్ 566, ఆర్ కౌశిక్ భార్గవ్ 563,పి .చందు 561,డి.శివ చరణ్ తేజ 558 మార్కులు విద్యార్థులను, ఫలితాలు రావడానికి కష్టపడ్డ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల బాలురు (మంథని) 96% ఉత్తీర్ణతతో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు పేర్కొన్నారు. జె, శ్రీనివాస్ ఎంపీసీ 983 మార్కులు, జే సంతోష్ 963 అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, ఫలితాలు రావడానికి కృషిచేసిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.ఇంటర్ పరీక్ష ఫలితాల్లో మంథని లో ఉన్న బాలికల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో 93% విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించారని , మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం టాపర్లుగా నిలిచిన విద్యార్థులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్, మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అస్మా జబీన్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఏడాది మార్చికల్లా గుడివాడలో ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అంకితమిస్తాం

### మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలసౌరి

### ఎమ్మెల్యే రాము కూటమి నేతలతో కలిసి రైల్వే గేట్లపై ప్లే ఓవర్ నిర్మాణ పనులు పరిశీలించిన ఎంపీ

### చిరకాల సమస్యను పరిష్కరిస్తున్న ఎంపీకు గుడివాడ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ మే 1 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): గుడివాడకు కీలకమైన రెండు రైల్వే గేట్లపై ప్లే ఓవర్ నిర్మాణ పనులు వచ్చే ఏడాది మార్చి కల్లా పూర్తి చేసి ప్రజలకు అంకితం ఇస్తామని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరి తెలిపారు. గురువారం గుడివాడ పట్టణంలో రైల్వే గేట్లపై నిర్మితమవుతున్న ఫ్లేవర్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, కూటమి నేతలతో కలిసి ఎంపీ బాలసౌరి పరిశీలించారు. ఈ సందర్భంగా నేషనల్ హైవే అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు ఫ్లై ఓవర్ నిర్మాణ పనుల పురోగతిని వివరించారు. ఫ్లే ఓవర్ నిర్మాణ పనులకు సమస్యలు ఎదురైతే, తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు ఎంపీ సూచించారు. నిర్మాణ పనుల్లో అలసత్వం వస్తే సహించేది లేదని అధికారులకు ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఎంపీ వల్లభనేని బాలసౌరి విలేకరులతో మాట్లాడుతూ ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు సంతృప్తికరంగా జరుగుతున్నాయని, ఇప్పటివరకు 60 శాతం పైగా నిర్మాణం పూర్తయినట్లు తెలిపారు. గుడివాడలోని రెండు రైల్వే గేట్లపై ఫ్లై ఓవర్ నిర్మాణం చాలా ముఖ్యమైనదని, రోజుకు వందసార్లకు పైగా గేట్లు పడడంతో ప్రజలు పడే ఇబ్బందులు తనకు తెలుసని ఎంపీ అన్నారు. ప్రజల సమస్యలను పార్లమెంట్లో ప్రస్తావించి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి దృష్టికి ప్రజల ఇబ్బందులు తీసుకెళ్లి సాధించిన 330 కోట్ల కేంద్ర నిధులు భూ సేకరణతో సహా ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఫ్లై ఓవర్ నిర్మాణానికి ఒకటి రెండు చోట్ల అడ్డంకిగా ఉన్న భూ సేకరణ సమస్యలను అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానన్నారు. ప్రధానంగా రైల్వే గేట్ల వద్ద నిర్మాణాలకు అనుమతుల మంజూరు కూడా త్వరలో పూర్తి కావస్తుందన్నారు. రానున్న పది మాసాలలోపు నిర్మాణ పనులు పూర్తి అవుతాయని, అనంతరం అండర్ పాస్ పనులు కూడా త్వరగతిన మొదలుపెడతామని ప్రజలకు ఎంపీ బాలసౌరి భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ గుడివాడ ప్రజల చిరకాల సమస్యలను పరిష్కరించిన ఎంపీ బాలశౌరికు ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఫ్లై ఓవర్ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టిన ఎంపీ, నిర్మాణ పనులకు ఎదురవుతున్న అడ్డంకులను పరిష్కరించేందుకు ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. నేడు ఫ్లైఓవర్ నిర్మాణ పనులు సంతృప్తిగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు. పర్యటనలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, నేషనల్ హైవే ఏఈ శరత్,ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసరావు,కన్సల్టెన్సీ ఇంజనీర్ నిరంజన్ గుడివాడ పట్టణంలోని కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా క్రీడా రంగానికి నూతన శోభ

### ఖమ్మం పటేల్ స్టేడియంలో సింధటిక్ ట్రాక్

### నేడు భూమి పూజ చేయనున్న మంత్రి తుమ్మల

### అంతర్జాతీయ ప్రమాణాలతో ట్రాక్ నిర్మాణం

### రూ. 8.50 కోట్లతో ట్రాక్ నిర్మాణానికి శ్రీకారం

### క్రీడా సదుపాయాలు దిశగా తుమ్మల అడుగులు

### జాతీయ అంతర్జాతీయ క్రీడలకు వేదిక కానున్న ఖమ్మం

### ఖమ్మం యువత,క్రీడాకారుల్లో ఆనందోత్సాహాలు

ఖమ్మం,**(నేటి శుభోదయ):** ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం నూతన శోభను సంతరించు కొనుంది. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా శుక్రవారం ఉదయం 8 గంటలకు సర్దార్ పటేల్ స్టేడియం వేదికగా అథ్లెటిక్



సింథటిక్ ట్రాక్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. రూ 8.50 కోట్ల వ్యయంతో క్రీడాకారుల యువత కోసం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో ఈ ట్రాక్ నిర్మాణానికి అడుగులు పడ్డాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ ట్రాక్ నిర్మాణానికి కాంగ్రెస్ సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం జాతీయ అంతర్జాతీయ అథ్లెటిక్స్ కు వేదిక కానుంది.



### మౌలిక సదుపాయాల లక్ష్యంగా మంత్రి తుమ్మల అడుగులు

ఖమ్మం జిల్లా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక కృషి చేస్తున్నారు. దీనిలో భాగంగా సర్దార్ పటేల్ స్టేడియం తో పాటు మిగతా స్టేడియాలలో అన్ని మౌలిక వసతులు కల్పనకు చర్యలకు పూనుకున్నారు. ప్ర ప్రదమంగా ఖమ్మం జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంలో సర్దార్ పటేల్ స్టేడియంలో అత్యాధుని హంగులతో జాతీయ ప్రమాణాలతో ఈ సింథటిక్ ట్రాక్ నిర్మాణం చేస్తున్నారు. క్రీడాకారులకు అవసరమైన అన్ని సదుపాయాలను సమకూర్చేందుకు ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నారు.



### క్రీడాకారుల్లో ఆనందోత్సాహాలు

ఖమ్మం జిల్లా కేంద్రంలో కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సింథటిక్ ట్రాక్ వల్ల క్రీడాకారులు మెరుగైన నైపుణ్యాలు మెలకువలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. యువత క్రీడాకారులకు సింథటిక్ ట్రాక్ మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపయోగపడుతుంది. శిక్షణకు వజ్రాయుధం లాంటి ఈ ట్రాక్ లక్షలాదిమంది క్రీడాకారులను తయారు చేసేందుకు ఉపయోగపడుతుందని క్రీడాభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ అంతర్జాతీయ క్రీడలకు వేదిక ఉండే ఈ సింథటిక్ ట్రాక్ అరుదుగా కనిపిస్తుంది. ఖమ్మం నగరంలో దీనిని ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు క్రీడాభిమానులు కృతజ్ఞతలు అర్షద్వానాలు వ్యక్తం చేస్తున్నారు.

### సింథటిక్ ట్రాక్ తో అద్భుత ప్రయోజనం

సింథటిక్ అథ్లెటిక్ నిర్మాణంతో జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడలకు వేదిక కానుంది. అథ్లెటిక్ శిక్షణ, పోటీకి మన్నికైన, స్థిరమైన సురక్షితమైన ఉపరితలాన్ని కలిగి ఉంటుంది. ఇది వేగవంతమైన సమయాలకు, గాయాల ప్రమాదాలను తగ్గిస్తుంది. సింథటిక్ ట్రాక్లు అన్ని వాతావరణాలకు అనుకూలంగా ఉంటాయి, కనీస నిర్వహణ అవసరం,వివిధఅథ్లెటిక్కార్యకలాపాల కోసం రూపొందించబడతాయి. సహజమైన అథ్లెటిక్ ట్రాక్తో పోలిస్తే, సింథెటిక్ అథ్లెటిక్ ట్రాక్ అథ్లెట్ల కోసం మెరుగైన ఉపరితలాన్ని సౌకర్యాన్ని సింథటిక్ ట్రాక్ అందిస్తుంది.మట్టి ట్రాక్ లో ప్రాసస్టిక్ చేసుకొని సింథటిక్ ట్రాక్ నందు పోటీలలో పాల్గొనినప్పుడు 1.5 నుంచి 2. సెకన్ల తేడాతో మెడల్స్ కోల్పోవటం జరుగుతుంది. అందువలన సింథటిక్ ట్రాక్ నందు అథ్లెటిక్స్ ప్రాసస్టిక్ తప్పనిసరి. మట్టి ట్రాక్ నందు ప్రాసస్టిక్



చేసుకొని జాతీయ స్థాయి నందు నేరుగా పాల్గొనటం వలన ప్రిలిమినరీ నందు బాగా చేసి ఫైనల్స్ అప్పుడు చేయలేక పతకము కోల్పోవటం జరుగుతుంది. అందువలన జిల్లా స్థాయి నుండి అథ్లెటిక్స్



యొక్క ప్రాసిస్టిక్ కొరకు సింథటిక్ ట్రాక్ తప్పనిసరి అయినది.అంతే కాకుండా సిఎం కఫ్ -2024 లో జరిగిన క్రీడా పోటీలలో రాష్ట్ర స్థాయి లోనే అథ్లెటిక్స్ నందు మన సర్దార్ పటేల్ స్టేడియం నందు శిక్షణ తీసుకున్న క్రీడాకారులు ఎక్కువ (12) బంగారు పతకాలు మన ఖమ్మం జిల్లా వాళ్ళు కావటం గమనార్హం. మన జిల్లా నుండి ఎక్కువ మంది అథ్లెటిక్స్ నందు జాతీయ స్థాయి అంతర్జాతీయ స్థాయి లో పతకములు సాదించుటకు సింథటిక్ ట్రాక్ ద్వారా అనేక అవకాశాలు మెరుగుపడతాయి.

# రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

### – ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### తాలు, తరుగు పేరిట కోతలు పెట్టి రైతులకు ఇబ్బందులు కలిగిస్తే ఉపేక్షించేది లేదు

### ప్రతి కొనుగోలు కేంద్రంలో ధాన్యం శుభ్రపరిచే జల్లేడ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి

### విధుల పట్ల నిర్లక్షం వహించిన రఘునాధపాలెం ఏపియం పై చర్యలకు ఆదేశం

రఘునాథపాలెం మండలంలో క్షేత్రస్థాయిలో పర్యటించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, రఘునాథపాలెం**(నేటి శుభోదయ):** రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోళ్ల పూర్తిచేయాలని, తాలు





ఆకాల వర్షం వచ్చి, చేతికి వచ్చిన పంట నష్టపోతామని కొనుగోలు వేగవంతం చేయాలని కోరారు. ధాన్యం కొనుగోలు పై పలుమార్లు మిల్లర్లతో సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు ఏలాంటి ఇబ్బంది



లేకుండా, తేమ శాతం 17 కి రాగానే సీరియల్ ప్రకారం కాంటా వేసి లారీల ద్వారా ధాన్యం వెంటనే మిల్లులకి తరలించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్, రఘునాథపాలెం మండలంలో పర్యటించారు. పాపటపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మి గ్రామ సమైక్య ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో నిర్వహణ రిజిష్టర్లు, రైతులు తెచ్చిన ధాన్యం తేమశాతం, గన్నీ బ్యాగుల వివరాలు పరిశీలించారు. రైతులతో కలెక్టర్ ఏ రకం ధాన్యం తీసుకువచ్చారని అడిగగా, అర్ఎన్ 1504 తెలంగాణ సోనా రకం వడ్లు తీసుకువచ్చామని రైతులు సమాధానమిస్తూ, పలు సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తేమశాతం తక్కువ వచ్చినా తూకం వేయట్లేదని, తాలు పేరున 6 నుంచి 8 శాతం కోత విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాతావరణం చూస్తే, ఎప్పుడు



కలుగకుండా చూడాలని, నాణ్యమైన ధాన్యం తేమ శాతం 17 రాగానే సీరియల్ ప్రకారం కాంటా వేసి లారీల ద్వారా ధాన్యం సేకరించాలని స్పష్టంగా తెలిపినట్లు, తాలు పేరుతో తరుగు తీస్తే సహించమని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో బోర్డు ఏర్పాటు చేసి టార్పాలిన్ పట్టాలు, గన్నీ బ్యాగులు ఎన్ని ఉన్నాయో, వివరాలు ఉంచాలని, ధాన్యం శుభ్రపరిచే జల్లేడ ఉండాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన విధులో నిర్లక్ష్యం చేసిన రఘునాధపాలెం ఏపిఎం పై తక్షణ చర్యలు తీసుకోవాలని డిఆర్డివో సన్యాసయ్యకు కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, వాతావరణ శాఖ



సూచనలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అకాల వర్షాల వల్ల నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. అవసరమైన మేర గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచామని



అన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటూ పంటకు టార్పాలిన్ కవర్లు కప్పాలని కలెక్టర్ తెలిపారు. తేమ రాగానే ధాన్యం కాంటా వేయాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటి కప్పుడు ఓపిఎంఎస్ లో నమోదు చేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన 24 గంటలలో రైస్ మిల్లులకు తరలించాలని, అవసరమైన వాహనాలు సన్నద్ధం చేసుకోవాలని ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతులకు ఇబ్బందులు లేకుండా, సాఫీగా కొనుగోలు ప్రక్రియ కొనసాగేందుకు, నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం రెగ్యులర్ గా చెక్ చేయాలని, తాలు లేకుండా ప్యాడీ క్లీనర్ ద్వారా శుభ్రం చేయాలని, నాణ్యత ప్రమాణాలు రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం తరలింపు సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ సమస్యలు రాకుండా ముందస్తుగా ప్లానింగ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని సూచించారు. రవాణా సమస్య రాకుండా అవసరమైన లారీలు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు . ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డేటా ఎంట్రీ చేయాలని అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట మండల వ్యవసాయ అధికారి శివకుమార్, అంజలి రైతులు, సంబంధిత అధికారులు తదితరులు వున్నారు.

## జనగననతో పాటు కులగనన ఒక చారిత్రాత్మక నిర్ణయం





**– అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి ఆధ్వర్యంలో నిఖిల్ సాయి చౌరస్తా లో నిర్వహించిన ప్రధానమంత్రి మోదీ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రధానమంత్రి నరేంద్రమోది చిత్రపటానికి, రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి చిత్రపటానికి, ఎంపీ అరవింద్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు భారతదేశ జనగననతో పాటు కులగనన చేయాలనీ ఒక చరిత్రత్మక నిర్ణయాన్ని కేంద్ర మంత్రి మండలి తీసుకోవడం దేశ ప్రజలందరు హర్షించదగ్గ విషయం అన్నారు.కేంద్ర ప్రభుత్వం నిర్వహించే జనగనన - కులగనన ఆధారంగా దేశంలో అన్ని వర్గాల ప్రజలకు లబ్ది చేకూరుతుందని తెలియజేసారు.దేశ భద్రత విషయంలో ఈ దేశ పౌరులు ఎంతమంది, పక్క దేశాలైన పాకిస్తాన్, బాంగ్లాదేశ్ వివిధ దేశాల నుండి వచ్చిన అక్రమ చొరబాటుదార్లు, రోహింగ్యలు ఎవరనేది పూర్తి లెక్కలు తెలుతాయి అని అన్నారు. కేంద్ర మంత్రిమండలి తీసుకున్న నిర్ణయానికి దేశ ప్రజలు, మేధావులు అందరు హర్షం వ్యక్తం చేస్తుంటే కాంగ్రెస్ మాత్రం ఈ విజయం మాదే అంటు గొప్పలు చెప్పుకునే సిగ్గు మాలిన పని చేస్తుంది అన్నారు.దేశాన్ని 60 ఏళ్ళు కాంగ్రెస్ పరిపాలించిన సమయంలో ఎందుకు దేశమంతట కులగనన నిర్వహించలేదని ప్రశ్నించారు దీనికి రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. తెలంగాణలో నిర్వహించిన కులగనన ఒక తప్పుల తడక అని అన్నారు ఒక సామజిక వర్గాన్ని సంతృప్తి పరిచి బీసీలకు అన్యాయం చేసారన్నారు, తెలంగాణాలో నిర్వహించిన కులగనన చెత్త బుట్టలో వేయడానికే ఉపయోగ పడుతుందని, కాంగ్రెస్ నాయకులే దాన్ని తగలపెట్టిన విషయాన్నీ గుర్తు చేసారు.దేశవ్యాప్తంగా కేంద్రం నిర్వహించే జనగనన - కులగనన పరదర్శకంగా ఉంటుందని దేశంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడేల అందరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేల, అందరికి సమాన హక్కులు, రిజర్వేషన్స్ అందించడానికి ఇది ఒక మైలు రాయిల ఉపయోగపడుతుందని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు,కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టపగలే దారుణ హత్య





పులిచెర్ల, మే 1 ,(నేటి శుభోదయ)– తిరుపతి జిల్లా పాకాల మండలం కృష్ణాపురం సమీపంలో దామలచెరువుకు చెందిన వ్యాపారి అశోక్ కుమార్ దారుణ హత్యకు గురయ్యాడు. వ్యాపారి అశోక్ కుమార్ భార్య అనిత కుమారి చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఫార్మసిస్టుగా విధులు నిర్వహిస్తున్నది. వ్యాపారి అశోక్ కుమార్ గురువారం ఉదయం భార్య అనిత కుమారిని ద్విచక్ర వాహనంలో కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో వదిలి,తిరిగి ద్విచక్ర వాహనంలో అశోక్ కుమార్ దామలచెరువు కు బయలుదేరాడు. మార్గమధ్యంలో కృష్ణాపురం రోడ్డు వద్ద గుర్తుతెలియని వ్యక్తులు కారులో రోడ్డుపై వేచి ఉన్నారు. వ్యాపారి అశోక్ కుమార్ రాకను గమనించి గుర్తు తెలియని వ్యక్తులు అశోక్ కుమార్ పై రాయితో విసిరి వేయడంతో కింద పడిపోయాడు హుటాహుటిన కారులో ఉన్న వ్యక్తులు అశోక్ కుమార్ ను హత్య చేశారు. సమాచారం అందుకున్న పాకాల సీఐ సుదర్శన ప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. హత్యకు కలకరణాలు పోలీసుల విచారణలో తెలియవలసి ఉన్నది.

## శ్రామికులే లేకపోతే దేశ నిర్మాణం లేదు

### ఎంపీ బాలసౌరి, ఎమ్మెల్యే రాము




గుడివాడ, మే 1 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): కార్మికుల శ్రమ శక్తి లేనిదే దేశ అభివృద్ధి ఉండదని ఎంపీ వల్లభనేని బాలసౌరి, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాములు అన్నారు.గురువారం గుడివాడ తాలూకా ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జైన్ సత్రంలో నిర్వహించిన కార్మిక దినోత్సవ మేడే వేడుకల్లో కూటమి నేతలతో కలిసి ఎంపీ బాలసౌరి, ఎమ్మెల్యే రాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎంపీ బాలసౌరి, ఎమ్మెల్యే రాములు మాట్లాడుతూ కార్మిక వర్గాలకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర కీలకమన్నారు. కార్మిక, కర్షక శక్తి లేనిదే సమాజ నిర్మాణం ఉండదన్నారు.సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం శ్రామికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. కార్మిక వర్గాలకు పెద్దపీట వేసేలా కూటమి ప్రభుత్వం కోటి మందికి బీమా సౌకర్యం కల్పించడంతో పాటుగా, వారి అభ్యున్నతికి పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జగన్ హయాంలో కార్మిక వ్యవస్థని నిర్వీర్యం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో కార్మిక వ్యవస్థ తిరిగి ఊపిరి పోసుకుంటుందన్నారు. కార్మిక వర్గాల శ్రేయస్సుకు అన్ని విధాలుగా కృషి చేస్తామని ఈ సందర్భంగా ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఎమ్మెల్యే రాములు ఉద్ఘాటించారు. కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తాళ్లూరి డాల్ఫిన్, కార్యదర్శి పెనుమూడి నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడు గోకరకొండ హరినాథ్,కోశాధికారి మద్దాలి నాగరాజారావు, పెద్ద సంఖ్యలో కార్మికులు, పలువురు కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యాన అధికారుల సంఘం (టిజిహెచ్ ఓస్ )
## రాష్ట్ర అధ్యక్షునిగా గుడిమళ్ల సందీప్ కుమార్ ఎన్నిక

హైదరాబాద్, ఖమ్మం ,**(నేటి శుభోదయ):** ఉద్యాన శాఖ చరిత్రలో మొదటి సారి జరిగిన ఎన్నికల్లో తెలంగాణ గెజిటెడ్ అధికారుల అనుబంధ సంఘం గా గుర్తింపు పొందింది . వారి ఆధ్వర్యంలోనే జరిగిన ఎన్నికలు. రాష్ట్ర అధ్యక్షుని గా గుడిమళ్ల సందీప్ కుమార్, మహిళా అధ్యక్షురాలిగా అనిత శ్రీ విజయం సాధించారు. ఇరువురు ఖమ్మం జిల్లా వాసులే కావడం విశేషం. తెలంగాణ రాష్ట్ర ఉద్యాన అధికారుల సంఘం (టిజిహెచ్ ఓస్ ) రాష్ట్ర అధ్యక్షులుగా



ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం చిన్న మునగాల గ్రామానికి చెందిన గుడిమళ్ల సందీప్ కుమార్ ఎన్నికయ్యారు. ప్రస్తుతం సందీప్ కుమార్ ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఐటీడీఏ (సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ) లో ప్రాజెక్ట్ ఉద్యాన అధికారిగా (పిహెచ్ ఓ) విధులు నిర్వహిస్తున్నారు. సందీప్ కుమార్ గతంలో పదేళ్లపాటు (2013 - 2023) ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వివిధ ప్రాంతాలలో (ఇల్లందు, అచ్యుతాపురం ఉద్యాన నర్సరీ, ఖమ్మం) ఉద్యాన అధికారిగా పని చేసి, రైతుల్లో మంచి గుర్తింపు పొందారు. మహిళా అధ్యక్షురాలిగా ఖమ్మం సాంకేతిక ఉద్యాన అధికారిణి గా విధులు నిర్వహిస్తున్న అనిత





శ్రీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షునిగా సందీప్ కుమార్, మహిళా అధ్యక్షులుగా అనిత శ్రీ ఎన్నికవ్వటం, వీరిద్దరూ జిల్లా వాసులే కావడం గమనార్హం. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, కార్యదర్శి సత్యనారాయణ, ఎన్నికల అధికారి శ్రీరామ్ రెడ్డి, సహాయ ఎన్నికల అధికారి శ్రీ నిష్ ఆధ్వర్యంలో ఉద్యాన శాఖ చరిత్రలో మొట్టమొదటిసారి హెూరా హెూరీగా, ఉత్కంఠ భరితంగా జరిగిన ఈ ఎన్నికల్లో సందీప్ కుమార్ విజయం సాధించారు. తదుపరి తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు చేతుల మీదుగా సందీప్ కుమార్, ఇతర సభ్యులు నియామక పత్రాలు అందుకున్నారు. ఈ ఎన్నికల్లో కార్యదర్శి గా విద్యా సాగర్ (నల్గొండ), సహా అధ్యక్షులుగా అనంత్ రెడ్డి (నల్గొండ), కోశాధికారిగా జలంధర్ (జీడిమెట్ల) గెలుపొందారు. తదనంతరం నూతనంగా గెలిచిన ఉద్యాన అధికారుల సంఘం సందీప్ కుమార్ ఆధ్వర్యంలో టిజిఓ నాయకులు ఏలూరి శ్రీనివాసరావు, సత్యనారాయణ, శ్రీరామ్ రెడ్డి, శ్రీనిష్ తదితరులతో కలిసి ఉద్యాన శాఖ సంచాలకులు యాస్మిన్ బాషా ను మర్యాదపూర్వకంగా కలిసి క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఉద్యాన అధికారుల సంఖ్య ను రెట్టింపు చేయాలనీ, ఉద్యాన విస్తరణ అధికారుల పోస్టులు క్రియేట్ చేసి భర్తీ చేయాలనీ, దీర్ఘాకాలికంగా పెండింగ్ లో ఉన్న పదోన్నతులు చేపట్టాలని, క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న హెచ్ ఓ లకు వాహన సదుపాయం కల్పించాలని వినతి పత్రం ఇచ్చారు. ఈ మేరకు సంచాలకులు ప్రభుత్వం దృష్టికి తెసుకెళ్తా అని సానుకూలంగా స్పందించారు. ఈ మేరకు సందీప్ కుమార్ మాట్లాడుతూ ఉద్యాన అధికారుల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకొని వెళ్తూ, వాటికి పరిష్కారం లభించేలా ప్రయత్నం చేస్తామని, ఉద్యాన అధికారుల సంక్షేమం కోసం ప్రయత్నం చేస్తా అని స్పష్టం చేశారు.



## రాహుల్ గాంధీ గారి ఆలోచనను అనుసరించిన కేంద్ర ప్రభుత్వం

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** ఈ రోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ నిన్నటి రోజు జనగణనలో భాగంగా కుల గణన కూడా చేస్తామని చెప్పి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన తీరు అభినందనియం అని,దేశంలో కులగణనకు కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోవడం అనేది ప్రజల పక్షాన 5 సంవత్సరాలు నిరంతరం కేంద్రం పై ఒత్తిడి తెచ్చిన నాయకులు రాహుల్ గాంధీకే ఈ ఘనత దక్కుతుంది అని అన్నారు. దేశంలో ఎవరి వాట ఎంతనొ వారు తీసుకోవాలని ఆలోచించే వ్యక్తి రాహుల్ గాంధీ,సంపన్నుల కంటే పెదవారి కోసం ఎక్కువ ఆలోచన ఉన్న వ్యక్తి రాహుల్ గాంధీ,దేశ స్వాతంత్యంలో ప్రాణాలు అర్పించిన కుటుంబం నుండి వచ్చిన వ్యక్తిగా దేశంలో కులగణన జరుగుతేనే ఓబీసీలకు న్యాయం జరుగుతుందని నమ్మిన వ్యక్తి రాహుల్ గాంధీ అని అన్నారు.కులగణన చేసే ప్రక్రియలో అన్ని వర్గాల వారి ఆలోచన తీసుకొని దానికి అన్ని రకాలుగా సబ్ కమిటీ ఏర్పాటు చేసి వేలాది మంది నిర్ణయాలు తీసుకొని కులగణనా చేసిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని,అందుకే రాహుల్ గాంధీ దేశంలో కులగణన చేసే ప్రక్రియలో తెలంగాణను రోల్ మోడల్ గా తీసుకోవాలని చెప్పడం జరిగిందనీ,దేశానికే రాష్ట్రాన్ని రోల్ మోడల్ గా చేసిన రేవంత్ రెడ్డి కి సహచర మంత్రి వర్గానికి కృతజ్ఞతఃలు తెలుపుతున్నమ్మనారు. కానీ రాహుల్ గాంధీ కులగణన చేయాలని అన్నప్పుడు చాలా మంది బీజేపీ నాయకులూ కులగణన అవసరం లేదన్నారు అని, ఓబీసీ ల హక్కుల గురించి వారికి జరుగుతున్న అన్యాయాల గురించి తెలియలని కేవలం పేరుకే ఓబీసీగా ఉంది గోల్డెన్ స్పూన్ లో పుట్టిన స్థానిక పార్లమెంటు సభ్యులు అరవింద్ ఇప్పుడు మొకం ఎక్కడ పెట్టుకుంటాడు అని ప్రశ్నించారు. దేశం మొత్తం కులగణన జరగాలని కేంద్రంపై ఒత్తిడి తెచ్చి, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కచ్చితంగా కులగణనా చేసి తీరుతామని చెప్పిన రాహుల్ గాంధీ ఆలోచన ప్రకారం కామారెడ్డి డిక్లరేషన్ లో చెప్పిన విధంగా రాహుల్ గాంధీ ఆలోచన మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన సహచర మంత్రివర్గం తెలంగాణ రాష్ట్రంలో విజయవంతంగా కులగణన పూర్తి చేయడం జరిగిందని అన్నారు.అందుకే కేంద్ర ప్రభుత్వం కులగణన చేసే ప్రక్రియలో తెలంగాణకు రోల్ మోడల్ గా తీసుకోవాలని రాహుల్ గాంధీ చెప్పడం జరిగిందనీ,దేశం మొత్తం కులగణన అమలు చేయడం అనేది రాహుల్ గాంధీ మరియు దేశ ప్రజల విజయమని మానాల మోహన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా తాహెర్ బిన్ హందాన్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఆయన ఆలోచన సరళితో దేశంలో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేశారు.అందులో భాగంగా రాహుల్ గాంధీ ఆలోచన మేరకు ఎవరు ఏమనుకున్నా తెలంగాణలో కులగణన చేసి తీరుతామని రేవంత్ రెడ్డి ఆయన సహచర మంత్రులు కులగణన పూర్తి చేశారు. దాని ఆధారంగా దేశంలో కులగణన చేయాలని,రాహుల్ గాంధీ ఆలోచన గుర్తించి కులగణనా అవసరమని భావించి దేశం మొత్తం కులగనానా చేయాలని కేంద్రం ప్రకటించడం నిజంగా రాహుల్ గాంధీ విజయమని అన్నారు. రాహుల్ గాంధీ మాటలను కేవలం ఎన్నికల కొరకు అని ఎగతాలి చేశారు కానీ ఆయన మాటల ప్రకారమే దేశం మొత్తం కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచించింది అని,కామారెడ్డి డిక్లరేషన్ ఆధారంగా కులగణన చేస్తామని అన్నప్పుడు అందరూ నవ్వినారు కానీ ఇప్పుడు రాష్ట్రంలో విజయవంతనగ్ కులగణన అమలు అయిన తీరు అందరూ అభినందిస్తున్నారు అని అన్నారు.దేశం మొత్తం కులగణన అమలు చేయడం అనేది కాంగ్రెస్ విజయం అని, తెలంగాణ ను దేశ మొత్తం రోల్ మోడల్ చూసే విధంగా చేసిన రేవంత్ రెడ్డికి, ఆయన సహచర మంత్రి వర్గానికి కృతజ్ఞతఃలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి,రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్,జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్,జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులుయాదగిరి,సాయికిరణ్,శివమరియుతదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల రక్షణ కోసం

### మేడే స్ఫూర్తితో ఉద్యమిద్దాం.

### ద్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా పిలుపు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** 139వ మేడే సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్, మున్సిపల్ కార్యాలయం వద్దకు ర్యాలీగా వెళ్లి మేడే జెండా ఆవిష్కరణ, సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టియూసిఐ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నరేందర్ లు మాట్లాడుతూ పనిగంటల తగ్గింపు, మెరుగైన జీవనం కోసం 1886లో అమెరికాలోని చికాగో కార్మికుల పోరాటం, 8మంది అమరుల త్యాగాలతో ప్రపంచ కార్మిక దినం మేడే అవతరించిందన్నారు. ప్రపంచ అభివృద్ధిలో అడుగడుగునా శ్రామికుల త్యాగమే ఉందన్నారు. దేశంలో 47 కోట్ల మంది శ్రమజీవులలో కేవలం ఏడు కోట్ల మందికి మాత్రమే ఉద్యోగ, సాంఘిక భద్రత, తగిన వేతనాలు అందుతున్నాయన్నారు. మిగతా 40 కోట్ల శ్రమజీవులకు సరిపడా వేతనాలు, జీవనభద్రత లేదన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 15 చట్టాలను కేంద్ర ప్రభుత్వం అడ్రస్ లేకుండా చేస్తూ, మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా ఆమోదించి, అమలు చేయాలని చూడడం వల్ల కార్మికులు కట్టు బానిసలుగా మారబోతున్నారని ఆరోపించారు. మేడే స్ఫూర్తితో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులరైజేషన్, సమాన పనికి సమాన వేతనం కోసం, ఉద్యోగ, సామాజిక భద్రత కోసం పోరాడాలన్నారు. 139 వ మేడే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా, పనిగంటల పెంపుదలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియూసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్, ఉపాధ్యక్షులు ఎం.వెంకన్న జిల్లా నాయకులు కిరణ్, రవి, విటల్, లింగం, నాయకులు రాజేశ్వర్ గోవర్ధన్, రాము, సుజాత, యాదమ్మ, శైలజ, శంకర్, శాంతికుమార్, విజయ్, శివకుమార్, హన్మండ్లు, నవీన్, రాజు, పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.గణేష్, పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిబాబా వివిధ ప్రజాసంఘాల నాయకులు గంగాధర్, లింగం, తిరుపతి, నీలా, వెంకటి, నర్సింగరావు, ఇమానుద్దీన్, ప్రవీణ్, రమేష్ మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.




### నేడు ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి చేతుల మీదుగా
## అన్నదాతలకు పనిముట్లు పంపిణీ



యాడికి మే 01 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండల కేంద్రములో మండల పరిషత్ సమావేశ భవనంలో తాడిపత్రి నియోజకవర్గ శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి చేతుల మీదుగా రైతులకు వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యాడికి మరియు పెద్దవడుగూరు రైతులకు రాయితీ ద్వారా అందించే వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి యాడికి మరియు పెద్దవడుగూరు రైతులందరూ హాజరు కావాలని కోరడమైనది.యాడికి మండలంలో 35 మంది రైతులకు 9 లక్షల రూపాయల వ్యవసాయ పనిముట్లు, పెద్దవడుగూరు మండలంలో 62 మంది రైతులకు 16 లక్షల రాయితీతో వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా తెలియజేశారు...

## ఎంపీడీవోకు మీడియా మిత్రులు సన్మానం



పులిచెర్ల,మే 01 ,(నేటి శుభోదయ):- పులిచెర్ల ఎంపీడీవో రాజశేఖర బాబును గురువారం మీడియా ప్రతినిధులు వివిఎన్ఆర్ న్యూస్ సీఈవో నారాయణరావు, వార్త విలేఖరి జయచంద్ర రెడ్డి, ఆంధ్ర పత్రిక విలేఖరి మహేశ్వర్ రెడ్డి, నేటి శుభోదయం విలేఖరి యశ్వంత్ రెడ్డి, వి ఎన్ ఆర్ న్యూస్ ఫోటోగ్రాఫర్ నాగేంద్ర సన్మానించారు. పులిచెర్ల డిప్యూటీ ఎంపీడీవోగా ఉన్న రాజశేఖర్ బాబుకు ఎంపీడీవో గా పదోన్నతి లభించింది. ఈ నేపథ్యంలో ఎంపీడీవో రాజశేఖర్ బాబును మీడియా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఎంపీడీవో రాజశేఖర్ బాబు మాట్లాడుతూ గ్రామ సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని. ప్రభుత్వ పథకాల అమలులో. మీడియా పాత్ర గణనీయమని. ఈ దిశగా మీడియా కృషి చేయాలని సూచించారు.

# ప్రాంగణ నియామకాలలో ఎంపికైన 22 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థులు



ఖమ్మం,(**నేటి శుభోదయ**): ప్రముఖ కంపెనీ ఎక్సెల్ఆర్ సొల్యూషన్స్ కు తమ కళాశాలకు చెందిన 22 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. వివిధ విభాగాలకు చెందిన చివరి సంవత్సర విద్యార్థులకు నిర్వహించిన ఎంపికలలో తమ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరచి ఉద్యోగాలు సాధించగలిగారని తెలిపారు. విద్యార్థులు విలువలతో కలిగిన క్రమశిక్షణతో పని చేయాలని దిశానిర్దేశం చేసారు. హైదరాబాద్ సైబర్ టవర్స్ కేంద్రంగ నడపబడుతున్న ఎక్సెల్ఆర్ సొల్యూషన్స్కు ఫుల్ స్టాక్ డెవలపర్ మరియు క్వాలిటీ అస్యూరెన్స్కు సంబంధించిన ఉద్యోగాలను బుధవారం నిర్వహించామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. రాత పరీక్ష , గ్రూప్ డిస్కషన్స్ ద్వారా ఎంపికలు నిర్వహించగా ఈ.సి.ఈ., సి.ఎస్.ఈ. కు చెందిన 22 మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు రెండు నెలల పాటు శిక్షణను అందిస్తారని, తదనంతరం వార్షిక ఆధాయంగా 3 నుండి 6 లక్షల వరకు అందుకుంటారని తెలిపారు. జావా, పైథాన్ వంటి డిమాండ్ ఉన్న కోర్సులతో పాటు సాఫ్ట్వేర్ టెస్టింగ్కు అంతర్జాతీయంగ ఆధరణ ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ తెలిపారు. సాఫ్ట్వేర్ క్వాలిటీ టెస్టింగ్లో సెలీనియంకు మంచి ఆదరణ ఉందని ఎంపికైన విద్యార్థులు ప్రావీణ్యం సాధించడం ద్వారా మంచి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవచ్చని తెలిపారు. సి.ఎస్.ఈ. నుండి 17 మంది ఫుల్ స్టాక్ డెవలపర్ గా మరియు ఈ.సి.ఈ నుండి 5 మంది విద్యార్థులు క్వాలిటీ అస్యూరెన్స్ సెలీనియం టెస్టర్గా ఎంపికవడం హర్షణీయం అని తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ఎల్ఆర్ సొల్యూషన్స్ బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ ఆర్. అవినాష్ మరియు హెచ్.ఆర్ శిల్ప తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, డాక్టర్ జె. రవీంద్రబాబు, డాక్టర్ యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## యాడికి మండలంలో ఘనంగా 139వ మే డే వేడుకలు



యాడికి ఏప్రిల్ 01 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండల పరిధిలోని చందన గ్రామంలో 139వ మేడే కార్మిక దినోత్సవ వేడుకలను గురువారం సిపిఐ నాయకులు ఘనంగా నిర్వహించారు. సిపిఐ సీనియర్ నాయకులు నీలూరు లక్ష్మయ్య చేతుల మీదుగా జెండాను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్, యాడికి సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు పోరాటానికి సంసిద్ధం కావాలన్నారు.44 లేబర్ కోడ్ కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ చట్టాలుగా తీసుకురావడం దుర్మార్గమైన చర్య అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వద్దే రాముడు సిపిఐ, యువ నాయకులు జూటూరు మహబూబ్ రబ్బాని చందన బిసి రంగప్ప సూరప్ప, ప్రజానాట్యమండలి నరసయ్య, వెంకటేశు ఏపీ పౌర హక్కుల సంఘం నేత ఆదినారాయణ, ఏపీ ప్రగతిశీల కార్మిక సంఘం నేత చెన్నకేశవుడు, తదితరులు పాల్గొన్నారు..

## ప్రధాని మోడీ బహిరంగ సభకు లక్షలాదిగా తరలిరండి

### హోమమంత్రి వంగలపూడి అనిత



విజయవాడ మే 1 ( జజయ్ నారగాని నేటి శుభోదయ ): రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి వస్తున్న దేశ ప్రధాని మోడీ బహిరంగ సభకు రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాదిగా ప్రజలు తరలి రావాలని హెూం మంత్రి వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. ప్రధాని పర్యటన ను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై గురువారం ఉదయం విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామంలోని టిడిపి కార్యాలయంలో కూటమి నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో హెూం మంత్రి మాట్లాడుతూ మే రెండవ తేదీ అమరావతిలో జరిగే ప్రధాని కార్యక్రమానికి 5 లక్షల మందికి పైగా ప్రజల తరలివస్తారని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. గతంలో ప్రధాని మోడీ చేతుల మీదుగా శంకుస్థాపన జరిగిన అమరావతి ని తదుపరి అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం పక్కన పెట్టడంతో మరోసారి అమరావతి నిర్మాణ పనులను ప్రారంభించాల్సి వస్తుందన్నారు. ప్రపంచ దేశాల్లో మేటి రాజధానిగా నిలవాల్సిన అమరావతిని వైసీపీ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో కక్షపూరితంగా వ్యవహరించి నాశనం చేసిందని దుయ్యబట్టారు. వైసీపీ ప్రభుత్వ విధ్వంసానికి విసుగెత్తిన ప్రజలు చరిత్రలో తిరుగులేని మెజార్టీతో కూటమిన్ అధికారంలోకి తీసుకొచ్చారని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి అమరావతి పనులను గాడిలో పెట్టిందన్నారు. అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రెండేళ్లలో అమరావతిని పూర్తి చేస్తామని నమ్మకాన్ని వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో నాయకులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఎన్ని కేసులు పెట్టిన మళ్లీ తెలుగు దేశం పార్టీకే అధికారాన్ని పట్టం కట్టారన్నారు. అమరావతి వస్తున్న ప్రధానికి ప్రజలు ఘన స్వాగతం పలకటం ద్వారా కృతజ్ఞతలు తెలపాలని కోరారు. ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గం లోని అన్ని గ్రామాల నుంచి సుమారు 20వేల మందికి పైగా ప్రజలు ప్రధాని సభకు హాజరవుతారని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. అమరావతి నిర్మాణం పూర్తయితే రాష్ట్రంలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు రావడంతో పాటు పారిశ్రామికంగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి తమ ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు వివరించారు.

## పి హెచ్ ఆర్ సి కార్యాలయంలో ఘనంగా మేడే వేడుకలు



యాడికి మే 01 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండల కేంద్రంలోని కోన రోడ్డు ప్రధాన కూడలిలో ఉన్న పీపుల్స్ హ్యూమన్ రైట్స్ కార్యాలయంలో పి హెచ్ ఆర్ సి నేషనల్ ప్రెసిడెంట్ నాగేంద్ర ఆదేశాల మేరకు గురువారం కార్మికుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.ఈ సంద ర్భంగా పీపుల్స్ హ్యూమన్ రైట్స్ స్టేట్ జనరల్ సెక్రెటరీ గుండా నారాయణస్వామి మాట్లాడుతూ టెక్నాలజీతో పనులు వేగంగా చేసుకోవచ్చు కానీ కార్మికులు శ్రమతో చేయాల్సిన పనులు ఎన్నో ఉన్నాయని , కార్మికులు ఎవరికి వారు అప్డేట్ అయ్యి ఇతర పనులకు వెళ్లే నిత్యం అవసరం అయ్యే ప్లంబర్, ఎలక్ట్రీషియన్, మేస్త్రీ, పెయింటర్ వంటి పనులపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. ఆటోలు, క్యాబ్ డ్రైవర్లు, ఫుడ్, గ్రాసరీ, కొరియర్ డెలివరీ బాయ్స్ ఎవరి స్థాయిలో వారు దేశాభివృద్ధిలో భాగస్వాములు అవుతున్నారని,అందువల్లే మన పనులు అనుకున్న సమయానికి పూర్తవు తున్నాయన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు.మనం ఎంత అభివృద్ధి చెందినా కార్మికులను ఎప్పుడూ చిన్నచూపు చూడ కూడదని ప్రతి ధనవంతుని అభివృద్ధిలో అడుగడుగునా కార్మికుల శ్రమ ఎంతగానో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ విశ్వనాథ్, స్టేట్ జనరల్ సెక్రెటరీ నారాయణస్వామి, డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్, హెల్త్ వింగ్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ రామిరెడ్డి, లక్ష్మీనారాయణ, చంద్రమౌళి, మహేష్, రవి, శివకోటి, శివ ప్రసాద్ ,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు...

# నల్ల చట్టాలు రద్దు చేసే వరకు పోరాటాన్ని ఆపేది లేదు......!

**సిఐటియు నాయకులు బ్రహ్మాచారి, బండారు శరత్ బాబు ఎం బి నర్సారెడ్డి.**

**కార్మికుల ఐక్యతను చాటిన మేడే....**

**సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం, మే 01, (నేటి శుభోదయ): కార్మిక చట్టాలను కాలరాస్తూ హక్కులను తుంగలో తొక్కుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నల్ల చట్టాలు రద్దు చేసేంతవరకు కార్మిక పక్షాన పోరాటాలను ఆపేది లేదని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మాచారి పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు జిల్లా ఉపాధ్యక్షులు ఎం. బి నర్సారెడ్డిలు స్పష్టం చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో మే డే 139 వ వేడుకలను పట్టణవ్యాప్తంగా కార్మికుల అడ్డాల వద్ద అట్టహాసంగా ఆటపాటలతో ఉత్సాహంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని విజయవాడ చెందపాటి లారీ ట్రాన్స్పోర్ట్ కార్యాలయం ముందు చెన్నుపాటి హమాలీల ఆధ్వర్యంలో మేడే వేడుకలను నిర్వహించారు. అనంతరం ఇండస్ట్రియల్ ఏరియాలో మోటర్ మెకానిక్ ఫౌండ్రి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పండ్ల వర్తక సంఘం ఫ్రూట్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఫారెస్ట్ ఆఫీస్ వద్ద అంగరంగ వైభవంగా మేడే ఉత్సవాలను నిర్వహించారు షాప్ ఎంప్లాయిస్ యూనియన్ల ఆధ్వర్యంలో ఆయా కార్మిక అడ్డా ల వద్ద మేడే జెండాలను ఆవిష్కరించారు. ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయం ముందు కార్మికుల జెండాను ఎగరవేశారు శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మే డే సందర్భంగా జెండా ఆవిష్కరించి కార్మికులకు మిఠాయిలను పంచిపెట్టారు. టీఎస్ ఆర్టీసీ ఎస్డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికులు ఆస్పత్రి ఆవరణలో మే డే వేడుకలు నిర్వహించారు సిఐటియు నాయకత్వం హాజరై హక్కుల కోసం ప్రసంగించారు. గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో మేడే వేడుకలను నిర్వహించి హక్కుల కోసం ఉద్యమిస్తామని ప్రతిజ్ఞ పూనారు. భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన కూడలిలా వద్ద మేడే జెండాలను ఆవిష్కరించగా పెద్ద ఎత్తున భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు పెయింటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణవ్యాప్తంగా అన్ని కార్మిక వాడలలో సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన 139 వ మేడే ఉత్సవాలలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు కొనగాని బ్రహ్మాచారి పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు జిల్లా ఉపాధ్యక్షులు ఎం బి నర్సారెడ్డిలు మాట్లాడుతూ చికాగో నగరంలో హక్కుల కోసం ఉద్యమించి తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల రక్తంతో తడిసిన ఎర్రజెండా కార్మికులకు అండ అని స్పష్టం చేశారు. కార్మికులు హక్కుల కోసం పోరాడేందుకు ఐక్యంగా ముందుకు వెళ్లాలని కోరారు. సంఘటిత అసంఘటిత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సిఐటియు రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. కార్మికుల హక్కులను కాలరాసేందుకు కార్మికుల చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం కోడ్లను తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుందని కార్మిక హక్కులను కాల రాసే నల్ల చట్టాలు రద్దు చేసే అంతవరకు కార్మికుల ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. స్కీం వర్కర్లకు కనీస వేతనాన్ని అమలు చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కాక కార్మికుల మిస్మరిస్తుందని ఇచ్చిన హామీ నిలబెట్టుకోకపోతే కార్మికుల ఆగ్రహానికి బలికాక తప్పదని హెచ్చరించారు. భద్రాచలం పట్టణవ్యాప్తంగా నిర్వహించిన ఈ మేడే వేడుకలలో సిఐటియు నాయకులు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారిల్లి సంతోష్ కుమార్ కొలగాని రమేష్ అప్పారి రాము ఎస్ అజయ్ కుమార్ సతీష్ బాబు కార్పెంటర్స్ యూనియన్ నాయకులు అప్పారి రాము మధుసూదనా చారి చాట్ల శ్రీనివాసరావు చెన్నుపాటి యూనియన్ నాయకులు శ్రీను ఫ్రూట్స్ వర్కర్స్ నాయకులు వేల్పూరి రాము బాలాజీ టూరిజం నాయకులు అంబుజీరత్నం గ్రామపంచాయతీ కార్మిక సంఘం నాయకులు రవి రాయల రాములు షాప్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సంతోష్ ప్రభుత్వ ఏరియాస్పత్రి శానిటేషన్ నాయకులు కృష్ణ గీత పెయింటర్స్ యూనియన్ నాయకులు జాకీర్ వేణు భవన నిర్మాణ సంఘం నాయకులు గజ్జల సూర్యరాజు గుమ్మడి నాగరాజు తోపాటు వివిధ స్కీమ్ వర్కర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకలలో శ్రామిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఘనంగా మేడే కార్మికుల దినోత్సవం




పులిచెర్ల, మే 01 ,(నేటి శుభోదయ):- పులిచెర్ల మండలం గొల్లపల్లి దళితవాడలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ జిల్లా కార్యదర్శి బండి పార్వతి ఆధ్వర్యంలో గురువారం మే డే కార్మికుల దినోత్సవం నిర్వహించారు. డిమాండ్స్ ప్రపంచ కార్మిక దినోత్సవం గ్రామీణ కార్మికుల నిరసనోత్సవం, ఉపాధి హామీ చట్టం అమల కోసం గ్రామీణ కూలీలు చేస్తున్న డి మాన్లు. ఉపాధి హామీ చట్టం గ్రామీణ కూలీల అప్పు కచ్చితంగా అమలు చేయాలి జాబ్ కార్డు కుటుంబానికి కాకుండా ప్రతి ఒక్క కార్మికురికి ఇవ్వాలి ప్రతి. ప్రతి ఒక్కరికి ఏడాదికి 200 పని దినాలు డిమాండ్ లెటర్ ప్రకారం కోరిన తేదీలకు పని కల్పించాలి. కోరిన రోజులకు పని కల్పించకపోతే నిరుద్యోగ భృతి చెల్లించాలి. పని వద్ద అన్ని సౌకర్యాలు నీడ తాగునీరు ప్రథమ చికిత్స బాక్స్ పిల్లల కోసం ఆర్య తప్పనిసరి. యంత్రాలు ఉపయోగించకూడదు కాంట్రాక్టర్లకు పనులు ఇవ్వకూడదు. గ్రామపంచాయతీ గ్రామసభల్లో పనుల ఆమో. 7 వా వేతన సంఘం సిఫారసు మేరకు కనీస వేతనం రోజుకు 850 రూపాయలు గా నిర్ధారించాలి. ఎండాకాలం సమ్మర్ అలవెన్స్ పునరుద్ధరించాలి. వారం లోపల వేతనాలు చెల్లించాలి ఆలస్యం అయితే అవరాధ రుసుముతో చెల్లించాలి. మొబైల్ ద్వారా మాస్టర్ వేయడం రద్దు. శ్రమ శక్తి సంఘాలను సంఘానికి ఒక మేట్ పద్ధతి పునరుద్ధరించాలి. సంవత్సరానికి ఒకసారి పనిముట్లు ఇవ్వాలి వేతనంతో పాటు పనిముట్లు పదును భత్యం ఇవ్వాలి. మెటీరియల్ కాంపోనెంట్ 40/శాతం కూలీల వేతనాల నుండి ఇవ్వకూడదు. వడదెబ్బ ఇతర ప్రమాదాలు సంభవిస్తే వెంటనే ఉచిత వైద్య సౌకర్యాలు పాటు పనికి వెళ్ళని రోజులకు వేతనాలు ఇవ్వాలని, మరణ మరణాలు సంభవించిన పనిచేయలేని స్థితికి వెళ్లిన నష్టపరిహారం 10 లక్షలు రూపాయలు ఇవ్వాలి. బంజరు భూములు అభివృద్ధి చేసి ఫలసాయపు చెట్లను పెంచాలి. ఎస్సీ ఎస్టీ మరియు ఇతర ఇతర అసైన్మెంట్ భూములు అభివృద్ధి చేయాలి. పై డిమాండ్స్ పైన ఈ కార్యక్రమంలో మాట్లాడటం జరిగింది ప్రభుత్వంని ఈ డిమాండ్స్ ని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ, మే 01, (నేటి శుభోదయ): పాల్వంచ మండలం, కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనాకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో గురువారంను పురస్కరించుకొని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశముల మేరకు అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవముగా సువర్ణ పుష్పార్చన నిర్వహించబడినది. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించబడినవి. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్ధ ప్రసాదములు స్వీకరించినారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు సిబ్బంది. భక్తులు పాల్గొన్నారు.



### అన్నదానమునకు విరాళములు

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో అన్నదానం నిమిత్తం హయ్యలగిరి వెంకటప్రసాద్, చర్లకు చెందిన అమ్మవారి భక్తులు రూ. 10,116/- లను విరాళముగా అందచేసినారు. పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్ర ప్రసాదమును అందచేసినారు.

## అందరము కార్మికులమే...జిల్లాజడ్జి భరత లక్ష్మీ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయ కుమార్: **(నేటి శుభోదయ):** ప్రభుత్వ కార్మిక శాఖ ద్వారా లభిస్తున్న కార్మిక ప్రయోజనాలను కార్మికలోకం సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్ పర్సన్ జి.వి.ఎన్ భరత లక్ష్మీ విన్నవించారు. మేడే సందర్భంగా జిల్లాకోర్టు ప్రాంగణంలోని న్యాయసేవ సదన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రదానోపన్యాసం చేశారు. పని చేసే విధానంలో తేడాలున్నాయి కానీ పనిలో తేడాలు లేవని ఆమె పేర్కొన్నారు. అన్ని రకాల కార్మికుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని వాటిని కార్మికుల దరికి చేర్చాలని కోరారు. కార్మికులు కష్ట జీవులని వారి కష్టానికి తగిన ప్రతిఫలం అందాలని ఆమె అన్నారు. అదనపు జిల్లాజడ్జిలు ఆశాలత,హరీష లు మాట్లాడుతూ జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్మిక ప్రయోజనాలే పరమావదిగా పని విధానం కలిగి ఉన్నదని తెలిపారు. కార్మికులకు చట్టసంబంధిత విషయాలలో న్యాయవిజ్ఞానాన్ని అందించడానికి మరింత శ్రామిస్తామని న్యాయసేవ సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఉదయ భాస్కర్ రావు తెలిపారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మామిల్ల సాయరెడ్డి, ప్రధాన కార్యదర్శి మానిక్ రాజు ప్రసంగిస్తు న్యాయసేవ సంస్థ సామాజిక సేవల్లో తమవంతు సహకారాన్ని అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్మిక శాఖ అధికారి యోహాన్, సంస్థ పర్యవేక్షకురాలు శైలజ రెడ్డి ,కార్మికులు పాల్గొన్నారు

## గోడ నిర్మాణం వెంటనే చేపట్టాలని ఆదేశాలు ఇచ్చిన దేవాదాయ, పర్యాటక శాఖ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి

### -సింహాచలం ఘటనపై కొనసాగుతున్న త్రిసభ్య కమిటీ విచారణ



విశాఖపట్నం మే 1 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): కాంక్రీట్ వాల్ నిర్మించాల్సి ఉన్నా అప్పటికప్పుడు గోడ కట్టాలని ఆదేశాలు జారీ చేసిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని పలువురు కోరుతున్నారు. దేవదాయ, పర్యాటకశాఖ అధికారులు ఒత్తిడి తెచ్చారని దాని వలనే తాము హడావుడిగా గోడ నిర్మాణ చేపట్టామని కాంట్రాక్టర్ లక్ష్మణరావు పేర్కొంటున్నా ఉన్నతధికారులు నిమ్మకు నీరేతినట్టు కూర్చోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోంది. తక్కువ సమయంలో గోడ నిర్మించలేమని కాంట్రాక్టర్ చెప్పినా నాలుగు రోజుల్లోనే గోడ నిర్మాణం జరిగిందని కాంట్రాక్టర్ లక్ష్మణరావు పేర్కొంటున్నారు. అయిన ఉన్నతాదికారుల్లో ఏ కోశానా తప్పు చేశామనే ఆలోచన కూడా చేయకపోవడం భక్తుల దౌర్భాగ్యం అన్నారు. ఇప్పటికయినా ఉన్నతాధికారులు స్పందించి కాంట్రాక్టర్ పై ఒత్తిడి తెచ్చి గోడ నిర్మాణం ఒత్తిడి తెచ్చిన దేవాదాయ శాఖ, పర్యాటకశాఖ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని మృత్తుల బంధువులు కోరుతున్నారు.

## నేటి తరంలో నాటి కళల కు పునర్జీవం

### వెల్జాల్ గ్రామంలో వీరబ్రహ్మేంద్రస్వామి స్టేజి నాటకం

### అంతరించిపోతున్న కళలకు మళ్లీ పూర్వ వైభవం చేస్తున్న వెల్జాల్ భక్త బృందం



తలకొండపల్లి(**నేటి శుభోదయ**): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల గ్రామంలో కాలజ్ఞాన సహిత శ్రీ ముద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి సంపూర్ణ జీవిత చరిత్ర గురించి వెల్జాల్ గ్రామ భక్త బృందం ఆధ్వర్యంలో స్టేజి నాటకం వేయడం జరుగుతుంది.గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం, నాటకంలో భాగంగా ఇంద్రసభ,పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి జననం బుధవారం,కాలజ్ఞానం, బ్రహ్మంగారి కళ్యాణం, గురువారం సిద్ధప్పను బాధించుట, కలియుగంలో జరిగే అనర్ధాలను బ్రహ్మంగారి కాలజ్ఞానంలో తెలుపడం,జరుగుతుందనిమూడు రోజులపాటు కాలజ్ఞాన సహిత శ్రీ ముద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి సంపూర్ణ జీవిత చరిత్ర గురించి స్టేజి నాటకం వేయడం జరుగుతుందని భక్త బృందం సభ్యులు తెలియజేయడం జరిగింది. భక్తులు మాట్లాడుతూ.. అంతరించిపోతున్న కళ ను మళ్లీ పూర్వ వైభవం తేవాలని ఉద్దేశంతో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి నాటకం వేయడం జరుగుతుందని ప్రస్తుతం ఉన్న ఆధునిక యుగంలో





మన సంస్కృతి సంప్రదాయాలను నేటి తరానికి అందించే విధంగా భక్త బృందం సభ్యులు 30మంది నాటక వేయడం జరుగుతుందని,మూడు రోజులపాటు జరిగే నాటక ప్రదర్శనకు వెల్జల్ గ్రామ ప్రజలు మరియు చుట్టుపక్కల పరిసల గ్రామల ప్రజలందరూ రావడం జరుగుతుందని, పాత్రధారులు పాడిన పాటలను కోరస్ అందించేందుకు చౌదర్పల్లి గ్రామస్తులు రావడం జరిగిందని, ఈ నాటకం వేయడం అదృష్టంగా భావిస్తున్నామని ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలని,తెలియజేయడం జరిగింది.ఈ నాటక ప్రదర్శనలో భక్త బృందం సభ్యులు బాలకృష్ణయ్య, బాలయ్య, శ్రీనివాసులు, కృష్ణయ్య, పాండు గోవర్ధన్,దర్శన్,పాండు, శ్రీరామ్, శ్రీకాంత్,విజయ్, వెంకటయ్య, ఆంజనేయులు, బాలస్వామి,భక్త బృందం సభ్యులు పాల్గొనడం జరుగుతుందని తెలిపారు.

## శ్రీ చక్ర సిమెంట్ ఫ్యాక్టరీలో ఘనంగా మేడే వేడుకలు



**(నేటి శుభోదయ):** 1 మే పల్నాడు జిల్లా కారంపూడి: అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం వేడుకలను కారంపూడి పట్టణ శివారులోని శ్రీ చక్ర సిమెంట్ కర్మాగారంలో గురువారం అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ముందుగా మేడే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీ చక్ర సిమెంట్ యాజమాన్యం వారు మాట్లాడుతూ ఎంతోమంది మహానీయులు రక్తాన్ని చిందించిన త్యాగఫలమే నేడు మేడే జరుపుకుంటున్నామని వారు అన్నారు. మేడే ఒక చారిత్రాత్మక చైతన్య దినమని, చికాగోలో ఉన్న కొంతమంది రక్త తర్పణం చేసి కేవలం తమ దేశంలో ఉండే కార్మికవర్గానికేకాకుండాప్రపంచానికికొత్త వెలుగును అందించార న్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ చక్ర సిమెంట్ యాజమాన్యం ఆధిపతులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీసీఐకి ఊహించని షాక్!

# స్పోర్ట్స్ న్యూస్

## రోబో డాగ్‌తో సునిల్ గావస్కర్



భారత క్రికెట్ నియంత్రణ మండలి కి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఐపీఎల్-2025 సందర్భంగా బోర్డు తీసుకున్న ఓ నిర్ణయం వివాదానికి దారి తీసింది. ఈ క్రమంలో బీసీసీఐకి ఢిల్లీ హైకోర్టు నుంచి నోటీసులు వచ్చాయి. అసలు ఏం జరిగిందంటే.. క్యాష్ రిచ్ లీగ్‌తో ప్రతి ఏటా ఏదో ఒక కొత్త హంగుతో నిర్వాహకులు అభిమానులను ఆకర్షిస్తున్న విషయం తెలిసిందే. తొలుత అంపైర్ క్యామ్.. తర్వాత స్పైడర్ క్యామ్.. తాజాగా రోబో కుక్క.. ఐపీఎల్ బ్రాడ్‌కాస్టర్ల టీమ్‌లో చేరిపోయాయి.

నడుస్తుంది.. పరిగెడుతుంది.. ఎగురుతుంది..

ఏ?ప్రిల్ 13న ఢిల్లీ క్యాపిటల్స్- ముంబై ఇండియన్స్ మ్యాచ్ సందర్భంగా ఈ రొబోటిక్ డాగ్‌ను నిర్వాహకులు పరిచయం చేశారు. "ఐపీఎల్ కుటుంబంలో కొత్త మెంబర్. ఇది నడుస్తుంది.. పరిగెడుతుంది.. ఎగురుతుంది.. అంతేకాదు మనస్ఫూర్తిగా నవ్వుతుంది కూడా! మా ప్రచార కుటుంబంలోని కొత్త మెంబర్‌కు స్వాగతం పలకండి" అంటూ ఓ వీడియోను షేర్ చేశారు. ఇక రిమోట్‌తో ఆపరేట్ చేసే ఈ రోబో కుక్కకు ఏప్రిల్ 20న 'చంపక్'గా నామకరణం చేశారు. ముంబై ఇండియన్స్- చెన్నై సూపర్ కింగ్స్ మధ్య మ్యాచ్ సందర్భంగా ఈ విషయాన్ని నిర్వాహకులు వెల్లడించారు. సామాజిక మాధ్యమాల్లో రోబో డాగ్‌కు తాము ఎంచుకున్న పేర్లలో ఎక్కువ మంది చంపక్‌కే ఓటు వేశారని.. అందుకే దానికి ఆ పేరు పెట్టామని వెల్లడించారు.

'చంపక్' పేరిట పిల్లల కోసం మ్యాగజీన్

అయితే, 'చంపక్' విషయంలో ఢిల్లీ ప్రెస్ పత్రా ప్రకాశన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. 1968 నుంచి తాము 'చంపక్' పేరిట పిల్లల కోసం మ్యాగజీన్ ప్రచురిస్తున్నామని.. అయితే, తమ అనుమతి లేకుండానే తమ ట్రేడ్‌మార్క్ వాడుకున్నారని కోర్టుకు విన్నవించింది. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం ఈ విషయంపై వివరణ ఇవ్వాల్సిందిగా బుధవారం బీసీసీఐకి నోటీసులు ఇచ్చింది. నాలుగు వారాల్లోగా సమాధానంతో తమ ముందుకు రావాలని బోర్డును ఆదేశించింది. తదుపరి విచారణను జూలై 9కి వాయిదా వేస్తున్నట్లు తెలిపింది.

అనుమతి లేకుండా కాగా తమ ట్రేడ్‌మార్క్‌ను ఉపయోగించుకోకుండా బీసీసీఐకి ఆదేశాలు జారీ చేయాలని కక్షిదారు కోరగా.. న్యాయస్థానం మాత్రం ఈ అంశంలో ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేదు. ఈ విషయం గురించి పబ్లిషర్ తరపు న్యాయవాది అమిత్ గుప్తా మాట్లాడుతూ.. రొబోటిక్ డాగ్‌కు చంపక్ అనే పేరును పెట్టడం ట్రేడ్‌మార్క్ వివాదానికి తీసింది. అంతేకాదు సుప్రసిద్ధ బ్రాండ్‌ను.. అనుమతి లేకుండా అదీ వాణిజ్యపరంగా వాడుకోవడం నిబంధనలు ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొన్నారు. దశాబ్దాలుగా చంపక్‌కు ఉన్న పేరును ఇలా తమ వినోద వ్యాపారం కోసం వాడుకోవడం ఎంతమాత్రంసరికాదని పేర్కొన్నారు. ఇక బీసీసీఐ తరఫున న్యాయవాది జై సాయి దీపక్ స్పందిస్తూ.. చంపక్ అనేది ఒక పువ్వు పేరని.. టీవీ సిరీస్‌లోని క్యారెక్టర్‌గా అభిమానులు చంపక్‌ను చూస్తున్నారని పేర్కొన్నారు. అంతేతప్ప మ్యాగజీన్ నుంచి తాము ఎలాంటి పేరును తీసుకోలేదని వెల్లడించారు.

## వాళ్లిద్దరు అద్భుతం.. అతడు గొప్ప ఫీల్డర్.. కానీ అక్కడే వెనుకబడ్డాం: ధోని

ఐపీఎల్-2025 లో చెన్నై సూపర్ కింగ్స్ ప్రయాణం ముగిసిపోయింది. పంజాబ్ కింగ్స్‌తో బుధవారం నాటి మ్యాచ్‌లో ఓడిన తర్వాత ధోని సేన అధికారికంగా ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. ఈ నేపథ్యంలో ఓటమి అనంతరం కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని తీవ్ర విచారం వ్యక్తం చేశాడు.పంజాబ్‌తో మ్యాచ్‌లో తమ బ్యాటర్లు మెరుగ్గానే ఆడారని.. అయితే, కనీసం ఇంకో 15 పరుగులు చేసి ఉంటే ఫలితం వేరేలా ఉండేదని అభిప్రాయపడ్డాడు. ఈ మేరకు.. "ఈరోజు తొలిసారి మా బ్యాటర్లు స్కోరు బోర్డుపై మెరుగైన సంఖ్యను ఉంచారు. కానీ ఇలాంటి పిచ్‌పై ఇది సరిపోదు.

ఆఖరి నాలుగు బంతులు వృథా చేశాం

మా వాళ్లు ఇంకాస్త మెరుగ్గా ఆడితే బాగుండేది. అదే విధంగా మేము కీలక సమయాల్లో కీలక క్యాచ్‌లు జారవిడవడం కూడా ప్రభావం చూపింది.ఏదేమైనా ఈరోజు బ్రెవిస్, సామ్ అద్భుతంగా ఆడి విలువైన భాగస్వామ్యం నెలకొల్పారు. అయితే, మేము దురదృష్టవశాత్తూ ఆలౌట్ అయ్యాము. ఆఖరి నాలుగు బంతులు వృథా చేశాం. అంతకంటే ముందు మా వాళ్లు నలుగురు అవుట్ అయ్యారు.

అతడొక పోరాట యోధుడు

ఇలాంటి కీలక పోరులో ఒక్క బంతి ఆడటం కూడా మ్యాచ్‌ను మలుపు తిప్పుతుంది" అని ధోని పేర్కొన్నాడు. ఇక పంజాబ్‌తో మ్యాచ్‌లో అద్భుత అర్ధ శతకంతో మెరిసిన సామ్ కరన్ గురించి ప్రస్తావిస్తూ.. "అతడొక పోరాట యోధుడు. తనకు అవకాశం దొరికినప్పుడల్లా కచ్చితంగా రాణిస్తాడు. అయితే, దురదృష్టవశాత్తూ పిచ్ దృష్ట్యా అతడికి ఎక్కువగా ఛాన్సులు ఇవ్వలేకపోయాం. కానీ ఈరోజు మా సొంతమైదానంలో టోర్నీలోనే అత్యుత్తమ వికెట్ మీద ఆడి తానేంటో నిరూపించుకున్నాడు.

అతడొక అద్భుతమైన ఫీల్డర్ కూడా

మేము ఇంకొక్క పదిహేను పరుగులు చేసి ఉంటే బాగుండేది" అని ధోని అన్నాడు. అదే విధంగా అద్భుత ఫీల్డింగ్ నైపుణ్యాలు కనబరిచిన డెవాల్డ్ బ్రెవిస్ గురించి మాట్లాడుతూ.. "మిడిలార్డర్‌లో తను మొమెంటమ్ తీసుకువచ్చాడు. చిన్న అవకాశం దొరికినా బంతిని బౌండరీకి తరలించాలని చూస్తాడు. అంతేకాదు.. అతడొక అద్భుతమైన ఫీల్డర్ కూడా. జట్టులో సరికొత్త ఉత్సాహం నింపుతున్నాడు. అతడి ఆట పట్ల సంతృప్తిగా ఉన్నాము. భవిష్యత్తులో అతడొక విలువైన ఆస్తిగా మారతాడు" అని ధోని ఈ సౌతాఫ్రికా యువ బ్యాటర్‌పై ప్రశంసలు కురిపించాడు.







## ఆసియా తొలి ప్లేయర్‌గా రికార్డు.. చరిత్ర పుటల్లోకి అతడి పేరు!

బంగ్లాదేశ్ ఆల్‌రౌండర్ మెహదీ హసన్ మిరాజ్ చరిత్రపుటల్లోకెక్కాడు. ఆసియాలో ఇంత వరకు ఏ క్రికెటర్‌కు సాధ్యం కాని ఘనత సాధించాడు.

టెస్టు మ్యాచ్‌లో ఒకే రోజు శతకం బాదడంతో పాటు ఐదు వికెట్లు తీసిన తొలి క్రికెటర్‌గా నిలిచాడు. జింబాబ్వేతో రెండో టెస్టు సందర్భంగా మెహదీ హసన్ మిరాజ్ ఈ ఫీట్ నమోదు చేశాడు.

కాగా రెండు టెస్టుల సిరీస్ ఆడేందుకు జింబాబ్వే జట్టు బంగ్లాదేశ్ పర్యటన కు వచ్చిన విషయం తెలిసిందే.

అయితే, అనూహ్య రీతిలో తొలి టెస్టులో బంగ్లాదేశ్ జింబాబ్వే చేతిలో పరాజయం పాలైంది.

### ఆల్‌రౌండ్ ప్రదర్శనతో

అయితే, చట్టోగ్రామ్ వేదికగా రెండో టెస్టు లో మాత్రం ఆతిథ్య జట్టు ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టింది. మూడు రోజుల్లోనే ముగిసిన పోరులో బంగ్లాదేశ్ ఇన్నింగ్స్ 106 పరుగుల తేడాతో జింబాబ్వేను చిత్తు చేసింది. ఫలితంగా రెండు మ్యాచ్‌ల సిరీస్ 1%-%1తో సమంగా ముగిసింది. ఆల్‌రౌండర్ మెహదీ హసన్ మిరాజ్ (162 బంతులలో 104బీ 11 ఫోర్లు, 1 సిక్స్‌బీ 5/32) బ్యాటింగ్‌లో సెంచరీ బాదడంతో పాటు... జింబాబ్వే రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు పడగొట్టి విజయంలో కీలకపాత్ర పోషించాడు.

### మెహదీ హసన్ దూకుడు

గత టెస్టులో బంగ్లాదేశ్‌ను ఓడించి నాలుగేళ్ల తర్వాత ఈ ఫార్మాట్‌లో తొలి విజయం ఖాతాలో వేసుకున్న జింబాబ్వే దాన్ని కొనసాగించడంలో విఫలమైంది.

ఓవర్‌నైట్ స్కోరు 291/7తో బుధవారం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన బంగ్లాదేశ్... చివరకు 129.2 ఓవర్లలో 444 పరుగులకు ఆలౌటైంది. లోయర్ ఆర్డర్ సహకారంతో మెహదీ హసన్ మిరాజ్ శతకంతో చెలరేగిపోయాడు.

చివర్లో అతడికి తైజుల్ ఇస్లామ్ (20), తన్జీమ్ హసన్ (80 బంతుల్లో 41బీ 2 ఫోర్లు, 1 సిక్స్) సహకరించారు. మెహదీ హసన్ దూకుడుతో ఆతిథ్య జట్టుకు తొలి ఇన్నింగ్స్‌లో 217 పరుగుల ఆధిక్యం లభించింది. జింబాబ్వే బౌలర్లలో విన్సెంట్ మసెకెసా 5 వికెట్లతో ఆకట్టుకున్నాడు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన జింబాబ్వే 46.2 ఓవర్లలో 111 పరుగులకు ఆలౌటైంది.

### జింబాబ్వే ఓపెనర్ బెన్ కరన్ (103 బంతుల్లో 46బీ 5 ఫోర్లు) టాప్ స్కోరర్ కాగా...

కెప్టెన్ క్రెయిగ్ ఇర్విన్ (25), వెల్లింగ్టన్ మసకద్జ (10) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. ఇక తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీతో కదంతొక్కిన మెహదీ హసన్ మిరాజ్... బంతితోనూ విజృంభించి 5 వికెట్లు ఖాతాలో వేసుకున్నాడు. ఇతరుల్లో తైజుల్ ఇస్లామ్ 3 వికెట్లు తీశాడు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో దుమ్మురేపిన మిరాజ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్', 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' అవార్డులు దక్కాయి.

### టెస్టుల్లో 2068 రన్స్, 205 వికెట్లు

కాగా ఖుల్నాకు చెందిన మెహదీ హసన్ మిరాజ్ బౌలింగ్ ఆల్‌రౌండర్. కుడిచేతి వాటం బ్యాటర్ అయిన అతడు రైటార్మ్ ఆఫ్‌బ్రేక్ స్పిన్నర్. 2016లో బంగ్లాదేశ్ తరఫున అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టిన మెహదీ హసన్ మిరాజ్..

ఇప్పటి వరకు 53 టెస్టులు, 105 వన్డేలు, 29 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. టెస్టుల్లో 2068 పరుగులు చేయడంతో పాటు 205 వికెట్లు తీశాడు.

అదే విధంగా.. వన్డేల్లో 1617 పరుగులు సహా 110 వికెట్లు.. టీ20లలో 354 పరుగులు సహా 14 వికెట్లు మెహదీ హసన్ మిరాజ్ తన ఖాతాలో వేసుకున్నాడు. టెస్టుల్లో రెండు, వన్డేల్లో రెండు శతకాలు సాధించాడు.

## ముంబై ఇండియన్స్ కీలక ప్రకటన.. ఐపీఎల్ మొత్తానికి అతడు దూరం



రాజస్తాన్ రాయల్స్‌తో గురువారం నాటి మ్యాచ్‌కు ముందు ముంబై ఇండియన్స్ కీలక ప్రకటన చేసింది. తమ యువ స్పిన్నర్ విఘ్నేశ్ పుతూర్ ఐపీఎల్-2025 లో మిగిలిన మొత్తం మ్యాచ్‌లకు దూరమైనట్లు తెలిపింది. అతడి స్థానంలో రఘు శర్మ ను జట్టులోకి తీసుకున్నట్లు వెల్లడించింది.

చెన్నైతో మ్యాచ్‌లో అరంగేట్రం

కాగా ఐపీఎల్ తాజా ఎడిషన్ మార్చి 22న ప్రారంభం కాగా.. ఆ మరుసటి రోజు ముంబై ఇండియన్స్ తమ తొలి మ్యాచ్ ఆడింది. చెన్నై సూపర్ కింగ్స్‌తో మ్యాచ్ సందర్భంగా కేరళకు చెందిన విఘ్నేశ్ పుతూర్ ముంబై తరఫున అరంగేట్రం చేశాడు.

రుతురాజ్ గైక్వాడ్‌తో పాటు శివం దూబే, దీపక్ హుడా వికెట్లు తీసి సత్తా చాటాడు. ఈ మ్యాచ్‌లో ముంబై ఓడినా 24 ఏళ్ల ఈ లెఫ్టార్మ్ రిస్ట్ స్పిన్నర్ మాత్రం తన ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. ఆ తర్వాత మరో నాలుగు మ్యాచ్‌లు ఆడిన విఘ్నేశ్ పుతూర్ మొత్తంగా ఆరు వికెట్లు పడగొట్టాడు.

గాయం కారణంగా దూరం

అయితే, ఇటీవల విఘ్నేశ్ గాయపడ్డాడు. అతడి రెండు కాళ్ల ఎముకల్లోనూ నొప్పి రావడంతో ఈ సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లకు దూరమయ్యాడు. ఈ క్రమంలో అతడి స్థానంలో లెగ్ స్పిన్నర్ రఘు శర్మను తీసుకుంది.

ఇక మ్యాచ్‌లకు దూరంగా ఉన్నప్పటికీ విఘ్నేశ్ పుతూర్ మాత్రం జట్టుతో కలిసి ప్రయాణం చేయనున్నాడు. ముంబై ఇండియన్స్ వైద్య బృందం పర్యవేక్షణలో అతడు చికిత్స తీసుకుంటాడని ఫ్రాంఛైజీ తమ ప్రకటనలో వెల్లడించింది.



### రఘు శర్మ ధర రూ. 30 లక్షలు

కాగా ముంబై నెట్ బౌలర్లలో ఒకడైన రఘు శర్మ కనీస ధర రూ. 30 లక్షలతో విఘ్నేశ్ పుతూర్ స్థానాన్ని భర్తీ చేశాడు. 32 ఏళ్ల రఘు దేశవాళీ క్రికెట్‌లో పంజాబ్, పుదుచ్చేరి జట్లకు ప్రాతినిథ్యం వహించాడు. ఇప్పటికి 11 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లలో 57 వికెట్లు తీసిన రఘు శర్మ.. లిస్ట్-ఎ క్రికెట్‌లో తొమ్మిది మ్యాచ్‌లలో 14 వికెట్లు.. మూడు టీ20లలో మూడు వికెట్లు పడగొట్టాడు.

ఇదిలా ఉంటే.. ఈ సీజన్‌ను పరాజయాలతో ఆరంభించిన ముంబై ఇండియన్స్... ఆ తర్వాత అనూహ్య రీతిలో పుంజుకుంది. వరుసగా గత ఐదు మ్యాచ్‌లు గెలిచి సత్తా చాటిన హార్దిక్ సేన.. ఇప్పటికి పది మ్యాచ్‌లు పూర్తి చేసుకుని మొత్తం ఆరు విజయాలు సాధించింది. తద్వారా పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో కొనసాగుతోంది.

## రూ. 10 కోట్లు ఇచ్చి.. బెంచ్ మీద కూర్చోబెడతారా?.. అతడిని ఎందుకు కొన్నారు?

ఐపీఎల్-2025 లో చెన్నై సూపర్ కింగ్స్‌కు చేదు అనుభవమే మిగిలింది. ఐదుసార్లు చాంపియన్‌గా నిలిచిన ఈ జట్టు.. ఈసారి మాత్రం దారుణ వైఫల్యంతో విమర్శలు మూటగట్టుకుంది. తాజాగా బుధవారం నాటి మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ చేతి లో ఓడి ప్లే ఆఫ్స్ రేసు నుంచి అధికారికంగా నిష్క్రమించింది. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ సీఎస్‌కే నాయకత్వ బృంద తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌లో స్వీయ తప్పిదంతో ఓటమిని కొని తెచ్చుకున్నారని విమర్శించాడు. ముఖ్యంగా రవిచంద్రన్ అశ్విన్‌ను ఆడించకుండా తప్పు చేశారని భజ్జీ పేర్కొన్నాడు.

రూ. 10 కోట్లు ఇచ్చి.. బెంచ్ మీద కూర్చోబెడతారా?

"పరిస్థితులకు తగ్గట్లుగా చెన్నై తమ జట్టును ఎంపిక చేసిందని ఎంతమాత్రమూ అనిపించలేదు. నూర్ అహ్మద్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా.. ఈ ముగ్గురిని కలిపి గనుక ఈ మ్యాచ్‌లో ఆడిస్తే సీఎస్‌కే కచ్చితంగా మ్యాచ్ గెలిచేది. రూ. 10 కోట్లు పెట్టి అశ్విన్‌ను కొని.. అతడిని బెంచ్‌కే పరిమితం చేస్తున్నారు. ఈమాత్రం దానికి అంత ధర పెట్టాల్సిన అవసరం ఏమిటి?.. అతడిని ఎందుకు పక్కన పెడుతున్నారో నాకైతే అర్థం కావడం లేదు. బహుశా ఎవరితోనైనా అతడు గొడవపడ్డాడేమో!" అని హర్భజన్ సింగ్ హిందుస్తాన్ టైమ్స్‌తో పేర్కొన్నాడు.

రూ. 9.75 కోట్లకు కొనుగోలు

కాగా గతేడాది రాజస్తాన్ రాయల్స్‌కు ప్రాతినిథ్యం వహించిన అశ్విన్.. ఈ ఏడాది తన సొంతగూటికి తిరిగి వచ్చేశాడు. ఐపీఎల్-2025 మెగా వేలంలో ఈ దిగ్గజ స్పిన్నర్‌ను సీఎస్‌కే రూ. 9.75 కోట్లకు కొనుగోలు చేసింది.

అయితే, అశూ సేవలను మాత్రం సీఎస్‌కే ఎక్కువగా ఉపయోగించుకోవడం లేదు. ఇప్పటి వరకు జట్టు పది మ్యాచ్‌లు ఆడగా ఇందులో మూడింటిలో అతడిని పక్కనపెట్టారు. ఇక ఈ సీజన్‌లో ఇప్పటి వరకు అశూ ఆడిన ఏడు మ్యాచ్‌లలో కలిపి ఐదు వికెట్లు తీయగలిగాడు.

చహల్ హ్యాట్రిక్

ఇక పంజాబ్‌తో మ్యాచ్ విషయానికొస్తే.. సొంత మైదానం చెపాక్‌లో టాస్ ఓడిన చెన్నై తొలుత బ్యాటింగ్ చేసింది. 19.2 ఓవర్లలో 190 పరుగులు చేసి ఆలౌట్ అయింది. పంజాబ్ యువ స్పిన్నర్ హ్యాట్రిక్ వికెట్లు తీయడంతో పాటు మొత్తంగా నాలుగు వికెట్లతో మెరిసి చెన్నై బ్యాటింగ్ ఆర్డర్ పతనాన్ని శాసించాడు.



మరో స్పిన్నర్ హర్?ప్రీత్ బ్రార్ ఒక వికెట్ తీయగా.. పేసర్లలో అర్ష్‌దీప్ సింగ్, మార్కో యాన్సెన్ తలా రెండు, అజ్మతుల్లా ఒమర్జాయ్ ఒక వికెట్ దక్కించుకున్నారు.

ఇక చెన్నై విధించిన లక్ష్యాన్ని పంజాబ్ 19.4 ఓవర్లలో ఆరు వికెట్లు నష్టపోయి ఛేదించింది. ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ (36 బంతుల్లో 54), కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (41 బంతుల్లో 72) అర్ధ శతకాలతో రాణించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. చెన్నై బౌలర్లలో స్పిన్నర్లు రవీంద్ర జడేజా, నూర్ అహ్మద్ ఒక్కో వికెట్ తీయగా.. పేసర్లు మతీశ పతిరణ, ఖలీల్ అహ్మద్ రెండేసి వికెట్లు కూల్చారు.

# సినిమా చిత్రం

## ‘రెట్రో’ మూవీ రివ్యూ.. సూర్య హిట్ కొట్టాడా..?

టైటిల్ : రెట్రోపైనే
నటీనటులు: సూర్య, పూజా హెగ్డే, జోజూ జార్జ్, జయరామ్, నాజర్, ప్రకాశ్‌రాజ్ తదితరులు
నిర్మాణ సంస్థలు: స్టోన్ బెంచ్ క్రియేషన్స్, 2డి ఎంటర్టైన్మెంట్
నిర్మాతలు: జ్యోతిక, కార్తేకేయన్ సంతానం, రాజశేఖర్ పాండియన్
ఎడిటింగ్: షఫీక్ మొహమ్మద్ అలీ
దర్శకత్వం, కథ: కార్తీక్ సుబ్బరాజ్
సంగీతం: సంతోష్ నారాయణన్
సినిమాటోగ్రఫీ: శ్రేయాస్ కృష్ణ

గతేడాదిలో భారీ అంచనాలతో విడుదలైన ‘కంగువా’ చిత్రం సూర్య కు చేదు అనుభవాన్ని మిగిల్చింది. ఈ సినిమా తర్వాత ఏలాగైన తన అభిమానులను సంతోషపెట్టాలని ‘రెట్రో’పైనే ఆయన ఆశలు పెట్టుకున్నారు. దీంతో కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో రొమాంటిక్ యాక్షన్ ఫిల్మ్ ప్రాజెక్ట్‌ను తెరపైకి సూర్య తీసుకొచ్చాడు. ఇందులో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించగా.. జోజూ జార్జ్, జయరామ్, నాజర్ తదితరులు కీలక పాత్రలలో కనిపించారు. మే 1న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ 2 గంటలా 40 నిమిషాల రన్‌టైమ్ ఉంది. గతంలో దర్శకుడు సుబ్బరాజ్ తెరకెక్కించిన పేట, మహాన్, జిగర్తాండ, జిగర్తాండ డబుల్ ఎక్స్ చిత్రాల నిడివి కూడా ఇంతే ఉండటం గమనార్హం. యాక్షన్‌తో పాటు, ప్రేమ, భావోద్వేగాలతో కూడిన ఒక గ్యాంగ్‌స్టర్ రెట్రోతో మెప్పించాడా అనేది ఈ కథనంలో తెలుసుకుందాం.

కథేంటంటే..

గ్యాంగ్‌స్టర్ తిలకన్ (జోజు జార్జ్) కొడుకులా పెంచుకున్న పారివేల్ కన్నన్ (సూర్య)తో గ్యాంగ్‌స్టర్స్‌గా ఒక సామ్రాజ్యాన్నే ఏర్పాటు చేసుకుని చలామణి సాగిస్తుంటారు. అయితే, ఒకరోజు వారు ఫారిన్ గ్యాంగ్‌తో కుదుర్చుకున్న డీల్ (గోల్డ్ ఫిష్) వల్ల సమస్యలు వస్తాయి. అప్పటి వరకు తిలకన్ చెప్పిన ప్రతి విషయాన్ని పూర్తి చేసిన పారివేల్.. గోల్డ్‌ఫిష్ డీల్‌ను వదులుకోవాలని పెంచిన తండ్రికి ఎదురుతిరుగుతాడు. ఇదే సమయంలో తన ప్రియురాలు రుక్మిణి (పూజా హెగ్డే)ని వివాహం చేసుకోవడానికి పారివేల్ రెడీ అవుతుంటాడు. తనతో పెళ్లి తర్వాత గ్యాంగ్‌స్టర్ జీవితాన్ని వదులుకుని ఆమెతో సాధారణ జీవితాన్ని గడుపుతానని వాగ్దానం చేస్తాడు. అలాంటి సమయంలోనే గోల్డ్ ఫిష్ వివరాలు చెప్పాలని ఆ పెళ్లికి అడ్డుగా తిలకన్ నిలబడుతాడు.తన గ్యాంగ్‌తో ఆ వేడుకలో అల్లకల్లోలం సృష్టిస్తాడు. దీంతో పారివేల్ కన్నన్ మళ్లీ ఆయుధాలు పట్టాల్సి వస్తుంది. ఈ గొడవ కారణంగా ఐదేళ్లు జైలుకు వెళ్తాడు పారివేల్. గొడవలు అంటే నచ్చని రుక్మిణి అతని జీవితం నుంచి వెళ్లిపోతుంది. ఆమె ఆచూకి వివరాలు తెలుసుకోవాలని తన గ్యాంగ్‌ను కోరతాడు. చివరికి ఆమె అండమాన్‌లకు దూరంగా ఒక ఐల్యాండ్‌లో ఉన్నట్లు వివరాలు తెలుసుకుంటారు. ఆమెను ఎలాగైనా కలుసుకోవాలని జైలు నుంచి తప్పించుకున్న పారివేల్ ఆమె ఉన్న చోటుకు వెళ్తాడు. దీంతో తనను పెంచిన తండ్రి తిలకన్ కూడా గోల్డ్‌ఫిష్ వివరాలు కోసం అదే ఐలాండ్‌కు చేరుకుంటారు. అయితే, అప్పటికే అక్కడ ఒక పెద్ద గ్యాంగ్‌తో రాజ్‌వేల్ దొర (నాజర్) అతని కుమారుడు మైఖేల్ ఉంటారు. అక్కడి ప్రజలను తమ గుప్పెట్లో పెట్టుకుని అనేక దారుణాలు చేస్తుంటారు. వారితో ఒక డీల్ సెట్ చేసుకుని తిలకన్ అక్కడికి చేరుకుంటాడు. తన ప్రియురాలు రుక్మిణి కోసం పారివేల్ ఆ ప్రాంతంలో అడుగుపెట్టగానే మళ్లీ గ్యాంగ్ వార్ మొదలౌతుంది. అక్కడి నుంచి గోల్డ్‌ఫిష్ వేట కొనసాగుతుంది. ఇంతకీ గోల్డ్‌ఫిష్ సీక్రెట్ ఏంటి..? దాని కోసం పెంచిన కొడుకునే తండ్రి చంపాలని ఎందుకు అనుకుంటాడు..? అనాథగా ఉన్న పారివేల్‌కు ఆ ఐల్యాండ్‌తో ఉన్న గత సంబంధం ఏంటి..? అక్కడి గుడితో అతనికి ఉన్న అనుబంధం ఏంటి..? పారివేల్ పుట్టక ముందే రాజ్‌వేల్ దొర (నాజర్)తో ఉన్న లింక్ ఏంటి..? ఫైనల్‌గా రుక్మిణిని పారివేల్ పెళ్లి చేసుకుంటాడా..? అనేది తెలియాలంటే రెట్రో చూడాల్సిందే.

ఎలా ఉందంటే..?

ఈ సినిమాకు ప్రధాన బలం దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్, సూర్య తొలిసారి కలిసి పనిచేయడమే అని చెప్పవచ్చు. అందుకే, రెట్రో సినిమా ప్రేక్షకులలో చాలా ఆసక్తిని రేకెత్తించింది. ఊహించినట్లుగానే.. కార్తీక్ సుబ్బరాజ్, సూర్య బలాలను వెండితెరపై చూపించారు. యాక్షన్, రొమాన్స్ అంశాలను సమానంగా చూపించేందుకు దర్శకుడు ప్రయత్నం చేశాడు. చాలా సినిమాల్లో మాదిరే.. రెట్రో కథలో కూడా ప్రేమ కోసం అన్నీ వదులుకోవడానికి ప్రయత్నించే ఒక గ్యాంగ్‌స్టర్ గురించి చెప్పారు. ఇందులో అతను ఎలా విజయం సాధిస్తాడు అనేది కాస్త ప్రత్యేకంగా చూపారు. సినిమా మొదటి భాగంలో తిలకన్, పారివేల్, రుక్మిణిల చుట్టూ తిరుగుతుంది. భారీ యాక్షన్ సీన్స్‌లకు కాస్త రొమాంటిక్ టచ్ ఇచ్చి కథను చూపారు. అదంతా మనకు రొటీన్‌గానే అనిపించవచ్చు. సెకండ్ పార్ట్ అంతా ఒక ఐలాండ్‌లో జరుగుతుంది. అక్కడి నుంచి స్క్రీన్‌ప్లే గజిబిజిగా మారడం ప్రారంభమవుతుంది. ఆ ప్రాంతంలో ఉన్న గ్యాంగ్‌స్టర్స్ రాజ్‌వేల్ దొర (నాజర్) అతని కుమారుడు మైఖేల్‌తో పారివేల్ పోరాటం చేయాల్సి వస్తుంది. అక్కడి నుంచి పూర్తిగా భిన్నమైన ట్రాక్‌లోకి స్టోరీ వెళుతుంది. ఇక్కడే సినిమా కాస్త తడబడినట్లు అనిపిస్తుంది. అక్కడ ఐలాండ్‌లో జరిగే రబ్బర్ కల్ట్ పోటీలు కొత్తగా ఉంటాయి. ఆ పోటీల పేరుతో అక్కడున్న గిరిజన జాతి జీవితాలతో ఆడుకుంటున్న ఆ ప్రాంత రాజును పారివేల్ ఎదుర్కొన్న తీరు ప్రేక్షకుడికి సరికొత్త అనుభూతిని పంచుతాయి. ఐలాండ్‌లోని జడ ముని గుడి నేపథ్యంతో పాటు దానితో పారికి ఉన్న సంబంధం తెలిపిన పాయింట్ కాస్త భావోద్వేగభరితంగా కథను మారుస్తాయి. కథలో గ్రిప్పింగ్ లేకున్నా.. భారీ యాక్షన్ సీన్స్ ప్రేక్షకులను మెప్పిస్తాయి. సూర్య, పూజాల మధ్య సరైన లవ్ ట్రాక్ కనిపించదు. కానీ, వారిద్దరి మధ్య చాలా ఎమోషన్స్‌తో కూడిన ప్రేమ ఉన్నట్లుగా మనకు దర్శకుడు చూపే ప్రయత్నం చేశాడు. ఐల్యాండ్‌కు పారివేల్‌కు ఉన్న రిలేషన్ ఏంటి అనేది వివరంగా చెప్పడంలో విఫలం అయ్యాడనిపిస్తుంది. కథ, స్క్రీన్‌ప్లే రెట్రో సినిమాకు కాస్త మైనస్ అని చెప్పవచ్చు. కానీ, యాక్షన్ సినిమాలను ఇష్టపడేవారు మాత్రం తప్పకుండా ఎంజాయ్ చేస్తారు. సూర్య, పూజా హెగ్డేలను చాలా కొత్తగా దర్శకుడు చూపించారు.




ఎవరెలా చేశారంటే..

సూర్య తన అన్ని చిత్రాల మాదిరిగానే ఈ మూవీలో కూడా తన ప్రతిభను చాటుకున్నాడు. యాక్షన్ అయినా, కామెడీ అయినా సూర్య చాలా అద్భుతంగా నటించాడు. పూజ హెగ్డేతో అతను కనిపించే సన్నివేశాలు పెద్దగా క్లిక్ కాకపోయిన కెమెరామెన్ పనితనంతో కాస్త గట్టెక్కించాడని చెప్పవచ్చు. రెట్రో డ్రెస్‌లో పూజా చాలా చక్కగా సెట్ అయిపోయింది. ఆపై గ్లామర్‌కు ఎలాంటి స్కోప్‌లేకుండా కేవలం యాక్టింగ్‌కు మాత్రమే ప్రాముఖ్యత ఇవ్వడంతో తన కెరీర్‌లో ఇదొక బెస్ట్ చిత్రంగా నిలుస్తుంది. మలయాళ నటుడు జోజు జార్జ్ తిలకన్ పాత్రలో మరోసారి తన ప్రతిభను ప్రదర్శించగా, మైఖేల్ పాత్రను పోషించిన నటుడు కూడా అద్భుతంగా నటించాడు. ప్రకాష్ రాజ్ అతిథి పాత్రలో కనిపిస్తాడు, సంగీత దర్శకుడు సంతోష్ నారాయణ్ కూడా అతిథి పాత్రలో కనిపించి అందరినీ ఆశ్చర్యపరుస్తాడు.

సంతోష్ నారాయణ్ ఇచ్చిన సంగీతం రెట్రోకు బాగా ప్లస్ అయింది. ముఖ్యంగా యాక్షన్ సన్నివేశాలను ఎలివేట్ చేసే అద్భుతమైన BGM ను ఆయన అందించాడు. కన్నిమ పాట ఇప్పటికే థియేటర్లలో పెద్ద సంచలనంగా మారింది. దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ చేసిన రెట్రో మంచి ప్రయత్నమే కానీ చాలా ట్రాక్‌లతో కూడిన గజిబిజి స్క్రీన్‌ప్లే వల్ల కాస్త ఇబ్బంది పెట్టొచ్చు. సూర్య, పూజా హెగ్డే తమ అభిమానులను రెట్రోతో తప్పకుండా అలరిస్తారు.

## ‘హిట్ 3’లోని వయెలెన్స్‌ని ఎంజాయ్ చేస్తారు: నాని



“హిట్ ఫ్రాంచైజీలో వచ్చిన ‘హిట్: ది ఫస్ట్ కేస్, హిట్: ది సెకండ్ కేస్’ రెండూ కూడా ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్స్. ‘హిట్: 3’లో యాక్షన్, వయొలెన్స్ కథ డిమాండ్‌ని బట్టి వచ్చాయి. ఇది రెగ్యులర్ సినిమాల్లా ఉండదు. సహజంగా కుదిరిన కొన్ని అంశాలు విజిల్స్ వేయించేలా ఉంటాయి” అని హీరో నాని చెప్పారు. శైలేష్ కొలను దర్శకత్వంలో నాని, శ్రీనిధీ శెట్టి జంటగా నటించిన చిత్రం ‘హిట్: ది థర్డ్ కేస్’. యునానిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి వాల్ పోస్టర్ సినిమాపై ప్రశాంతి తిపిర్నేని నిర్మించిన ఈ సినిమా నేడు పాన్ ఇండియా స్థాయిలో విడుదలైంది. ఈ సందర్భంగా నాని పంచుకున్న విశేషాలు. ‘హిట్ 3’ షూటింగ్ కోసం దేశమంతా తిరిగాం. అలాగే ప్రమోషన్స్ కోసం కూడా దేశం మొత్తం తిరిగాం... ఆడియన్స్ నుంచి మంచి స్పందన వచ్చింది. ‘హిట్ 3’ చూడాలని వారు ఫిక్స్ అయిపోయారు. సినిమా విడుదల కాక ముందే అలాంటి ఒక ?పాజిటివ్ వైబ్ రావడం చాలా హ్యాపీగా ఉంది. ఈ చిత్రంలోని వయొలెన్స్ డిస్ట్రబ్ చేసేలా ఉండదు. ‘సలార్’




సినిమాలోని యాక్షన్‌ని ఎంజాయ్ చేసినట్లు ‘హిట్ 3’ యాక్షన్‌ని కూడా ఎంజాయ్ చేస్తారు. చిన్నపిల్లలు ఈ సినిమా చూడొద్దనే ‘ఎ’ సర్టిఫికెట్ ఇచ్చారు. నా కొడుక్కి కూడా ఈ మూవీ చూపించను. ఈ సినిమా నేనే చేయడానికి కారణం ఏంటి? అనేది సినిమా చూస్తున్నప్పుడు ప్రేక్షకులకే అర్థం అవుతుందని భావిస్తున్నాను. వయొలెంట్ సినిమాలు చేయడాన్ని నేను ట్రాన్స్‌ఫర్మేషన్‌గా చూడటం లేదు. ప్రతి సినిమానీ కొత్త జానర్‌లో చేయాలని ప్రయత్నం చేస్తాను. ‘జెర్సీ, హాయ్ నాన్న, దసరా’... ఇప్పుడు ‘హిట్ 3’... ఇవన్నీ వైవిధ్యమైన జానర్లలో చేసిన సినిమాలే. ‘హిట్ 3’ వైవిధ్యమైన జానర్ సినిమా. అన్ని వర్గాలు అని కాకుండా ఓ వర్గం ప్రేక్షకులను మెప్పించినా కచ్చితంగా సినిమా బ్లాక్ బస్టర్ అవుతుంది. నేను నా పనిని చాలా ఎంజాయ్ చేస్తాను. అందుకే నాకు రా అండ్ ఇంటెన్స్ క్యారెక్టర్స్ చేయడం కష్టంగా అనిపించదు. శైలేష్ కొలను ‘హిట్’ లాంటి ఇంటెన్స్ యాక్షన్ సినిమాలు తీస్తున్నాడు కానీ, తన మాటల్లోనే జోకులు పేలిపోతుంటాయి. తనకి ఒక మంచి కామెడీ స్క్రిప్ట్ రాయమని చెప్పాను. ఈ మధ్య ప్రేక్షకులు థియేటర్స్‌కి రావడం లేదని తరచుగా వింటున్నాం. ఆ మాట తప్పు. వారిని థియేటర్లకు రప్పించే కంటెంట్‌తో సినిమాలు తీయడం మేకర్స్ బాధ్యత. ‘హిట్ 3’ అడ్వాన్స్ టికెట్ బుకింగ్స్ చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. మన సినిమా మాత్రమే హిట్ కావాలనుకోవడం తప్పు. అన్ని సినిమాలు బాగా ఆడితేనే మన సినిమా ఇంకా బాగా ఆడుతుంది. ఇండస్ట్రీలోని వారందరూ అన్ని సినిమాలూ హిట్టవ్వాలని కోరుకోవాలి.. అప్పుడే ఇండస్ట్రీ బాగుంటుంది. ఇక చిరంజీవిగారి అభిమాని అయిన నేను ఆయనతో సినిమా నిర్మించనున్నానంటే ఇంకా జీర్ణించుకోలేకపోతున్నా (నవ్వుతూ).. ఇదొక ప్రౌడ్ మూమెంట్. శ్రీకాంత్ ఓదెల చెప్పిన కథ చిరంజీవిగారికి నచ్చడంతో ఆయన చేసేందుకు ఒప్పుకున్నారు. నా తర్వాతి సినిమా ‘ప్యారడైజ్’ కూడా సరికొత్త కథాంశంతో ఉంటుంది.

## వీరమల్లు మౌనం..బయ్యర్స్‌లో డేంజర్ బెల్స్




కొన్ని సినిమాలు ఊహించని విధంగా పూర్తయి థియేటర్లలోకి వచ్చేస్తాయి. మరి కొన్ని సినిమాలు ఏళ్లు గడుస్తున్నా పూర్తి కావు. అంతేనా థియేటర్లలోకి ఎప్పుడొస్తాయనే క్లారిటీ ఉండదు. ఇప్పుడు ఇదే పరిస్థితిని ఎదుర్కొంటూ అభిమానుల సహనాన్ని పరీక్షిస్తోంది %-%హరి హర వీరమల్లు%-%. జాగర్లమూడి క్రిష్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీని భారీ చిత్రాల నిర్మాత ఏ.ఎం.రత్నం నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను ఏ ముహూర్తాన మొదలు పెట్టారో కానీ మేకర్స్‌కి కాలం కలిసి రావడం లేదు. చాలా కాలంగా ఆగుతూ సాగుతూ వున్న ఈ మూవీ షూటింగ్ పవన్ నాలుగైదు రోజుల షూటింగ్ మినహా చిత్రీకరణ మొత్తం పూర్తయింది.

పవన్ ఆ డేట్స్ ఇస్తే బ్యాలెన్స్ షూటింగ్‌ని పూర్తి చేసి సినిమాని ప్రేక్షకుల ముందుకు భారీ స్థాయిలో తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. కానీ కాలం కలిసి రావడం లేదు. కారణం పవన్ క్రియాశీల రాజకీయాల్లో బిజీగా ఉండటమే. అంతే కాకుండా ఏపీ డిప్యూటీ సీఎంగా కీలక బాధ్యతల్లో ఆయన బిజీగా ఉండటం వల్ల డేట్స్ కేటాయించలేకపోతున్నారు. దీంతో ఈ ప్రాజెక్ట్ రిలీజ్ ఎప్పుడన్నది ప్రశ్నార్థకంగా మారింది. పవన్‌కు సంబంధించిన షూటింగ్‌ని చకచకా పూర్తి చేసి మే 9న రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ అది జరిగడం ప్రస్తుత పరిస్థితుల్లో అసాధ్యం. దీంతో సినిమా రిలీజ్ మరోసారి వాయిదా పడింది. దీంతో ఈ మూవీ స్థానంలో శ్రీవిష్ణు %-%సింగిల్%-%, సమంత నిర్మించిన %-%శుభం%-% వచ్చేస్తున్నాయి. కానీ వీరమల్లు రిలీజ్‌పై మాత్రం ఇప్పటి వరకు క్లారిటీ రాలేదు. ముందు అనుకున్న దానికి అటు ఇటుగా అంటూ రెండు మూడు వారాల్లో వచ్చే అవకాశం ఉందా? అంటే దానిపై కూడా స్పష్టతలేదు. టీమ్ మౌనం పాటిస్తోంది.ం

దీంతో అభిమానుల్లో విరమల్లు రిలీజ్‌పై గందరగోళం నెలకొంది. పవన్ వరుస మీటింగ్‌లతో బిజీగా ఉండటం వల్ల ఈ మూవీ బ్యాలెన్స్ షూటింగ్‌కి డేట్స్ కేటాయించలేకపోతున్నారు. దీంతో సినిమా ఎప్పటికి పూర్తవుంది? ఎప్పుడు రిలీజ్ అవుతుంది అనే దానిపై స్పష్టతకొరవడుతోంది. మేకర్స్ కూడా ఏం చేయలేని పరిస్థితి ఉండటంతో ఫ్యాన్స్‌లో ఆందోళన మొదలైంది. పవన్ డేట్స్ ఇస్తే తప్ప ఈ మూవీ రిలీజ్ పై స్పష్టత వచ్చే అవకాశం లేదు. దీంతో సినిమాపై బజ్ కనిపించకపోవడంతో బయ్యర్లలో డేంజర్ బెల్స్ మోగుతున్నాయి. పోనీ తాజా పరిస్థితిని కూల్ చేయడానికి మేకర్స్ ఏదైనా చేస్తున్నారా? అంటే అదీ లేదు. క్రిష్ తప్పుకోవడంతో ఆ బాధ్యతల్ని ఏ.ఎం.రత్నం తనయుడు జ్యోతికృష్ణ చూసుకుంటున్నారు. ప్రస్తుతం ఆయన దృష్టి పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ పైనే ఉంది. ఇతర విషయాలు, సినిమా రిలీజ్‌పై వస్తున్న వార్తలని ఆయన పెద్దగా పట్టించుకోవడం లేదు. ఏ.ఎం.రత్నం పరిస్థితి కూడా అంతే. ఏదైనా కొత్తగా ట్రైలర్‌ని రిలీజ్ చేసి వార్తలకు చెక్ పెడతారా అనుకుంటే అదీ లేదు. టీమ్ అంతా మౌనాన్ని పాటిస్తున్నారు. దీంతో అటు బయ్యర్లకు, ఇటు ఫ్యాన్స్‌కు మెంటలెక్కిపోతోంది. మే లో రావడం లేదు సరే కనీసం జూన్‌లో అయినా వస్తుందా? అని అంతా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జూన్‌లో కన్నప్ప, కుబేర వస్తున్నాయి. వాటితో రిలీజ్ అంటే వాటికి ఇబ్బంది. అలా చేయరు. దీంతో జూన్ ఫస్ట్ లేదా సెకండ్ వీక్‌లోనే రావాలి. కానీ టీమ్ నుంచి ఎలాంటి క్లారిటీ లేదు. ఫస్ట్ పార్ట్‌కే ఇలా ఉంటే ఇక పార్ట్ 2 పరిస్థితి ఏంటో అని అంతా పెదవి విరుస్తున్నారు.

## భాగ్యం వాటికి సై.. ఇక తిరుగులేదంతే..?



టాలీవుడ్ లో ఉన్న హీరోయిన్స్ కొరత గురించి తెలిసిందే. ఈ టైం లో కాస్త అందం అభినయం ఉండి ఆడియన్స్ ని ఎట్రాక్ట్ చేసే టాలెంట్ ఉంటే చాలు అలాంటి వారికి స్టార్ హోదా ఇచ్చేస్తున్నారు. సరిగ్గా ఇలాంటి టైం లోనే వచ్చింది బాలీవుడ్ భామ భాగ్య శ్రీ బోర్స్. మాస్ మహరాజ్ రవితేజ చేసిన మిస్టర్ బచ్చన్ సినిమాతో అమ్మడు టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. ఐతే ఆ సినిమా ఫ్లాప్ అయినా అమ్మడికి వరుస ఛాన్స్ లు వస్తున్నాయి. భాగ్య శ్రీ ప్రస్తుతం తెలుగులో ఇద్దరు స్టార్స్ తో నటిస్తుంది. ఆ రెండు సినిమాలు కూడా భారీ అంచనాలతో వస్తున్నాయి. అందులో ఒకటి విజయ్ దేవరకొండ ఒక సినిమా కాగా.. .. రెండోది రామ్ తో చేస్తున్న సినిమా. ఈ రెండు సినిమాల మీద భారీ హైప్ ఉంది. ఐతే రామ్ తో భాగ్యశ్రీ చేసే సినిమా లవ్ స్టోరీ అని తెలుస్తుంది. ఆ సినిమాలో వీరిద్దరి జోడీ అదిరిపోతుందట. ఈ సినిమా టైం లోనే రామ్ తో భాగ్య శ్రీ కాస్త క్లోజ్ గా ఉంటుందని.. ఇద్దరు ప్రేమలో పడ్డారన్నట్టు వార్తలు వచ్చాయి. మరోపక్క విజయ్ దేవరకొండతో చేస్తున్న సినిమాకు అమ్మడు పూర్తి న్యాయం చేస్తుంది. ఈ సినిమాలో భాగ్య శ్రీ లిప్ లాక్స్ కూడా చేసిందని తెలుస్తుంది. విజయ్ దేవరకొండ సినిమాలో హీరోయిన్ తో లిప్ లాక్ ఇస్తే ఆ సినిమా హిట్ అయినట్టే. మొదట్లో ఈ సెంటిమెంట్ విజయ్ కి బాగా వర్క్ అవుట్ అయ్యింది. ఐతే ఆ తర్వాత హీరోయిన్ లిప్ లాక్స్ కూడా సక్సెస్ చేయలేదు. ఐతే భాగ్య శ్రీ మాత్రం అవసరం ఐతే లిప్ లాక్ కి కూడా సిద్ధమే అని ప్రూవ్ చేసింది. లేటెస్ట్ గా విజయ్ దేవరకొండతో అమ్మడు లిప్ లాక్ చేసిన సాంగ్ రిలీజైంది. సో ఈ సాంగ్ ప్రోమో చూసిన ఆడియన్స్ భాగ్య శ్రీ ఇలా లిప్ లాక్స్ తో కూడా రెచ్చిపోతే మాత్రం ఇక అమ్మడికి టాలీవుడ్ లో టాప్ చెయిర్ ఇచ్చేయడం గ్యారెంటీ అనేస్తున్నారు. విజయ్, రామ్ సినిమాలతో పాటు దుల్కర్ సల్మాన్ తో భాగ్య శ్రీ కాంత సినిమా చేస్తుంది. ఆ సినిమాలో రామా కూడా నటిస్తున్నాడు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499